ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప fb.com/vaartha

PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 263, పేజీలు : 10+4 వెల : 8.00


**గగన్‌యాన్ సాకారం దిశగా మరింత చేరువకు: ప్రధాని** 5లో

**హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలు**



# 'గగన్‌యాన్' టెస్ట్ సక్సెస్

## షార్‌లో రెండు గంటలు ఉత్కంఠ
## తర్వాత నింగికి ఎగిరిన రాకెట్
## విడిపోయిన క్రూ మాడ్యూల్
## నిదానంగా సముద్రంలోకి రక్షణ పరికరం
## ఇది అతిపెద్ద శిక్షణ: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు గగన్‌యాన్ ప్రయోగానికి ఘనంగా అడుగులు వేశారు. శ్రీహరికోట నుంచి శనివారం ఉదయం ప్రయోగించిన మొట్టమొదటి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతం అయ్యింది. రెండు గంటలు ఉత్కంఠ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు హుషారుగా ఒకరినొకరు అభినందించుకున్నారు. గత కొన్నేళ్ల నుంచి భారత్ గగన్‌యాన్‌పై విస్తృత పరిశోధనలు చేస్తోంది. పలు రకాలుగా, పలుచోట్ల పరీక్షలు, పరిశోధనలు, శిక్షణలు, ప్రచారం వంటివి చురుగ్గా జరుగుతున్నాయి. అయితే మొట్టమొదటి మానవ సహిత అంతరిక్ష యాత్రకు కనీసం ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఈలోగా ముందస్తు ప్రయోగాలు అనివార్యమయ్యాయి. ఇందులోభాగంగా ఇస్రో మొట్టమొదటి గగన్ యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంచేపట్టింది. వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు ఏదైనా ప్రమాదం చుట్టుముడితే క్షేమంగా తప్పించుకునే క్రూ ఎస్కేప్ సిస్టం ద్వారా తప్పించుకోవడానికి ఇది ఒక ప్రయోగం. ఒక విధంగా బస్సుల వంటి వాటిలో ప్రయాణించేటప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌లాగా ఈ క్రూ ఎస్కేప్ సిస్టం వ్యోమగాములకు ఉపయోగపడుతుంది. క్రూ ఎస్కేప్ సిస్టంలో కీలకమైన క్రూ మాడ్యూల్ పరికరం అమర్చారు. ఈ మాడ్యూల్‌లోనే వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉంది. క్రూ మాడ్యూల్ ఆకాశం నుంచి క్షేమంగా క్రిందికి రావడానికి శనివారం జరిగిన ప్రయోగంలో సకల ≫6



పోలీసుల అమరవీరులపై ప్రచురించిన చిరుపుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# పోలీసుల పనితీరు భేష్

## ● వారి కుటుంబాలకు ప్రభుత్వం అండ ● అవినీతి, రౌడీయిజంపై ఉక్కుపాదం ● పోలీసుల పట్ల గౌరవం లేని విపక్షాలు ● పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజం కోసం తన ప్రాణాన్ని బలిపెట్టడానికి సిద్దపడిన యోధుడు పోలీసు, ఖాకీ డ్రెస్ అంటే త్యాగనీరతికి చిహ్నం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పోలీసు ఉద్యోగం ఒక సవాల్,బాధ్యత, అలాంటి పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాల్సి వుందన్నారు.అసాంఘిక శక్తులన్ని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని చూస్తున్నాయన్నారు. అలాంటి వాటిని ఎప్పటికప్పుడు అణచివేయాలన్నారు. దుష్టశక్తులకు గుణపాఠం చెప్పకుంటే సమా జంలో రక్షణఉండదన్నారు. అంగుళ్ళ, పుంగనూరుల్లో ప్రతిపక్ష పార్టీ పోలీసులపై దాడులు చేయించింది.పుంగనూరు ఘటనలో 40మంది పోలీస్ సిబ్బందికి గాయాలు అయ్యాయి.ఓ పోలీసు కన్ను కోల్పోయారు.న్యాయమూర్తులపైనా ట్రోలింగ్ చేస్తున్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు స్పష్టం చేసారు. రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు. చట్టం,న్యాయంపట్ల ఏ మాత్రం గౌరవంలేని చుల కన భావంతో విపక్షాలు వ్యవహరిస్తున్నారు.నేరాలు అతి దుర్మార్గం చేసి వాటిని అంగీకరంచలేని దౌర్భాగ్యపు స్ధితిలో ఉన్నాయన్నారు.

నిస్సిగ్గుగా సామాజికంగా అనేకఇబ్బందికర సమస్యలను సృష్టిస్తున్నారన్నారు.వాటిని ఈ ప్రభుత్వం స్దిరచిత్తంతో తిప్పికొడుతుందన్నారు.మన పోలీసు వ్యవస్థ వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో దేశానికి ఆదర్శంగా ఉందనే విషయాన్ని ఈ క్షణంలో గుర్తుంచుకోవాలన్నారు. నేరనియంత్రణంలో నీతిగా నిజాయితీగా ముందుకు సాగుతుందన్నారు. అవినీతిలేని పారదర్శకత్తో పనిచేస్తుందన్నారు. మహిళలపై నేరాలు జరిగితే తక్షణ విచారణ చేసి నేరస్తులను శిక్షించే కార్యక్రమం చాలా వేగవంతంగా జరుగుందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడాప్రాంగణంలో శనివారం ఉదయం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఉదయం 8గంటలకు క్రీడా మైదానానికి చేరుకున్న సీఎం జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత, ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి కసిరెడ్డి వెంకట రాజేంద్రనాధ్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సిపి కాంత్రిటాటా ఇతర పోలీసు అధికారులకు పోలీసు సంప్రదాయక విధానంలో ఘనస్వాగతం లభించిందన్నారు. వేదికకు సమీపంలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల స్థూపానికి సిఎం జగన్ హోంమంత్రి,పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నివాళిని అర్పించారు.పోలీసు శాఖ అమరులైన పోలీసుల త్యాగాల ప్రచురితం చేసిన ప్రత్యేక చిరుపుస్తకాన్ని సిఎం జగన్ ఆవిష్కరించారు. అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీసుల పనిభారం తగ్గించేందుకు ఈ ఏడాది కొత్తగా 6,511 ఖాళీల భర్తీకి అనుమతినిచ్చినట్లు తెలిపారు.ఇందుకు న్యాయచిక్కులు కొందరు సృష్టించారన్నారు.ఈ సమస్యను డిజిపి న్యాయ వ్యవస్దతో సమన్వయం చేసుకోవాలన్నారు.తమ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్దలో మార్పులు వచ్చాయన్నారు. దిశా యాప్,పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇప్పటి దాకా 1.33 కోట్లు అక్కచెల్లెమ్మలు దిశాయాప్ ≫2

# రాష్ట్రంలో జిపిఎస్ విధానం అమలులోకి

## బిల్లును ఆమోదించిన గవర్నర్

**విజయవాడ,అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** గ్యారంటెడ్ పెన్షన్ పథకం బిల్లుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం లభించింది.దాంతో ఈ చట్టం అమలులోకి వచ్చినట్లు ఎపి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మూల వేతనంలో 50శాతం మేర పెన్షన్‌ను చెల్లించేలా టాఫ్ ఆప్ మొత్తాన్ని కలుపుతామని ఈ గెజిట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. యాన్యూటి మొత్తం తగ్గితే కనీస ఫించను రూ.10వేలు చెల్లించేలా టాఫ్ అఫ్ కలిపి చెల్లించనుంది. డీఆర్ ఉంటుంది. 60శాతం ఇచ్చే స్పౌజ్ ఫించనులోను తగ్గిన మొత్తాన్ని భర్తీ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.జీపీఎస్ ప్రయోజనాలు పొందేందుకు పదవి విరమణ చేస్తే కనీసం పదేళ్లసర్వీసుఉండాల్సి వుంటుంది. స్వచ్ఛంధ పదవి విరమణ చేస్తే కనీసం 20 ఏళ్ల సర్వీసు ఉండాలి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం పదవి విరమణ చేస్తే కనీసం 33 ఏళ్ల సర్వీసు ఉండాలి.

సీపీఎస్ ఉద్యోగులు నిర్దేశించిన వ్యవధిలో ఎపిజిపిఎస్‌ను ఎంపిక చేసుకోవాలి. ప్రాన్‌ఖాతా నుంచి ఉద్యోగి చేసిన పాక్షిక ఉపసంహారణలు, తుది ఉపసంహారణ ఆధారంగా జిపిఎస్‌లో దామాషా తగ్గింపు ఉంటుంది.నిబంధనలకు అనుగుణంగా టాప్ అఫ్ కాంపొనెంట్ లేదా కొంత భాగాన్ని నిలుపుదల చేయడానికి,ఉపసంహరించడానికి ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.





నలుగురు కొత్త న్యాయమూర్తులు శనివారం ప్రమాణం స్వీకరించిన దృశ్యం. చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్,సిజె జస్టిస్ దీరజ్‌సింగ్ తదితరులు

# నలుగురు అదనపు జడ్జిల ప్రమాణం

## వారితో ప్రమాణం స్వీకరింపచేసిన గవర్నర్ నజీర్
## సిఎం జగన్, సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్ ప్రభృతులు హాజరు

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా ఇటీవల నియమితులైన హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, విజయ్ న్యాపతి శనివారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేసారు. గవర్నర్,జస్టిస్ అబ్దుల్ నజీర్ వారితో విడివిడిగా భారతీయ రాజ్యాంగం, న్యాయచట్ట వ్యవస్థకు అనుగుణంగా ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. నలుగురు న్యాయమూర్తులు రాజ్యాంగం నిర్దేశించి న్యాయప్రమాణాలకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిస్తామని ప్రమాణం చేసారు.

ఈ కార్యక్రమా నికి సిఎం జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, హైకోర్టు న్యాయ మూర్తులు తదితరులు హాజరయ్యారు. నూతన అదనపు న్యాయమూర్తులను ఇటీవల సుప్రీంకోర్టు కోలిజియం సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నియమించారు. ≫2

# టిడిపి-జనసేనకు '160' ఖాయం

## చంద్రబాబు తలవంచరు.. తల దించరు
## శాంతియుతంగా పోరాడాలని చెప్పారు
## త్వరలో భువనమ్మ 'నిజం గెలవాలి' కార్యక్రమం
## నవంబర్ 1నుంచి 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ' పునఃప్రారంభం
## తర్వాత 'యువగళం' పాదయాత్ర మొదలు
## టిడిపి రాష్ట్ర విస్తృత సమావేశంలో లోకేష్



శనివారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న లోకేష్

**అమరావతి, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** నా కలలో కూడ ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించలేదని, టిడిపికి సంక్షోభాలు కొత్తకాదని, గతంలో ఏ కష్టం వచ్చినా మన అధినేతలు ఎన్టీఆర్, చంద్రబాబు ముందుండి పోరాడేవారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలోఆయన ప్రసంగించారు.. లోకేష్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ కక్షకట్టి ఎన్టీఆర్‌ను గద్దె దింపేస్తే, తెలుగుజాతి ఏకమై తెలుగుదేశం సైన్యమై పోరాడి నెలరోజుల్లో ఆయన్ని మళ్లీ సిఎంనుచేశారన్నారు.. నాటి పోరాటం వేరు, నేడు మనంచేసే పోరాటంవేరని అన్నారు. ఇపుడు సైకో జగన్ అనేరాక్షసుడితో పోరా ≫2

# శరన్నవరాత్రులు ఇంటింటి పండగ

## -మంత్రి సత్యనారాయణ



**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మన ఇంటి పండుగ అని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన మీడియా పాయింట్లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తులందరికి సంతోషకరంగా దుర్గమ్మ దర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. దుర్గమ్మను దర్శించుకోడానికి ఇప్పటివరకు వచ్చిన 5లక్షల 50 వేలమంది భక్తులనుండి వచ్చిన ప్రశంసలే తమ ఏర్పాట్లు సఫలీకృతమైనట్లుగా సంతృప్తి చెందుతున్నామన్నారు.

రాబోయే మూడు రోజులు కూడా అధికారులు ఇదేరీతిలో సమన్వయంతో పనిచేసి సామాన్య భక్తులకు ప్రశాంతంగా దుర్గమ్మ దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక సోమవారం రోజున సుమారు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందని ఆ మేరకు తాము ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

## విమ్స్‌కు 250 కోట్లు కేటాయించాం
## వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని



కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మంత్రి రజని

**విశాఖపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పేద ప్రజల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని, వైద్య సేవలను విస్తరించామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని చెప్పారు. దీనిలో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అందుబాటులోకి వచ్చాయని ఆమె గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1000 వరకు ఉన్న సేవలను మూడు వేల వరకు పెంచామన్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేదప్రజలకు మరింత నాణ్యమైన వైద్యసేవలందించేందుకు విశాఖలో కెజిహెచ్‌లోని సుమారు 21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆమె శనివారం ప్రారంభించారు. ఈ నాలుగేళ్లలో 16వేల కోట్ల రూపాయలు వైద్యరంగానికి కేటాయించామన్నారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మించామన్నారు. వీటిలో అయిదింటిని అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. మిగిలినవి దశలవారీగా తీసుకువస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1059 ఉన్న సేవలను 3,257 కి పెంచామని, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల వైద్యపరమైన వివరాలను సేకరించటంతోపాటు క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీని ద్వారా 37వేల వరకు ఓపీలు నమోదయ్యానని, 71వేల వరకు ఆరోగ్యశ్రీ రిఫరల్‌కేసులు గుర్తించా మన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 90 శాతం మందికి సేవలందిస్తున్నామని ఆమె తెలిపారు. విమ్స్ అభివృద్ధికి అనేకచర్యలు తీసుకున్నామని, 250 కోట్ల రూపాయలు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాలజీ విభాగంలో 24 ≫2

**ఉప ఎన్నికల్లో సునాక్ పార్టీకి గట్టి దెబ్బ** 5లో



శనివారం శ్రీకాకుళంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జివిఎల్ నరసింహారావు

# ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఇక్కడి ప్రజలు వెనుకబాటు
## బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్

**శ్రీకాకుళం, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో బిజెపి యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి ఒక్క బిజెపితోనే సాధ్యం అయ్యేలా చేసి చూపిస్తామని బిజెపి రాజ్య సభ సభ్యులు జివిఎల్ నరసింహారావు వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం శ్రీకాకుళం పర్యటనకు విచ్చేసిన బిజెపి ఎంపి జి.వి.ఎల్.నరసింహారావు స్థానిక ప్రైవేటు హోటల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు భిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడించారు. ఇక్కడి ప్రాంతంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికి ≫2



శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ అయిన దృశ్యం

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వీరద్దరి మధ్య రాష్ట్రంలో సమకాలీన రాజకీయంశాలు, ప్రభుత్వం త్వరలో అమలులోకి తీసుకుని రానున్న అనేక పథకాల గురించి చర్చజరిగిందంటున్నారు. చంద్రబాబు అరెస్ట్, అనంతర పరిణామాలు ఇతరంశాల పైన ఇద్దరిమధ్య కీలకంగా ప్రస్తావనకు వచ్చాయంటున్నారు.

ఎపి అవతరణోత్సవం నవంబరు 1న జరుగుతుంది.ఆ రోజున ప్రతిష్టాత్మక వైఎస్సార్ జీవన సాఫల్య,సాఫల్య పురస్కారాల ప్రధానానికి గవర్నర్‌ను హాజరు కావాలని సిఎం జగన్ ఆహ్వానించారు. రాష్ట్ర అవతరణ నేపథ్యం, వైఎస్సార్ అవార్డుల ప్రాధాన్యతను సిఎం జగన్ గవర్నర్‌కు వివరించారు.తాడేపల్లి నుంచి రాజభవన్‌కు చేరుకున్న సిఎం జగన్‌కు గవర్నర్ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. భేటీ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సిఎం జగన్ చిరుసత్కారం చేసారు.భేటీ అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సిఎం జగన్‌లు హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధించి న్యాయస్థానాల్లో వాదనలు 17(ఏ) సెక్షన్ వర్తింపు పరిధిలో జరుగుతుండగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సీఎం జగన్ తాజా బేటీకి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.



దౌసా జిల్లాలోని బాలాజీ ఆలయంలో శనివారం రాజస్థాన్ సిఎం గెహ్లాట్, కాంగ్రెస్ నేతలు ప్రియాంక, సచిన్ పైలట్ ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

# పోలీసుల పనితీరు భేష్

>> డౌన్‌లోడ్ చేసు కున్నారన్నారు. పోలీసు శాఖలో 16వేల మంది మహిళా పోలీసులను నియమించా మన్నారు. మహిళలకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. హోం మంత్రిగా దళిత మహిళలను నియమించామన్నారు. మహిళా ప్రాధాన్యత విషయంలో మన ప్రభుత్వం ఎలాంటి వెనకడుగువేసేది లేదని చిత్తశుద్ధితో ఉంటుందని స్పష్టం చేసామన్నారు. గత 64 ఏళ్లుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలను, సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వాహణలో అమరులైతే... మన రాష్ట్రానికి చెందిన వారు 11 మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను" అన్నారు.

'పోలీసులు బాగోగుల గురించి ఆలోచించి దేశంలోనే మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతు న్నాను.వారికి వీక్లీ ఆఫ్ ప్రకటించడం అన్నది తన కోరిక అన్నారు. అయితే కోవిడ్ కారణంగా కొంత, సిబ్బంది కారణంగా కొంత దీనినిఅమలు చేయలేక పోయాం. త్వరలోనే ఈవిధానం అమలులోకి వస్తోందన్నారు.. శాంతిభద్రతల విషయంలో పోలీసులు రాజీ పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ విషయంలో ఎవ్వరికి మినహాయింపులేదన్నారు. పౌరుల రక్షణ,భద్రత విషయంలో పోలీసులు వెనుకంజ వేయకూడదన్నారు.

బడుగు,బలహీన వర్గాల వారి మీద కులపరమైన దాడులు,హింస జరుగుతుంటే కారకులను ఏ మాత్రం ఉపేక్షించకుండా చట్టం ముందు నిలబెట్టం డన్నారు.సామాజిక వ్యతిరేక శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు.

ఈ విషయంలో చిన్న,పెద్ద అంటూ చూడొద్దని మరోసారి స్పష్టం చేస్తున్నానన్నారు.పోలీసు క్యాప్‌పై నాలుగు సింహాలు ఉంటాయన్నారు, నాలుగు వైపుల నుంచి ఏ ఆపద వచ్చినా కాపాడతా రన్న నమ్మకానికి అవి నిదర్శనమని చెప్పారు. మహిళా మిత్ర, దిశ ఎస్ఓఎస్, ఎపి పోలీసు సేవా యాప్ లాంటి అనేక కొత్త సేవలను ప్రవేశపెట్టా మన్నారు. సైబర్ నేరగాళ్ల నుంచి తప్పించుకోవడానికి బాలికలను ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పోలీసులకు వీక్లీ ఆఫ్‌ను ప్రకటించారన్నారు.

మహిళా సిబ్బందిని ప్రోత్సహించి మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చామనా న్నరు.కొంత మంది నాయకులు నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి జగన్ హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచారన్నారు.

గత ప్రభుత్వం పోలీసుశాఖకు బకాయిపెట్టిన నిధులను విడుదల చేసామన్నారు.అధికారం కోసం కులాల,మతాలు మధ్య చిచ్చు పెట్టేదుస్థితికి విపక్షం దిగజారిం దన్నారు.

పోలీసు శాఖలో మహిళా రక్షణ కోసం దిశ చట్టం.మహిళా మిత్ర, జీరో ఎఫ్ఆర్‌ను సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

>> స్థానిక నేతలు ఆయా ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా వెనుకబాటుకు గురి కాబడ్డాయని దుయ్యబట్టారు. ఇక్కడ రాజకీయాలు ఏమి చేయకపోయినా గడిఇచిపోయాయి అంటే ఏమి చేయకెఉండానే ఎన్నికల్లో గెలిచిపోవడం ఏమి చేయకుండానే మళ్లీ పోటీ చేసి మళ్లీ గెలవడం ఇక్కడ పరిపాటి అయిపోయింది. ఇది ఇకపై జరగదు, పని చేస్తేనే ప్రజల్లో మనకు గుర్తింపు ఉంటుందన్న ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని తెచ్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని దీనికి యాక్షన్ ఉత్తరాంధ్రకు అందరూ సిద్ధంగా ఉండాలని రెండు ప్రాంతీయ పార్టీల నేతలకు ఆయన గుర్తు చేశారు. త్వరలో జిల్లాలో కేంద్ర మత్స్యశాఖమంత్రి పురుషోత్తం రూపాల పర్యటన ఉండనుందని ఎంపి జివిఎల్ నరసింహారావు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాలో వేల సంఖ్యలో మత్స్యకారులు వలసలు వెళ్తున్నారని, వారికి ఉపాధి అవకాశాలు పెంచాలని కేంద్రం అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్లను కేటాయిస్తే మనకు 2వేల కోట్లు కేటాయించారని అన్నారు. దీంతో శ్రీకాకుళం జిల్లాలో హార్బర్‌లు, జట్టీలు నిర్మాణానికి దోహదపడిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగానే మత్స్యకారులు విశ్వకర్మవారు, తోపుడు బండ్లు, వ్యవసాయం చేసు కునే వారు ఇలా ప్రతి ఒక్కరినీ గుర్తించి నరేంద్ర మోడీ వారి అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిని రానున్న రోజుల్లో ప్రజల వద్దకు ఎలా తీసుకు వెళ్లాలి అన్నది మా పార్టీ కార్యవర్గంతో చర్చించి ప్రణాళిక చేసుకోవడం జరుగుతుందని వెల్లడిం చారు. వైఎస్సార్సీ, టిడిపి ప్రభుత్వాలు ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా సహజవనరులు ఉన్నప్పటికీ నీటి అవకాశాలు ఉన్నప్పటికి, ప్రాజె క్టులు నిర్మాణంగాని, ఫిషరీష్ రంగంలో ఇన్‌ప్రా స్ట్రక్చర్ లేకపోవడం ఈ ప్రాంతం వెనుకబాటుకు గురయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధి కేవలం భాజాపాతోనే సాధ్యమైందని, సాధ్యమవు తుందని నమ్మకాన్ని ప్రజల్లో నిర్మించడానికి మా యొక్క కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

**ఉత్తరాంధ్రలోని ప్రధాన బిసి కులాలకు అన్యాయం జరిగింది:**

ఉత్తరాంధ్రకు చెందిన తూర్పుకాపు, కళింగకోమటి, శిష్టకరణ, సొండి, అరవల కులస్తులు బిసిలుగా రాష్ట్రంలో ఉన్నప్పటికి కేంద్రంలో ఓబిసిలుగా గుర్తింపు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం అన్నారు. వీరంతా తమ వద్దకు వచ్చిన తర్వాత రాజ్యాంగబద్ధ కేంద్ర సంస్థ ఎన్‌సిబిసి వద్ద సబ్జెక్టు తీసుకు వెళ్లానని ఇప్పుడు అందరికీ మంచి జరిగే రోజులు వస్తున్నాయని వారం రోజుల్లో ఎన్‌సిబిసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనుందని ఆయా కుల సంఘాలు శుభవార్త అని తెలియజేశారు. అలాగే తెలంగాణలో 27 బిసి కులాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించింది. ఉత్తరాంధ్రకు చెందిన తూర్పు కాపు, కాళింగ, కొప్పల వెలమ ఇలా చాలా మందికి ఉద్యోగ, విద్యా అవకాశాలు కోల్పోయారు. దీనిపై కూడా ఎన్‌సిబిసికు తెలియజేశాను. వారు సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తామన్నారని ఎంపి జివిఎల్ తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ దసరా శుభాకాంక్షలు

**విజయవాడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలందరికీ సిఎం వైఎస్.జగన్మోహన రెడ్డి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాష్టమి, శ్రీదేవి శరన్నవరాత్ర పర్వదినాలు ప్రజలందరి అభిష్టాలను నెరవేర్చాలని కోరారు. విజయదశమి చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తు అన్నారు. సంప్రదాయక సంస్కృతులకు వన్నె తీసుకుని వచ్చే విధంగా దసరా పండుగ జరుపుకుంటున్నామన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటిందన్నారు. జగన్మాత ఆశీసులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ సీఎం వై.యస్.జగన్మోహనరెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయదశమి సకలజన సంఘటితంగా ఆదర్శంగా, సహస్ర వృత్తి శ్రామికులకు విజయాన్ని అందించే దిశలో సాగాలన్నారు. వ్యవసాయం,పశుసంవర్ధకంగా,అన్ని వ్యాపారాలు, విద్యా.వైద్యరంగాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# జడ్జిల ప్రమాణం

>> హైకోర్టులో 37మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది.25 మంది మాత్రమే ఉన్నారు. వాస్తవానికి 27మంది ఉండగా ఇద్దరు బదిలీ అయ్యారు.తాజాగా నియమితులైన వారితో కలిపి ఈ సంఖ్య 29కి చేరినట్లు సమాచారం.కర్ణాటక నుంచి జస్టిస్ నరేంద్ర బదిలీపై ఇక్కడి రానున్నట్లు సమాచారం.

ఇక ప్రమాణ స్వీకారం అనంతరం నూతన న్యాయమూర్తులను గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్ అభినందించి.సత్కరించారు.ఈ కార్యక్రమానికి మంత్రులు అంబటి రాంబాబు, హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు పలువురు న్యాయ మూర్తులు తదితరులు హాజరయ్యారు.

# ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడికి బెయిల్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్ కు నాంపల్లి కోర్టు బెయిలు మంజూరు చేసింది. రూ. 5 వేలు వ్యక్తిగత పూచికత్తు బెయిల్ మంజూరు చేసింది. నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసిన పోలీసులు శనివారం నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసులో సరైన ఆధారాలు లేవంటూ న్యాయమూర్తి బెయిలు మంజూరు చేశారు. బెయిలు మంజూరు అయిన తరువాత శివరాం సోదరుడు మునిరాం మీడియాతో మాట్లాడారు. ప్రవళిక ఆత్మహత్యతో తన సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. అ కారణంగా తన సోదరుడిని కేసులో ఇరికించారని ఆందోళన వ్యక్తం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:21/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 883976
2nd Prize Rs.7000/- 59781
3rd Prize Rs.3500/-
12469 35318 41486 50957 69206
78477 86778 94559 94600 97167
4th Prize Rs.200/-
0992 1429 1825 2428 3037 3178 5834
8209 9004 9567
5th Prize Rs.100/-
1311 2529 2637 3589 3823 4390 7654
7972 9919 9929
6th Prize Rs.50/-
0193 2298 3228 5011 6372 7980 9290
0481 2328 3268 5216 6586 8340 9325
0919 2387 3273 5361 6644 8352 9337
1219 2394 3348 5373 6853 8389 9353
1402 2410 3355 5402 6892 8410 9399
1409 2476 4042 5408 6929 8527 9447
1442 2531 4060 5521 7052 8663 9496
1494 2563 4094 5634 7418 8742 9854
1716 2576 4355 5885 7466 8773 9939
1717 2626 4468 5931 7483 8779 9989
1749 2886 4684 6079 7494 8909
1755 2937 4795 6275 7829 8985
1871 2967 4807 6304 7836 9031
1958 2995 4808 6309 7893 9095
2159 3171 4956 6313 7943 9134

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 596314
2nd Prize Rs.7000/- 97987
3rd Prize Rs.3500/-
05363 34065 40223 44633 45503
61312 61979 71494 86917 99135
4th Prize Rs.200/-
0015 0224 0473 1360 1614 3879 4046
5802 7837 9689
5th Prize Rs.100/-
0927 2215 4102 4104 5764 6501 6769
7159 7659 9368
6th Prize Rs.50/-
0016 1173 3526 4527 6321 8287 9080
0041 1295 3624 4593 6613 8332 9527
0136 1474 3756 4771 6683 8382 9586
0254 1586 3776 4854 6915 8467 9608
0336 1639 3794 5023 6959 8530 9709
0435 1659 3832 5060 7205 8570 9721
0541 1761 3963 5133 7236 8668 9824
0639 1774 4002 5504 7320 8677 9833
0672 2406 4068 5650 7411 8696 9869
0687 2647 4088 5736 7512 8759 9952
0741 2819 4129 5745 7542 8788
0820 3217 4163 5894 7607 8810
0928 3225 4235 6040 7642 8875
1011 3381 4305 6126 7938 8931
1100 3481 4448 6168 8038 8959

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:21/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 132809
2nd Prize Rs.7000/- 60561
3rd Prize Rs.3500/-
01131 06841 19971 29677 32343
33417 42587 53507 86441 94820
4th Prize Rs.200/-
0009 0616 1149 1645 3614 6555 7642
8279 9146 9332
5th Prize Rs.100/-
0570 2812 4567 5681 5768 6305 7234
7494 7547 7829
6th Prize Rs.50/-
0028 2558 3721 5142 6843 8310 9163
0158 2995 3877 5325 6874 8418 9187
0406 3034 3963 5362 6898 8450 9340
0558 3084 4054 5876 6967 8508 9381
0567 3110 4096 5967 7010 8572 9475
0705 3214 4289 6003 7036 8596 9575
0721 3306 4431 6128 7262 8664 9590
1361 3307 4480 6140 7433 8788 9774
1393 3344 4534 6160 7546 8852 9833
1431 3384 4893 6163 7645 8873 9857
1465 3482 4939 6208 7842 8937
1502 3520 4942 6294 8084 8939
1749 3599 4958 6416 8087 8965
2432 3640 4970 6497 8139 9078
2464 3701 5080 6520 8264 9085

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 216568
2nd Prize Rs.7000/- 43860
3rd Prize Rs.3500/-
04316 12325 16238 43217 43250
67623 70607 79091 80454 80468
4th Prize Rs.200/-
1289 3077 3312 3430 3466 4472 4674
5670 6651 8456
5th Prize Rs.100/-
1488 1653 1983 2574 3015 3398 3453
6134 9568 9979
6th Prize Rs.50/-
0118 1569 3187 4052 5761 7598 9145
0151 1998 3207 4226 5768 7866 9167
0334 2066 3221 4247 5836 7892 9211
0741 2068 3326 4272 5901 7995 9232
0758 2203 3363 4494 5917 8034 9315
0780 2474 3492 5044 6078 8169 9518
0838 2576 3504 5117 6387 8269 9681
1127 2632 3511 5139 6410 8453 9703
1135 2634 3547 5166 6503 8493 9941
1215 2709 3566 5493 6637 8671 9961
1220 2760 3708 5619 6639 8721
1256 2862 3896 5621 6795 8907
1309 2986 3961 5682 6821 9071
1312 3083 4032 5724 7152 9104
1354 3142 4048 5733 7477 9106

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:21/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 898235
2nd Prize Rs.7000/- 30684
3rd Prize Rs.3500/-
05763 06225 10038 39913 41603
68874 91351 94039 95647 96193
4th Prize Rs.200/-
0641 0898 4333 4926 5695 5840 7323
8541 9045 9648
5th Prize Rs.100/-
0213 3531 5601 5826 6239 6313 7352
7555 8449 8650
6th Prize Rs.50/-
0211 1671 3162 4969 6804 8066 9041
0214 1825 3190 5060 6901 8078 9110
0217 1843 3512 5222 7188 8082 9229
0653 1872 3611 5399 7257 8094 9337
0697 2027 3664 5411 7316 8101 9366
0776 2175 3840 5438 7337 8149 9735
0823 2485 3866 5497 7362 8163 9770
1049 2488 4104 5859 7484 8378 9843
1231 2577 4127 5892 7544 8443 9860
1330 2831 4290 5973 7659 8461 9970
1355 3020 4385 6309 7674 8643
1483 3024 4579 6395 7751 8675
1530 3087 4603 6411 7757 8715
1543 3119 4918 6434 8000 8748
1653 3161 4957 6754 8025 9038

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 768923
2nd Prize Rs.7000/- 63449
3rd Prize Rs.3500/-
03740 07108 15814 38982 52097
56277 60351 62381 73623 76066
4th Prize Rs.200/-
1789 3004 4214 5350 5676 5682 7450
7844 9641 9972
5th Prize Rs.100/-
0126 0879 2086 2122 3575 4973 4994
5895 7983 8945
6th Prize Rs.50/-
0069 1258 2523 3872 6342 7427 9076
0100 1273 2647 3873 6512 7469 9370
0140 1524 2755 4141 6569 7474 9390
0229 1699 3032 4585 6572 7816 9443
0264 1730 3151 4788 6720 7947 9490
0401 1856 3170 5234 6784 7992 9835
0657 1860 3202 5338 6819 8031 9926
0710 1873 3277 5438 6867 8056 9949
0743 1907 3519 5656 7037 8285 9960
0780 2019 3542 5940 7111 8512 9989
0802 2166 3589 6023 7164 8539
0806 2258 3692 6041 7265 8756
0850 2270 3711 6049 7308 8858
0867 2334 3713 6176 7341 8862
1036 2371 3797 6214 7411 8919

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:21/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 457210
2nd Prize Rs.7000/- 10278
3rd Prize Rs.3500/-
06544 19296 21301 29310 31565
34041 47813 62230 79042 99998
4th Prize Rs.200/-
0153 0438 0517 2312 6327 6371 7309
8316 8714 9182
5th Prize Rs.100/-
1003 1115 1196 2414 3400 5323 5981
6216 7973 9995
6th Prize Rs.50/-
0068 1959 3335 5030 6824 7976 9188
0156 1987 3430 5181 7105 8172 9217
0205 2076 3535 5225 7221 8211 9256
0397 2105 3540 5255 7276 8215 9279
0522 2167 3624 5294 7306 8271 9333
0681 2342 3733 5302 7328 8295 9633
0831 2479 3767 5389 7429 8377 9730
0919 2736 3817 5412 7463 8427 9735
1089 2794 3937 5753 7511 8467 9796
1188 2865 4230 6207 7562 8470 9864
1359 2905 4630 6221 7589 8589
1510 2992 4646 6291 7752 8770
1518 3014 4734 6589 7854 8841
1567 3028 4853 6702 7872 9016
1833 3052 5026 6750 7919 9122

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 843441
2nd Prize Rs.7000/- 07584
3rd Prize Rs.3500/-
05513 07626 08618 10679 14561
28049 45763 54306 57289 76379
4th Prize Rs.200/-
0859 0909 1346 1783 3465 7408 9018
9191 9216 9562
5th Prize Rs.100/-
0625 1033 1688 2531 3261 5389 5512
7017 9115 9369
6th Prize Rs.50/-
0090 1342 2842 4487 5377 6995 9215
0228 1390 3127 4501 5490 7027 9230
0261 1590 3278 4502 5532 7049 9304
0297 1599 3414 4628 5571 7089 9319
0341 1653 3485 4790 5577 7253 9545
0401 1844 3543 4822 5635 7478 9609
0472 1873 3727 4983 5835 8003 9690
0480 2421 3737 5023 5839 8094 9753
0644 2556 3838 5045 6019 8262 9953
0722 2604 4035 5058 6086 8340 9984
0880 2616 4150 5072 6221 8650
0916 2618 4164 5117 6275 8652
1251 2705 4173 5136 6499 8918
1309 2754 4251 5248 6940 9038
1326 2819 4386 5317 6987 9054

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:21/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 448799
2nd Prize Rs.7000/- 73173
3rd Prize Rs.3500/-
17519 17789 25691 45559 56276
59973 70436 83104 83939 89683
4th Prize Rs.200/-
0128 1199 2914 4170 4686 5037 5617
8400 9534 9949
5th Prize Rs.100/-
0693 2521 2736 2912 3082 4488 5268
6077 8283 8878
6th Prize Rs.50/-
0388 2069 3429 4511 6364 7797 9170
0431 2263 3523 4578 6383 7817 9221
0478 2293 3533 4761 6411 7832 9340
0697 2340 3542 4770 6418 7846 9554
0730 2345 3555 4841 6458 8127 9638
0765 2394 3570 4905 6578 8134 9664
0819 2453 3574 5126 6638 8165 9665
0842 2470 3646 5194 6992 8249 9696
1136 2543 3688 5521 7005 8356 9785
1143 2678 3759 5831 7322 8515 9922
1257 2819 3788 5866 7363 8534
1278 2849 3832 5961 7434 8710
1405 2901 3865 6182 7590 8778
1641 3264 4064 6188 7639 8921
1744 3414 4186 6302 7730 8965

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 638384
2nd Prize Rs.7000/- 54300
3rd Prize Rs.3500/-
05279 22392 23009 31563 33705
45829 53756 81468 97298 99991
4th Prize Rs.200/-
0088 0952 1966 2169 5725 5734 6549
8882 8992 9162
5th Prize Rs.100/-
0647 1393 3656 4691 6080 6536 6938
7976 8326 9985
6th Prize Rs.50/-
0111 2342 3857 5147 7038 8042 9018
0223 2500 3861 5221 7143 8175 9079
0247 2870 3984 5243 7297 8356 9179
0370 2879 4117 5530 7395 8431 9205
0394 2980 4120 5704 7501 8449 9371
0444 3137 4266 6029 7548 8467 9465
0540 3198 4272 6154 7610 8504 9597
0729 3212 4296 6193 7705 8555 9669
1472 3329 4359 6362 7715 8708 9681
1704 3330 4427 6472 7746 8725 9730
1852 3461 4607 6475 7751 8896
1883 3467 4669 6604 7840 8906
2036 3541 4886 6890 7882 8957
2127 3551 5014 6905 7895 8979
2308 3799 5086 6931 7899 9011

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:21/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 436405
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
14219 25495 25663 47290 47423
69520 71938 82727 82877 93154
4th Prize Rs.200/-
1115 2231 2982 6058 6523 6706 7357
8506 8535 8599
5th Prize Rs.100/-
0412 2261 3421 3475 4424 4535 5406
5457 6695 8179
6th Prize Rs.50/-
0012 1057 3463 5317 7124 8342 9352
0119 1100 3567 5335 7135 8488 9470
0151 1427 3651 5372 7150 8565 9521
0219 1468 3658 5554 7154 8601 9689
0223 1472 3749 5713 7268 8615 9706
0265 1580 3762 5783 7331 8672 9711
0288 1778 3825 5851 7443 8768 9833
0407 1882 3870 5860 7458 8791 9881
0550 1925 4010 6203 7485 8818 9894
0639 2138 4159 6205 7500 8866 9897
0809 2629 4546 6311 7571 8924
0848 2701 4671 6576 7801 8984
0972 2930 4934 6764 7943 9064
1022 3096 5133 6778 7961 9077
1037 3369 5255 7004 8275 9270

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 946128
2nd Prize Rs.7000/- 35904
3rd Prize Rs.3500/-
13511 24745 35689 46347 57287
68151 68735 79586 81633 92267
4th Prize Rs.200/-
0386 1219 1874 1999 4003 4248 5740
6036 6489 9066
5th Prize Rs.100/-
0863 3002 3611 4566 5906 6403 7029
8163 9524 9940
6th Prize Rs.50/-
0057 1336 2865 5027 6800 8024 9495
0060 1404 2991 5103 6827 8123 9590
0151 1411 3019 5151 6973 8196 9634
0165 1541 3364 5553 6998 8224 9646
0199 1556 3591 5588 7064 8282 9687
0236 1698 3693 5656 7120 8301 9697
0310 1847 3754 5797 7159 8430 9729
0313 1899 3845 5943 7190 8541 9799
0353 2105 3869 6106 7220 8625 9821
0921 2147 3923 6336 7233 8642 9865
0956 2451 4402 6453 7393 8807
0957 2579 4521 6560 7667 8883
1065 2601 4705 6763 7688 8914
1107 2617 4715 6768 7852 8981
1188 2799 4751 6780 7984 9077

# ఇటు ప్రసవం.. అటు పతీ వియోగం

## స్థానిక పిహెచ్‌సిల్లో సదుపాయాల్లేక 70 కి.మీ. ప్రయాణం.. తర్వాత ఆస్పత్రిలో ప్రసవం

## అదే సమయానికి వైద్యశాలకు వచ్చిన భర్త మృతదేహం

## పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం

**అమరావతి, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసవానికి ఓ నిండుగర్భిణీ నరకయాతన, ఆపై బిడ్డను ప్రసవించిన సమయానికి అదే ఆసుపత్రికి ఆ బాలింత భర్త మృతదేహం చేరుకోవటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈదుర్ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది.. వివరాలిలా ఉన్నాయి. పల్నాడుజిల్లా కారంపూడికి చెందిన రామాంజినికి పురిటినొప్పులు రావటంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో సమీపంలోని ప్రాథమిక వైద్యశాలకు తీసుకొచ్చారు.. అక్కడ సదుపాయాలు లేక గురజాల నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లారు.. ఇక్కడ కూడ వైద్యసదుపాయాలు లేవని 70 కి.మీ. దూరంలోని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి వెళ్లండని అక్కడి వైద్యాధికారులు సూచించారు. దీంతో దీంతో రామాంజినిని నరసరావుపేటకు తీసుకొచ్చారు. అక్కడ ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది.. ఇదిలా ఉండగా, కారంపూడి నుంచి గురజాల వరకు భార్యకు తోడుగా వచ్చిన భర్త ఆనంద్ (40) తిరిగి డబ్బుల కోసం ఇంటికి బైక్‌పై బయలుదేరాడు.. ఇంటి నుంచి ఆ రాత్రివేళ తిరిగివస్తుండగా, జూలకల్లు వద్ద రహదారిపై ఉన్న పెద్దగుంతలోపడి తీవ్రంగా గాయాలపాలయ్యాడు.. స్థానికులు అతన్ని నరసరావుపేటకు తరలించారు.. అంతే ఆసుపత్రికి వద్దకు చేరిన ఆనంద్ తనబిడ్డను చూడాకుండానే కన్ను మూశాడు.. ఒక్కసారిగా ఆ కుటుంబంలోవిషాదం చోటుచేసుకుంది.

# 160' ఖాయం

>>డుతున్నామన్నారు.. తన కుటుంబాన్ని వదిలి ప్రజల కసమే 45ఏళ్లు పనిచేసిన నిస్వార్థ సేవకుడు చంద్రబాబుని వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ 43 రోజులు జైల్లో నిర్బంధించారన్నారు. ఆయన్ని ములాఖాత్‌ల్లో కలిసినపుడు ఆయన నీతి, నిజాయితీతో కూడిన ధైర్యం కన్పించిందన్నారు. శాంతియుతంగా పోరాడండి.. అరాచక పాలనని అంతమొందించేందుకు ప్రజల్ని చైతన్యం చేయండి అని పిలుపునిచ్చారన్నారు. సైకో జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని చంద్రబాబు- పవన్ కల్యాణ్ కలిసి పోరాడాలని నిశ్చయించుకున్నారని అన్నారు. టిడిపి జనసేన కూటమి 150 సీట్లు గెలవబోతోందన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకి భరోనసా ఇచ్చేందుకు చంద్రబాబు ప్రారంభించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ నవంబర్ 1నుంచి రాష్ట్రమంతా ప్రారంభం కానుందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఆవేదనతో ఆశువులు బాసిన అభిమానుల కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచేందుకు అమ్మ భువనమ్మ త్వరలోనే 'నిజం గెలవాలి' అనే కార్యక్రమం ద్వారా మృతుల కుటుంబీకులనుపరామర్శిస్తారని అన్నారు. యువగళం పాదయాత్ర కూడ త్వరలోనే ఆరంభం అవుతుందన్నారు..

రాష్ట్రాన్ని నాశనంచేసిన జగన్‌కి వ్యతిరేకంగా టిడిపి-జనసేన కలిశాయన్నారు.. రైతులను వేధిస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చంద్రబాబు, పవన్ వంటి నేతలు కలిశారన్నారు. జగన్ పాలనలోబిసిలు, మైనార్టీలు, దళితులపై జరుగుతుననన దాడులకు వ్యతిరేకంగా ఈ పొత్తు ఏర్పడిందన్నారు. సైకో జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ప్రజల్లోకి వెళదామని, ప్రజాచైతన్యం తీసుకొద్దామని అన్నారు. టిడిపి-జనసేన కలిసి 175 సీట్లకు 160 సీట్లు గెలుస్తామన్నారు. ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,సంబంధం లేని కేసులో తమ అధినేత చంద్రబాబను జగన్ అరెస్టు చేయించారన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రేపు అధికారంలోకి రాబోయేది టిడిపి అని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు జివి ఆంజనేయులు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జిలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్రపార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

>> లక్షల సిఎస్‌ఆర్‌నిధులతో ఆధునికీకరించిన ఐసియు, ఎంపీయు యూనిట్లను ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. అందుతున్న సేవలను వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ సెంటర్ వరకు కాలినడక చేరుకున్న మంత్రి 11.25 కోట్లతో ఏర్పాటుచేసిన ఎంఆర్ఐ ను 3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను ప్రారంభించారు. అనంతరం 2.38 కోట్లతో సమకూర్చిన ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. స్కిల్ ల్యాబ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పరికరాలను మంత్రి పరిశీలించారు. 1.50 కోట్లతో సమకూర్చిన పరికరాలను, స్కిల్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించారు. 2.65 కోట్లతో సర్జికల్, వైద్య పరికరాలను మంత్రి చేతులు మీదుగా అందుబాటులోకి తీసుకువచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పైలాన్‌ను మంత్రి రజని ఆవిష్కరించారు. అనంతరం అధికార్లు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద బృందం ఫోటో దిగారు.

## వారం - వర్జ్యం

తేది : 22-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
అష్టమి రా.7.59, ఉత్తరాషాఢ సా.6.44,
వ.రా. 10.29-11.59,
దు.సా.4.08-4.54
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చాకచక్యంతో పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు సఫలీకృతమవుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. పనులు నెమ్మదిగా సాగుతాయి.

**కర్కాటకం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు కొనుగోలు చేస్తారు.

**సింహం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తొలుగుతాయి.

**ధనుస్సు :** ముఖ్యమైన పనులలో సన్నిహితులు సాయం అందిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మకరం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి కొంత వరకు బయటపడతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. నూతన విద్యా ఉద్యోగవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

# గగన్‌యాన్‌కు ముందు ఇస్రోకు మరో మైలురాయి

## - షార్‌లో అంతరిక్ష శాస్త్రవేత్తలు



పారాచూట్ల సాయంతో సముద్రంలో పడిన క్రూ మాడ్యూల్ పరికరాన్ని తరలిస్తున్న దృశ్యం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 21 ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం విజయవంతంగా చేపట్టిన టెస్ట్ వెహికల్ ప్రయోగం ఇస్రోకు మరో మైలురాయి వంటిదని అంతరిక్ష శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శనివారం ఉదయం ప్రయోగించిన గగన్‌యాన్ ముందస్తు ప్రయోగాలలో మొట్టమొదటి టెస్ట్ వెహికల్ ప్రయోగం విజయవంతమైంది. ఈ సందర్భంగా షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రయోగంలో భాగం పంచుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు మాట్లాడారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మొదట ప్రయోగం వాయిదా పడినప్పుడు కొంత నిరాశతో కనిపించినప్పటికీ అనంతరం 10 గంటలకు జరిగిన ప్రయోగం 10 నిమిషాలలో సక్సెస్ సాధించడంతో ఇనుమడించిన ఉత్సాహంతో కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన తన స్థానంనుంచి పోడియం వద్దకు వడివడిగా వెళ్లే సమయాన అక్కడఉన్న శాస్త్రవేత్తలు కరతాళ ధ్వనులతో ఆనందం ప్రకటించడంతో పాటు ఛైర్మన్‌ను, మిషన్ డైరెక్టర్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ ఈ రోజు నేను చాలా హ్యాపీగా ఉన్నాను అంటూ తన ఉత్సాహాన్ని తెలియజేశారు. టెస్ట్ వెహికల్ ప్రయోగంతో ఒక పెద్ద పరీక్షను ఎదుర్కొన్నామన్నారు. టెస్ట్ వెహికల్ అంతరిక్షంలోకి దూసుకెళ్లడం, క్రూ మాడ్యూల్ పరికరం విడిపోవడం, పారాచూట్లు అనుకున్న రీతిలో విచ్చుకోవడం వంటి ఘటనల ద్వారా క్రూ ఎస్కేప్ సిస్టం పూర్తిగా విజయవంతమైందని చెప్పారు. ఖచ్చితమైన వేగంతో సముద్రంలో పడిన క్రూమాడ్యూల్ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రయోగం ఉదయం 8 గంటలకు జరగాల్సి ఉండగా, వాతావరణం కారణంగా 8.45కు రీషెడ్యూల్ జరిగిందని, అయితే 8.45కు ముందు 5 సెకన్ల వ్యవధిలో ఆటోమేటిక్ లాంచ్ సీక్వెన్స్ సిస్టం అందులోని చిన్న సాంకేతిక లోపం గుర్తించిందన్నారు. ప్రయోగానికి సిద్ధంగా లేదని సమాచారం అందిన తర్వాత తమ సిబ్బంది దాన్ని సకాలంలోసరిచేసి మళ్లీ 10గంటలకు ప్రయోగించామని వివరణ ఇచ్చారు. ఈ ప్రయోగ విజయంలో పాలుపంచుకున్న ఇస్రోలోని శాస్త్రవేత్తలకు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

**పక్షి పిల్లలను కాపాడినట్లు...**

ప్రమాదంలో పక్షి పిల్లలు చిక్కుకుంటే వాటిని తల్లి పక్షి కాపాడే విధంగా గగన్‌యాన్ ప్రయోగంలో క్రూ ఎస్కేప్ సిస్టంను అభివృద్ధిచేసినట్లు క్రూ మాడ్యూల్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన గగన్‌యాన్‌కు మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆర్.హటన్ చెప్పారు. మైకులో అత్యంత ఉత్సాహంతో ఆయన పెద్దగా మాట్లాడటం శాస్త్రవేత్తలు పడిన కష్టానికి నిదర్శనంగా నిలిచింది. గగన్‌యాన్ ప్రయోగంలో ఒక కీలకమైన పరిశోధన విజయవంతంగా చేపట్టామని, ఇటువంటివి మరిన్ని జరుపుతామన్నారు. మిషన్ డైరెక్టర్ ఎస్.శివకుమార్ తన ప్రసంగంలో తనకు ఈ ప్రయోగ విజయం తర్వాత మాటలు రావడం లేదని ఉద్వేగంగా అన్నారు. టెస్ట్ వెహికల్, క్రూమాడ్యూల్, క్రూ ఎస్కేప్ సిస్టం వంటివి తమకు సరికొత్త అనుభవాన్ని ఇచ్చాయన్నారు. క్రూ ఎస్కేప్ సిస్టం డిజైనర్ పి.సునీల్ గత రెండు మూలు నెలలుగా తాము పడిన కష్టానికి మంచి ఫలితం ఇచ్చిందని చెప్పారు. హెచ్ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ సముద్రంలో పారాచూట్ల సాయంతో పడిన క్రూ మాడ్యూల్ పరికరాన్ని చెన్నై నావికా దళంవారు భద్రంగా తీసుకెళుతున్నట్లు వివరించారు. ఆ విభాగంలోనూ ఈ ప్రయోగంలో సక్సెస్ సాధించినట్లు చెప్పారు. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్ తన ప్రసంగంలో ఏడు మోటార్లు, పది పారాచూట్లు సక్రమంగా పనిచేసి టెస్ట్ వెహికల్ ప్రయోగాన్ని విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ ద్రవ ఇంధన బూస్టర్ ద్వారా టెస్ట్ వెహికల్‌ను రూపొందించి ప్రయోగించామని చెప్పారు. ఇందుకు సహకరించిన తమ పార్టనర్లు, పరిశ్రమల వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఐఐఎస్‌యు డైరెక్టర్ పద్మకుమార్ తన ప్రసంగంలో కేవలం ఒక దశ కలిగిన ఈ ప్రయోగం ఇంత విజయవంతంగా పనిచేయడం శాస్త్రవేత్తలకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు. చివరిగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోటలోనే ఈ రాకెట్‌కు సంబంధించిన అనుసంధానం వంటి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. గగన్‌యాన్‌కు ముందు ఇది ఒక గొప్ప ప్రారంభంగా ఆయన అన్నారు. ఈ ప్రయోగ విజయంతో తమలో విశ్వాసం మరింత పెరిగిందని, శ్రీహరికోటలోని నూతన సౌకర్యాలతో వినూత్న ప్రయోగాలు చేపట్టడానికి సిద్ధంగాఉన్నట్లు చెప్పారు.

## టెస్ట్ వెహికల్ ఫ్లైట్ టీవీ-డీ1 సక్సెస్‌పై సిఎం హర్షం

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** టెస్ట్ వెహికల్ ఫ్లైట్ టీవీ-డీ1 సక్సెస్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఇస్రో బృందానికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు.అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంతో మరింత ఎత్తయిన కక్షలోకి ఇస్రో దూసుకెళ్తోందంటూ సిఎం జగన్ కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గగన్‌య్యాన్ మిషన్‌లో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష టెస్ట్ వెహికల్ అబార్డ్ మిషన్(టీవీ-డీ) ప్రయోగం విజయవంతమైంది.శనివారం ఉదయం శ్రీహరికోట నుంచి నింగిలోకి రాకెట్ దూసుకెళ్లగా, క్రూ మాధ్యుల్ ఫారా చూట్‌ల సాయంతో కిందకు సురక్షితంగా ల్యాండ్ (సముద్రంలోకి) అయింది.గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహక ప్రయోగం సక్సెస్ కావడం పట్ల, ఇస్రోశాస్త్ర వేత్తలు సంతోషం వ్యక్తం చేసారు.

## స్వామివారి సేవలో తరించడం అదృష్టం

### మృదంగం విద్వాంసుడు ఎల్లా వేంకటేశ్వరరావు



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో పాల్గొని, ఆయన ఆశీస్సులందుకోవడం ఎంతో అదృష్టమని మృదంగం విద్వాంసుడు ఎల్లా వేంకటేశ్వరరావు తెలిపారు. తిరుమలేశుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఎల్లా వేంకటేశ్వరరావు కుటుంబంతో స్వామివారిని దర్శించుకున్నారు.

## భారతీయ సమాజానికి మూలం వేదం

### -ఆచార్యకృష్ణమూర్తి



**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వేదవిజ్ఞానం వేలాది సంవత్సరాలుగా భారతీయ సమాజానికి దశ-దిశ నిర్దేశం చేస్తుందని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి తెలిపారు. భారతదేశంలో వేల సంవత్సరాల నుండి వేద విజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేదం లేని భారతీయ సమాజాన్ని ఊహించలేమన్నారు. వేదప్రామాణికంగా నడచుకుంటే నైతిక విలువలతో కూడిన జీవనం అలవడుతుందని చెప్పారు. వేదం అజ్ఞానంలో ఉండే మానవుడిని విజ్ఞానం వైపు నడిపించడంతో పాటు సంస్కారం అందించి, సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. సమాజ ధర్మాలు,గృహస్థ ధర్మాలు,విజ్ఞానం, ఆధునిక సమాజానికి వేదాలు ఉపయోగపడటాన్ని వివరించారు. శనివారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపైజరుగుతున్న శ్రీనివాస వేదవిద్వత్ సదస్సులో ఆచార్య కృష్ణమూర్తి వివరించారు.

### చంద్రబాబు విడుదల కావాలంటూ

## నవగ్రహ శాంతి హోమం పూర్తి

### పూర్ణాహుతి సమర్పించిన జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు



**కాకినాడ/గండేపల్లి ,అక్టోబర్ 21, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు అక్రమ కేసులనుండి బయటపడి పూర్తి ఆయురారోగ్యాలతో రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు నిర్వహించిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమం పూర్తి చేసి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు చంద్రబాబు ఆరోగ్యం కోసం మా కుమారుడు నవీన్, కోడలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నవగ్రహ శాంతి హోమం నిర్వహించామని ఈ రోజు పూర్ణాహుతి కార్యక్రమం పూర్తి చేశామని చంద్రబాబు నాయుడును అక్రమ నిర్బంధం నుంచి బయటకి రావాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని ఆదివారం జగ్గంపేటలో నవీన్ ఇంటివద్ద చండీయాగం నిర్వహిస్తున్నామని భగవత్ సంకల్పంతో చంద్రబాబు నాయుడు కేసుల నుండి బయటపడి తొందరలోనే బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష నెహ్రూ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ మంచి జరగాలి

### -రైల్వే డిఆర్ఎం అగర్వాల్

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, స్వామివారిని ప్రార్థించినట్లు రైల్వే డిఆర్ఎం మిషన్ అగర్వాల్ తెలిపారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి స్వామివారినిదర్శించుకున్నారు.

## శ్రీవారి సేవలో ఎన్నికల కమిషన్ జాయింట్ సెక్రటరీ రాజేంద్ర

**తిరుమల,అక్టోబర్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఎన్నికల కమిషన్ జాయింట్ కార్యదర్శి రాజేంద్రకుటుంబంతో కలసి శనివారం ఉదయం దర్శించుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అన్నమయ్య సంకీర్తనల రికార్డింగ్‌లో

## యువ కళాకారులకు ప్రోత్సాహం

### -సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్యసంకీర్తనల్లోని భక్తిభావనను జనబాహుళ్యంలో విస్తృత ప్రచారం కల్పించడంతో బాటు, సంకీర్తనల రికార్డింగ్‌లో స్థానిక యువ కళాకారులకు టిటిడి ప్రాధాన్యత కల్పిస్తోందని సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు తెలిపారు. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి శాస్త్రీయ సంగీతంలోని మాధుర్యాన్ని, శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని భక్తులకు చేరువచేయడంతో బాటు స్థానిక కళాకరులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా తాను 380 అన్నమయ్య సంకీర్తనలను కొత్తగా స్వరపరిచిన భక్తకోటికి అందించినట్లు తెలిపారు. టిటిడి 10 సంకీర్తనలు ఒక సిడిగా రూపొందిస్తోందన్నారు. వీటిని రాగతాళ యుక్తంగా స్వరపరిచి పంపితే, టిటిడిలోని ప్రముఖ సంగీత విద్వాంసులు పరిశీలించి తరువాత రికార్డింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. గాయకుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహంతో అన్నమయ్య సంకీర్తనలు ఆలపించే అవకాశం లభించినట్లు చెప్పారు. 2014వ సంవత్సరం నుండి తాను తిరుమల నాదనీరాజనం వేదికపై ప్రదర్శనలిస్తున్నట్లు చెప్పారు. జనబాహుళ్యంలో ప్రసిద్ధిచెందిన రాగాలతో ఆలపిస్తేనే తొందరగా భక్తులకు చేరుతుందన్నారు.ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు రూపొందించే సిడిలలో తాను ఒక సిడిలోని 10 సంకీర్తనలు ఆలపించే అవకాశం లభించడం ఎన్నో జన్మల పుణ్యఫలమన్నారు. ఈ గానయజ్ఞంలో యువతను ప్రోత్సహిస్తున్న ఇఒ ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## సంచార జాతుల కులాలకు మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలి

### రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ రమేష్ డిమాండ్



మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్

**అంబాజీపేట,అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా లభించిన పదవులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను విమర్శించడంలో భాగంగా కులాలను కించపర్చేలా దూషణలు చేసిన రాష్ట్ర టూరిజం మంత్రి ఆర్కేరోజా సంచారజాతుల కులాలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్ డిమాండ్ చేసారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో పెంద్ర రమేష్ శనివారం ప్రెస్‌నోట్ విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రోజా ఇటీవల జరిగిన సమావేశంలో జనసేనాని పవన్‌కల్యాణ్,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లను బుడబుక్కలోళ్లు అని విమర్శించారని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న మంత్రి రోజా సామాజిక స్పృహ లేకుండా సంచార జాతుల కులాలైన బుడబుక్కల కులాన్ని కించపర్చేలా విమర్శించడం మంత్రిస్థాయికి తగదన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో సంచార జాతులకు వేసిన పెద్దపీట ఇదేనాఅని ప్రశ్నించారు.సంచార జాతులను పూర్తిగా మోసం చేయడమే కాకుండా ఆ జాతులను కులం పేరుతో దూషించడం చాలా దురదృష్టకరమన్నారు. గతంలోనూ రోజా మాట్లాడుతూ మేము మాల,మాదిగలం కాదు.. మమ్మల్ని ముట్టుకోవచ్చంటూ అవహేళనగా మాట్లాడారన్నారు.ఆమె రాజకీయాల్లోకి రాకముందు బ్రతుకుదెరువుకోసం ఎన్నెన్ని వేషాలు వేసారో అందరికీ తెలుసని,రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్ని అక్రమ ఆస్థులు సంపాదించారో ఆమెకు తెలుసని,బ్రతుకుదెరువుకోసం గౌరవంగా బ్రతికే సంచార జాతుల కులాలపై అవమానవీయకరంగా మాట్లాడడం అభ్యంతరకరమన్నారు. గత నాలుగైదు రోజులుగా ఆయా జిల్లాలలో మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా వైఎస్సార్సీ నాయకులుగాని,ఆ పార్టీలో ఉన్న సంచార జాతుల కులాల నాయకులు కూడా స్పందించకపోవడం దారుణమన్నారు.సంచార జాతుల కులాలకు మంత్రి రోజా తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంబీసీ సాధికార సమితిరాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పెంద్ర ప్రభు, ఎంబిసి సాధికార సమితి జిల్లా సభ్యులు పెంద్ర ప్రసాద్,పెంద్ర రాజులు పాల్గొన్నారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## సూర్యప్రభపై సప్తగిరీశుడు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం విశేషాభరణాలంకృతుడై మలయప్పస్వామిగా భక్తులను కటాక్షించాడు. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. సప్తఅశ్వవాహనంతో రూపొందించినసూర్యప్రభవాహనంపై శ్రీమలయప్పస్వామి కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. ఆలయ అర్చకులు స్వామివారికి కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ వున్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్ఓ నరసింహాకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## చంద్రప్రభపై చల్లనిదేవుడు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి చంద్రప్రభవాహనంపై శ్రీనివాసుడు భక్తులను కరుణించాడు. చేతిలో వెన్నకుండను, తలపై నెమలిఫించం ధరించి మలయప్ప దర్శనమిచ్చాడు శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడిన వాహనంపై విహరించాడు.



## సూర్యప్రభవాహన నృత్యంతో అలరించిన కళాబృందాలు

**తిరుమల,అక్టోబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలవాసుడు శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో ఏడవరోజు శనివారం ఉదయం సూర్యప్రభ వాహనంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృందాలు సూర్యప్రభ నృత్యంతో భక్తులను అలరించారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాలలో 408మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. మహారాష్ట్ర ముంబైకి చెందిన డాక్టర్ అనురాధ బృందం లవని జూనపద కళారూపాన్ని,సేలంకు చెందిన కలైవాణి బృందం కొట్టారవాయ్ జానపద కళారూపాన్ని ప్రదర్శించి కనువిందు చేశారు. బెంగుళూరుకు చెందిన ఇందు బృందం శ్రీకృష్ణావతార వైభవలీలావిశేషాలను నృత్యరూపంలో ప్రదర్శించి భక్తులను తన్మయుల్ని చేశారు. తిరుపతి ఎస్వీసంగీత,నృత్యకళాశాల విద్యార్థులు, తిరుపతికి చెందిన సుకన్య బృందం సూర్యప్రభవాహనం నృత్యంతో అలరించారు. బెంగుళూరుకు చెందిన శివాణి బృందం కంసాలి నృత్యం, శ్రీకాకుళంజిల్లాకు చెందిన శోభాకుమారి బుట్టనృత్యంతో పరవశింపజేశారు. అనంతపురంకు చెందిన నాగవర్షిణి బృందం శ్రీనివాసా సంకీర్త నృత్యరూపకాన్ని నయనానందకరంగా ప్రదర్శించి కనువిందు చేశారు. భీమవరంకు చెందిన కేశవకుమార్, తిరుమలకు చెందిన ఉద్యోగుల బృందం కోలాటం ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లాకు ఎందిన వాసు బృందం మునికన్యల నృత్యం, కడపకు చెందిన కూచిపూడి నృత్యంతో కనువిందుచేశారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయండి

### - కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్



**తిరుపతి, అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వారికి చేరేలా చూడాలని, వాటి గురించి ప్రచారం చేయాలని కేంద్రపంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి గిరిరాజ్‌సింగ్ తెలిపారు.

శనివారం ఉదయం తిరుపతికి వచ్చిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు బిజెపి జిల్లా నాయకులు భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు.

## రైల్వే ఎస్పీ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చౌడేశ్వరి, పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి రెండు నిమిషాలపాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా, సమాజ శ్రేయస్సు కొరకు విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆర్ఐ రామాంజినేయులు, ఐఆర్‌పిలు నగేష్‌బాబు, సాయినాథ్, ఎస్పీ కార్యాలయం సిబ్బంది చిన్నరాయుడు, రంగస్వామి, అధిక సంఖ్యలో జిఆర్‌పి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

# పార్టీలకు పట్టని ప్రజాభారం

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత రాజకీయపార్టీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించాయి. రాష్ట్రంలో అధికార పార్టీ బిఆర్ఎస్‌తో సహా, బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, టిఎస్‌వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రజలపై పడుతున్న భారాలను గుర్చి మేనిఫెస్టోలో కాని, హామీలు ఇవ్వడంలోకాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. తాము అధికారంలోకి వస్తే ధరలనియంత్రణ చర్యలు తీసుకుని, ప్రజలపై భారాలు పడకుండా చేస్తామని ఏ ఒక్క పార్టీ కూడా చెప్పడం లేదు. కేవలం జనాకర్షణ పథకాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలపైనేసేతప్ప ప్రజలు ముఖ్యంగా సామాన్యులపై పడుతున్న భారాలను తగ్గించేవిషయమై ఎక్కడా మాట్లాడక పోవడం శోచనీయం. ధరల పెరుగుదలప్రభావం పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే బియ్యం, పప్పులు మొదలు, కూరగాయలు, గ్యాస్, కరెంటు బిల్లులు, మున్సిపల్, పంచాయితీ పన్నులు, బస్‌ఛార్జీలు, వాహనాల పన్నులు వంటి వాటిపెరుగుదల ప్రతీ దానిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుకుంటూ పోతున్నాయి. కరెంటు బిల్లులమోత మోగిస్తున్నాయి. చిన్నపాటి గుడిసెకు సైతం కనీసం 300 రూపాయల బిల్లువస్తోంది. అలాగే పాల ధరలు పెరిగాయి. పప్పుల రేట్లుఅందకుండాపోయాయి. భారీగా పెరిగిన ఛార్జీలతో బస్సుల్లో ప్రయాణించడం ప్రయాణీకులకు పెద్దభారంగా పరిణమించింది. పెట్రోలు, డీజిల్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. కష్టాలు, బాధలను మరచిపోయేందుకు సినిమా థియేటర్లకు వెళదామనుకున్నా అక్కడ కూడా భారీగాపెంచిన టికెట్స్, స్నాక్స్, పార్కింగ్ ధరలు సగటు మనిషిని భయపెడుతున్నాయి. ఆస్తి పన్ను దగ్గర నుండి రవాణా వాహనాల పన్ను, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఇలా ఏది టచ్‌చేసినా సామాన్యుడు విలవిల్లాడాల్సిన పరిస్థితి. ఇప్పటికే కరోనా వైరస్‌ఆర్థికంగా చితికిపోయిన పలు కుటుంబాలు అర్థాకలితో నెట్టుకొస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అన్ని రకాలుగాను ప్రజలపై భారాలు వేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి.

**సిహెచ్ వి వి రఘుబాబు**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే ఉచితంగా కరెంటు ఇస్తామని, పెన్షన్లు పెంచుతామని, మహిళలు, రైతులకు అది చేస్తామని, ఇది చేస్తామని ఎన్నికల సమయంలో రాజకీయపార్టీలు ప్రజలకు ఎన్నోహామీలు, మరెన్నో తాయిలాలు ప్రకటిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకే ప్రాధాన్యతనిస్తున్నాయి. అయితే ప్రజలపై పడే భారాలను తగ్గిస్తామని, ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచబోమని, వేయబోమని ఏపార్టీ కూడా మాట్లాడకపోవడం విశేషం. మేనిఫెస్టోల్లో ఇటువంటి వాటిని పెట్టకపోగా, కనీసం హామీలుకూడా ఇచ్చే దిశగా ప్రకటనలు చేయడం లేదు. కేంద్ర పరిధిలోనివి కొన్ని అయితే, రాష్ట్ర పరిధిలోని మరికొన్నింటికి ధరలు, రేట్లు పెరుగుదలకు సంబంధించి వేటిపైనా ఏ రాజకీ పార్టీ కూడా వాటిని నియంత్రించే విషయమై తాము తీసుకునే చర్యలను గూర్చి అసలు పట్టించుకోవడంలేదు. కేంద్ర పరిధిలో పెట్రోలు, డీజిల్, గ్యాస్, పప్పులు వంటివాటి ధరల పెరుగుదల విషయమై రాష్ట్రాలకు సంబంధం లేకపోయినా, వాటిపై రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులకు మినహాయింపునిచ్చి, కొంత వరకూ ప్రజలపై భారం పడగకుండా నియంత్రించే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రాల పరిధిలోని విద్యుత్ ఛార్జీలు, కూరగాయలు, ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మున్సిపల్ టాక్స్‌లు, వాహనాల పన్నులు, ఎక్సైజ్ డ్యూటీ, ఆర్టీసీ బస్ ఛార్జీలు వంటివాటిని పెంచి సామాన్యులపై భారం వేయబోమని ఎటువంటి హామీలు ఇవ్వడం లేదు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఇంట్లో నుండి వాహనాలను బయటకు తీసే పరిస్థితి లేదు. వాటి ప్రభావం నిత్యావసర సరుకులపైనా పడుతోంది. ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయి. ఫలితంగా రవాణా ఛార్జీలు అధికమై తెలంగాణలో దాదాపు అన్ని వస్తువుల ధరలు అధికంగా మారాయి. దేశంలో అత్యధిక రాష్ట్రాలు ప్రజల భారాన్ని తగ్గించడం కోసం, తమ రాష్ట్ర పన్నుల్లో తగ్గించుకోవడం జరిగింది. తద్వారా పెట్రోభారం ప్రజలపై కొంత మేర తగ్గి, వస్తుసేవల ధరలు కూడా ఆయా రాష్ట్రాల్లో కొంత మేర తక్కువగానే ఉన్నాయి. అంతర్జాతీయంగా పెరుగుదలతో ప్రజలపై భారం తగ్గించేందుకు కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలను తగ్గించింది. దేశంలో అత్యధిక రాష్ట్రాలు ప్రజల భారాన్ని తగ్గించడం కోసం తమ రాష్ట్ర పన్నుల్లో తగ్గించుకోవడం జరిగింది. తద్వారా పెట్రో భారం ప్రజలపై తగ్గి, దానిపై ఆధారపడిన వస్తుసేవల ధరలు కూడా ఆయా రాష్ట్రాల్లో కొంత మేరకు తక్కువగానే ఉన్నాయి. తెలంగాణతో పాటు, పశ్చిమబెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, జార్ఖండ్ రాష్ట్రాలు పెట్రోల్‌పై వ్యాట్‌ను తగ్గించకపోవడంతో




వాహనదారులతో పాటు, దాని ప్రభావం నిత్యావసర వస్తువులపై తీవ్రంగా చూపుతోంది. ఈ విషయంలో రాజకీయ పార్టీలు వ్యాట్ తగ్గిస్తామనే హామీలు ఇవ్వకపోవడం దారుణం. అదే విధంగా స్థిరీకరణ నిధిని ఏర్పాట్లు చేయడం ద్వారా కూరగాయలు, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువుల ధరను నియంత్రించవచ్చు. ధరలు భారీగా పెరిగినప్పుడు స్థిరీకరణ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని భరించి ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసరాలను సరఫరా చేసేవీలుంది. అయితే ఈ విధమైన స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి భారాల నుండి ప్రజలను ఆదుకునే విషయమై రాజకీయ పార్టీలు ఎన్నికల సమయాల్లో తమ మేనిఫెస్టోలో ఎక్కడా పేర్కొనడం లేదు. మరోపక్క 2022-23లో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా, దాని తర్వాత స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ ఆక్రమించింది. ఇటువంటి పెరుగుదల ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ పట్టణాలకంటే గ్రామాల్లోనే అత్యధికంగా ఉంటోంది. ధరల పెరుగదల స్థాయిని తెలియచెప్పేది ద్రవ్యోల్బణం. ఈ ద్రవ్యోల్బణం రేటు 2022 జూన్ నెలలో తెలంగాణలో 10.05 శాతం ఉండగా, ఇదే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో 8.63 శాతంగా నమోదయింది. అంటే 2011 మే నెలలో 100 రూపాయలకు లభించిన ఒక వస్తువును సంవత్సర కాలంలోనే తెలంగాణలో 110.05, ఆంధ్రప్రదేశ్‌లో 108.63 రూపాయలు పెట్టికొనాల్సి వస్తోంది. దేశవ్యాప్తంగా వస్తువుల సగటు పెరుగుదల ఇదే కాలంలో 7.01 శాతంగా మాత్రమే నమోదయింది. సాధారణంగా వస్తువుల ధరలు పట్టణాల్లోనే ఎక్కువగా ఉంటాయని భావిస్తుంటారు. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం పట్టణాల కంటే గ్రామాల్లోనే ధరలు అధికంగా ఉంటున్నాయి. ద్రవ్యోల్బణం రేటు 2022 జూన్ నెలలో చూస్తే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఏకంగా 10.93శాతం, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో 8.65 శాతంగా నమోదైంది. కరోనా తదితర కారణాల వల్ల ఉపాధి అవకాశాలు సన్నగిల్లి తెలంగాణలో సామాన్యుడు విలవిల్లాడి పోతుండగా, మరో వైపు వస్తువుల ధరలు వారి నడ్డి విరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణం తగ్గించి, పెరుగుతున్న ధరలకు ముక్కుతాడు వేసి ప్రజలను ఆర్థికభారాల నుండి రక్షిస్తామనే మాటలు ప్రస్తుత ఎన్నికల్లో ప్రచారాల్లో, మేనిఫెస్టోల్లో ఏ రాజకీయ పార్టీ కూడా పేర్కొనడం లేదు. ఇక తెలంగాణలో ఆర్టీసీ బస్‌ఛార్జీలు సైతం భారీగా పెరిగాయి. టికెట్ రౌంటప్, టోల్ ప్లాజాలు, ప్యాసింజర్స్ సెస్, డీజిల్ సెస్, ఇలా రకరకాల పేర్లతో బస్‌ఛార్జీలను పెంచి సామాన్య ప్రయాణీలకు ప్రయాణం చేయడం అంటే భయం కలిగించే పరిస్థితికి చేరుకుంది. డీజిల్ ధరలు పెరగడంతో ఛార్జీలు పెంచాల్సివస్తోందని ఆర్టీసీ చెబుతోంది. అయితే ప్రజా రవాణాగా గుర్తింపు ఉన్న ఆర్టీసీ వినియోగించే డీజిల్‌పై పన్నును రాష్ట్ర ప్రభుత్వం తగ్గించడం లేదు. పన్ను తగ్గించినట్లయితే బస్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉండదు. ఇదే విషయంలో ధనవంతులు ప్రయాణించే విమానాలకు వినియోగించే ఇంధనానికి మాత్రం రాయితీ కల్పిస్తూ, సామాన్యులు ప్రయాణించే బస్సులకు వాడే ఇంధనానికి తగ్గించడం లేదు. అంతేకాకుండా నష్టాల్లో ఉన్నఆర్టీసీని ఆదుకునేందుకు ఆర్థికసహాయం అందించాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసినా దాన్ని ఆదుకోవడం ద్వారా బస్‌ఛార్జీలను తగ్గించేందుకు ప్యాసింజర్ సెస్, డీజిల్‌సెస్ లాంటివాటిని ఎత్తివేయడం తదితర చర్యలు తీసుకుంటామని ప్రయాణీకులకు రాజకీయ పార్టీలు ఎటువంటి భరోసా కల్పిస్తామని చెప్పేందుకు సాహసించడం లేదు. ఇదేవిధంగా కరెంట్ పట్టుకుంటే కొట్టే షాక్ కంటే వాటి బిల్లుల ద్వారా ఇచ్చేషాక్ హై వోల్టేజ్ (హెచ్‌టి) రేంజ్‌లో ఉంటున్నాయి. అదే కరెంట్, అదే వాడకం కానీ బిల్లులు మాత్రం గుండెలు బాదుకునేలా చేస్తోంది. వందల మీద ఉండే బిల్లులు ఇప్పుడు వేల మీదకు పెరిగాయి. ఈ విధంగా ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలను నియంత్రించేందుకు తాము ఏం చేస్తామనేది కూడా చెప్పడం లేదు. కాగా భారీగా పెంచిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, వాహనాలకు సంబంధించిన పన్నులు, చివరకు సినిమా టికెట్ల ధరలు తదితర వాటిపై ఏ పార్టీ నోరు మెదపడం లేదు. వీటితో పాటు, పెంచిన భూముల విలువతో సామాన్యులు సెంటు స్థలాన్ని కూడా కొనలేని పరిస్థితి నెలకొంది. ఇలా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా తమ మేనిఫెస్టోలో ఎక్కడా వెల్లడించకపోవడంతో దాని పర్యావసానం ఎన్నికల్లో తప్పక కనిపిస్తుందనే విషయాన్ని రాజకీయ పార్టీలు గ్రహించాల్సి ఉంది. ●

# దోషి.. నిర్దోషి!

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎవరు దోషి! ఎవరు నిర్దోషి? ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుందా? ఒకసారి దోషిగా నిర్ధారించిన వ్యక్తి మరో సందర్భంలో నిర్దోషిగా మారినప్పుడు కలిగే మొదటి సందేహం అది. తాజాగా నిఠారి వరుస హత్యల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చినతీర్పు తర్వాత అందరిలో ఆ 'క్వశ్చన్ మార్క్' నిలువెత్తున నిలబడింది. ఎంతో విచారణ జరిగిన తర్వాత, మరెంతో దర్యాప్తు జరిగిన తర్వాత ఒక కోర్టు ఒక వ్యక్తి దోషి అని నిర్ధారించి శిక్షవేస్తే, మళ్లీ మరో కోర్టు అంత విచారణను జరిపి, మరింత దర్యాప్తు జరిపించి సదరు వ్యక్తిని నిర్దోషిగా తేల్చుతుంది. అప్పుడు అతడిని దోషి అనాలా? నిర్దోషిగా పరిగణించాలా? నిఠారీ అనేది ఓ చిన్నగ్రామం. అక్కడ భూస్వాములు పదుల సంఖ్యలోనే ఉన్నారు. వారిలో ఓ పెద్ద భూస్వామి మోనిందర్‌సింగ్ పంథేర్. ఉత్తరప్రదేశ్ నోయిడా జిల్లాలోని ఆ గ్రామంలో బడా వ్యాపారిగా పేరు మోసిన పంథేర్ బంగళా సమీపంలోని మురుగు కాల్వలో హఠాత్తుగా కొన్ని ఎముకలు కొట్టుకురావడం స్థానికులకు కనిపించింది. తర్వాత మనుషుల అవయవాలు కొన్ని కొట్టుకువచ్చాయి. దాంతో స్థానికులు భయభ్రాంతులై పోలీసులకు ఆ సమాచారం తెలిపారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఖండఖండాలుగా వస్తున్న ఆ అవయవాలు ఎవరివో, ఎక్కడ నుంచి కొట్టుకువస్తున్నాయో ఆరా తీయడం ఆరంభించారు. ఇదంతా 2005-06 మధ్య నడిచిన ఓ ఉదంతం. పోలీసులు విచారణ జరుపగా, ఆ అవయవాలు, ఎముకలుపంథేర్ బంగళా నుంచి వస్తున్న మురుగుకాల్వలో నుంచి అని తేలింది. దానితో పోలీసులు కాస్త పైస్థాయిలోదర్యాప్తు ప్రారంభించారు. అప్పటికే ఆ ప్రాంతంలో ఆ యువతుల కిడ్నాప్‌లు, చిన్నపిల్లల అదృశ్యాలు ఎక్కువయ్యాయి. ఆ ఘటనలకు కారణం తెలియక స్థానికులు తలలుపట్టుకొంటున్న దశలో మురుగు కాల్వలో అవయవాలు కనిపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఆ రెండు ఉదంతాలకు సంబంధం ఉన్నదా? అని పోలీసులు ఆరాతీసేసరికి ఒళ్లు గగొర్పొడిచే విషయాలు గుప్పుమన్నాయి. పంథేర్ బంగళా ప్రాంగణంలో పోలీసులు కొన్నిచోట్ల తవ్వేసరికి కొన్ని అస్థిపంజరాలు కూడా బయటపడ్డాయి. దానితో మీడియాలో అప్పట్లో చాలా సంచలన వార్త అయింది. కిడ్నాపైన యువతులు, ఆ బంగళాలో అత్యాచారాలకు గురయ్యారనీ, తర్వాత వారిని ఖండఖండాలుగా నరికి వేసి మురుగు కాల్వలో పడేశారనీ, మరికొందరిని పూడ్చిపెట్టారనీ పోలీసు దర్యాప్తులో వెల్లడయింది. ఈ విషయం మీడియాలో పెద్ద సంచలనం సృష్టించింది. పార్లమెంటులో కూడా దానిపై చాలా గొడవ జరిగింది. చివరికి కేసు సిబిఐకి అప్పగించారు. ఆ దర్యాప్తు సంస్థ సుదీర్ఘంగా విచారణ జరిపి, చివరికి కొందరిని దోషులుగా నిర్ధారించింది. వారిలో ముఖ్యులు మోనిందర్ సింగ్ పంథేర్. సురేందర్ కోలీ. కోలీ ఆ బంగళాలో పనిమనిషి, పంథేర్‌కు చాలా నమ్మకస్తుడుకూడా.



మోనిందర్‌సింగ్ పంథేర్


సిబిఐకోర్టు సుదీర్ఘ విచారణతర్వాత వారిద్దరికి మరణ శిక్ష విధించింది. సిబిఐ విచారణ ప్రారంభమై, ఘజియాబాద్‌లోని కోర్టు మరణశిక్ష విధించే మధ్యలో విచారణను నీరుగార్చే ప్రయత్నాలు ఉన్నతస్థాయిలోనే చాలా జరిగాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. పంథేర్ చాలా పలుకుబడి ఉన్నవాడు కావడంతో కేసు నుంచిబయట పడడానికి అతడు ప్రయత్నించకుండా ఎలా ఉంటాడు! తాను అప్పటి నిర్దోషినని అప్పటి నుంచి వాదిస్తూనే ఉన్నాడు. అతడి బంగళాలోపల ఎటువంటి సాక్ష్యాధారాలు దొరకకపోవడం వల్ల సిబిఐ కొన్ని కేసులు నమోదు చేసిన తర్వాత కూడా కేసు క్లోజ్ చేయడానికి ప్రయత్నించింది. రాజకీయ ఒత్తిడులు కూడా ఎక్కువే పనిచేసి ఉండవచ్చు. కానీ సిబిఐ కోర్టు చివరికి శిక్ష విధించడంతో ఆ గ్రామంలోని బాధితులేగాక, కేసును ఫాలో అవుతున్న దేశంలోని పరిశీలకులందరు కూడా సంతోషించారు. అయితే అదే 'ఫైనల్' కాదు. 'న్యాయం' పొందడానికి ఇంకా చాలా మార్గాలుంటాయి. పంథేర్, కోలీపై మొత్తం 19కేసులు నమోదుకాగా, సాక్ష్యాధారాలు లేవంటూ వాటిలో మూడు మూసివేశారు. దానిపై విచారణ జరిపిన ఘజియాబాద్‌లోని సిబిఐ ట్రయల్ కోర్టు కొన్ని కేసుల్లో కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంథేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా బయటపడగా, రెండు కేసుల్లో దోషిగా తేలడంతో కోర్టుఅతడికి కూడా ఉరిశిక్షని విధించింది. ఆ తర్వాత కోలీ, పంథేర్ తమకు విధించిన ఉరిశిక్షలను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారు. దాదాపు పదిహేడు సంవత్సరాలు సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు గత సోమవారం (16 అక్టోబరు) తీర్పు చెబుతూ కోలీ, పంథేర్‌ను నిర్దోషులుగా ప్రకటించింది. దానితో కథ కంచికి వెళ్లవలసిందేకానీ, కొత్త మలుపు తిరిగింది. వారిద్దరూ నిర్దోషులెలా అవుతారంటూ నిఠారీ గ్రామస్థులతోపాటు, ప్రజాసంఘాలు కూడా ప్రశ్నిస్తున్నాయి. ఒకసారి సిబిఐ కోర్టు ఒక వ్యక్తిని దోషిగా నిర్ధారించి శిక్షవేసిన తర్వాత, అతడు నిర్దోషిగా ఎలా పరిగణింపబడతాడనే వారంతా ప్రశ్నిస్తున్నారు. ట్రయల్ కోర్టులో తగిన సాక్ష్యాధారాలు చూపిన సిబిఐ, తర్వాత హైకోర్టులో జరిగిన విచారణల్లో 'తగిన సాక్ష్యాధారాలు' చూపలేకపోయిందట. అక్కడ కేసు వీగిపోవడానికి అదే కారణం. వారిద్దరు నిర్దోషులన్నారు సరే మరి మాపిల్లలను చంపిందెవరు? అని ఆగ్రామస్థులంతా ప్రశ్నిస్తున్నారు. కోలీ, పంథేర్ నిజంగా నిర్దోషులైతే పర్వాలేదు. అన్యాయంగా ఎవరికీ శిక్షపడకూడదు. కానీ ఆ గ్రామంలో 20మందిపైగా యువతులు, పిల్లలు అదృశ్యమయ్యారన్నది వాస్తవం. బయటపడిన అస్థిపంజరాలు వాస్తవం. అది సామాన్యమైన విషయమేమీకాదు. మీడియాలో టన్నుల కొద్దీ వచ్చిన రిపోర్టులు, సిబిఐ జరిపిన దర్యాప్తు నివేదికలు ఉన్నాయి కదా! చాలా పెద్ద కేసు గనుక హైకోర్టు స్వయంగా ఆదేశించి దానిపై మళ్లీ దర్యాప్తు జరిపిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుంది. 'న్యాయ' పెద్దలు ఏం ఆలోచిస్తారో మరి!●

# ఘోరకలిని ఆపలేరా!

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

రోజులు గడుస్తున్నాయి. రెండువారాలు దాటిపోయాయి. కానీహమాస్-ఇజ్రాయెల్ మధ్య చెలరేగిన చిచ్చు ఆరే జాడలే కనిపించడంలేదు. ఇది ఎటువంటి కొత్త ప్రమాదాలకుదారితీస్తుంది? అనే విషయంపైనే ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. అక్టోబర్ 7వ తేదీన తాను జరిపిన దాడికి పర్యవసానం ఎలా ఉంటుందో హమాస్ మిలిటెంట్లకు తెలియనిది కాదు. ఎందుకంటే గతంలోనూ మిలిటెంట్లు ఇలాగే దాడులు జరపడం, తీవ్రంగా నష్టపోయి కొంత కాలం మళ్లీ నిశ్శబ్దంగా ఉండడం, కోలుకున్న తర్వాత తిరిగి దాడులకు యత్నించడం పాతచరిత్రే. అయితే ఈసారి హమాస్-ఇజ్రాయెల్ పరస్పర దాడులకే ఈ యుద్ధం పరిమితం కాకుండా, రెండువైపుల నుంచి మరికొన్ని దేశాలు కూడా కాలుదువ్వుతుండడంతో రకరకాలుగా మారి ఇదొక మహాసమరంగా పరిణమిస్తుందా? అనే అనుమానం ప్రపంచ విశ్లేషకులకు కలుగుతోంది. ఒక పక్క రష్యా- ఉక్రెయిన్ మధ్యసమరం ఇంకా కొనసాగుతూనే ఉంది. భారీ నష్టం జరిగినప్పుడు మాత్రమే ఆ వార్తలు ప్రపంచానికి తెలుస్తున్నాయి. రెండువైపుల కొన్ని మిత్ర దేశాలు మద్దతు పలికినా, ఆ సమరంలో వాటి ప్రభావం తక్కువగానే ఉందని చెప్పాలి. కానీ హమాస్-ఇజ్రాయెల్ వార్‌లో రెండువైపుల ఉన్న మిత్ర దేశాలు స్వయంగా దాడులు చేస్తుండడంతో చర్యల కంటె ప్రతీకార చర్యలు ఎక్కువై వాతావరణాన్ని మరింత సంక్షుభితం చేస్తున్నాయి. గతవారం అమెరికా అధ్యక్షుడు బైడెన్, యుకె ప్రధాని రిషిసునాక్ ఒకరి తర్వాత ఒకరు ఇజ్రాయెల్‌కు వచ్చి, నెతన్యాహుతో కరచాలనం చేసి 'మా మద్దతు మీకే' అని ప్రకటించి వెళ్లారు. అది మొదలు ఇజ్రాయెల్ మరింత రెచ్చిపోతున్నట్లుగా కనిపిస్తోంది. రెండు అగ్రరాజ్యాల అధిపతులు స్వయంగా వచ్చి ఇజ్రాయెల్‌లో పర్యటించి వెళ్లేసరికి 'సీన్' మారిపోయింది. మరో రెండు అగ్రరాజ్యాలు రష్యా, చైనా పాలస్తీనాకు మద్దతు ప్రకటిస్తున్నాయి. స్వతంత్ర పాలస్తీనాను రష్యా ఎప్పటి నుంచో కోరుతోంది. అయితే ఆ రెండు దేశాల అధిపతులు పాలస్తీనాను సందర్శించే ప్రయత్నం ఇంకా చేయలేదు. గతవారం వారిద్దరు కూడా కలిసారు గానీ, పాలస్తీనా వెళ్లాలని అనుకొన్నట్లుగా కనిపించలేదు. బైడెన్, సునాక్ ఇజ్రాయెల్‌లో పర్యటించి తాజా పరిస్థితిని సమీక్షించడం, తదుపరి చర్యలపై నెతన్యాహూతో చర్చించిన తర్వాత పుతిన్, జిన్‌పింగ్ కూడా ఒక వ్యూహం రూపొందించుకొన్నట్లుగానే కనిపిస్తోంది. చైనా, రష్యాలు పాలస్తీనాకు మద్దతు ఇస్తున్నా అది బేషరతుగా మాత్రంకాదు. ఆ కారణంగా కూడా ఇజ్రాయెల్ దూకుడు అధికమైంది. గాజాలోని ఒక ఆసుపత్రిపైజరిగిన దాడి, ఆ దాడిలో మృతుల 500 మందిపైగా ఉన్నా కూడా దానికి తగిన ప్రాధాన్యం లభించకుండా తాజాగా జరపవలసినదాడులపైనే ఉభయ పక్షాలు దృష్టిని కేంద్రీకరించినట్లుగా కనిపిస్తోంది.



బైడెన్

బైడెన్, సునాక్‌లు తర్వాతచేసిన ప్రకటనలు కూడా దానికి తగినట్లే కనిపిస్తున్నాయి. ఉభయ పక్షాలు జరిపే దాడులవల్ల కొన్నివేల సంఖ్యలో సాధారణ ప్రజలు మరణిస్తున్నా, ఆ ఘోరకలిని పట్టించుకోకుండా దాడులు ఉధృతం చేస్తున్నారంటే పాలకులలో వివేచన ఎంతగా లోపిస్తున్నదో స్పష్టమవుతోంది. తొలుత ఆత్మరక్షణకుఉద్దేశించిన ఇజ్రాయెల్ దాడులు పాలస్తీనా పూర్తి ఆక్రమణ దిశగా సాగుతున్నట్లు కూడా కనిపిస్తోంది. హమాస్‌మిలిటెంట్లు ఉన్నగాజా ప్రాంతాన్ని ఆక్రమించడంతోపాటు మిగిలిన పాలస్తీనా భూభాగాన్ని కూడా ఇదే అదనుగా ఆక్రమించాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్లుగా ఆ నాయకులు చేస్తున్న ప్రకటనలు చూస్తే స్పష్టమవుతుంది. ఈ పరిస్థితిలో యుద్ధం ఆగుతుందా? అంటే సందేహమే. గాజాలోని అల్-అహ్లి అరబ్ హాస్పిటల్‌పై జరిగిన దాడికి ఇజ్రాయెల్‌దే బాధ్యత అని ఒకవర్గం, కాదు -హమాస్ ప్రయోగించిన రాకెట్లవల్లే ఆ విధ్వంసం జరిగిందని మరోవర్గం అంటున్నా తీవ్రంగానష్టపోయిందిమాత్రం సాధారణ ప్రజలు. క్షతగాత్రులను ఆదుకొనే వారే కనిపించడం లేదు. ఇజ్రాయెల్‌లోని బాధితులకు సాయం అందించే దేశాలుచాలానే ఉన్నాయి. వాటి నుంచి సాయం అందుతోంది కూడా. కానీ గాజాలో, పాలస్తీనాలో బాధితులకే ఎలాంటి సాయం అందక అల్లాడిపోతున్నారు. గాజా బాధితులకు సాయం అందించడానికి ఐక్యరాజ్యసమితి చేస్తున్న ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయి. మానవతా దృక్పథంతో గాజా బాధితులకు మిత్రదేశాలు సాయంఅందించాలని ఐక్యరాజ్యసమితిభద్రతామండలి ఒక తీర్మానం ప్రవేశపెడితే అమెరికాసహా మూడు శాశ్వతసభ్యదేశాలు దానిని తిరస్కరించాయి. హమాస్‌చర్యలను సమితి సమర్థించకపోయినా, అక్కడి బాధితులకు సాయం అందించవలసిన అవసరాన్ని మాత్రం నొక్కిచెబుతోంది. చివరకు గత శుక్రవారం సాయంత్రం నుంచి చాలాస్వల్పంగా ఆహార పదార్థాలు, ఔషధాల సరఫరా మొదలైనా, అవి నిజంగా ఆయా బాధితులకు అందుతున్నదో లేదో తెలియని పరిస్థితి. వచ్చినసాయాన్ని పంపిణీచేసేవారు కరవయ్యారు. కార్యకర్తలు వెళ్లేందుకు ఇజ్రాయెల్‌సైనికులు అడ్డుపడడంతో నిత్యావసరపదార్థాలు కూడా దారిమళ్లుతున్నాయనే వినిపిస్తోంది. మరోవంక బాంబులమోతలు సాగుతూనే ఉన్నాయి. కానీ ఇజ్రాయెల్‌లో పరిస్థితివేరుఅక్కడి బాధితులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి సాయం అందుతోంది. కానీగాజాలో, ఇజ్రాయెల్ అనుమతించిన మేరకే సాయం అందుతోంది. ఈ విషమపరిస్థితిని ఎన్నాళ్లు అనుభవించాలనే బాధితుల ప్రశ్నకు కనుచూపుమేరలో సమాధానం కనిపించడంలేదు. హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమనీ, గాజాను నిర్మూలించడంకాదనీ ఇజ్రాయెల్ అంటున్నా జరుగుతున్నది మాత్రంగాజా, పాలస్తీనా నిర్మూలనే. అంతర్జాతీయ సమాజం ఇదిగమనించాలి. గాజాపై ఇజ్రాయెల్ భూతల దాడులుకూడా ప్రారంభిస్తేపరిస్థితి పూర్తిగా చేయిదాటిపోతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతునిస్తున్న అమెరికా, బ్రిటన్‌లు విచక్షణతో వ్యవహరించడం చాలా అవసరం.●

# నిర్బంధ ఓటింగ్‌తోనే ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు

**నేదునూరి కనకయ్య**

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల, మత, ప్రాంత, లింగ జాతి భాషా అనే భేదం లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు 17 సంవత్సరాల వయసు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది. ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటు హక్కు. అభివృద్ధి చెందిన దేశాల కంటే ముందే మనదేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది. ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది అన్న విషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపంలో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చివేస్తుంది. ప్రభుత్వాలను కూలదోస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది ఓటు హక్కు వజ్రాయుధం. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారం చేయాలి. కుల, మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. భారతదేశంలో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95,50,25,694 చేరింది. దేశంలో జనాభాతోపాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. ఓటర్లలో 3వ వంతు పోలింగ్‌కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది. దేశంలో 1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు, 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది. యువకులు పట్టణ నగర ప్రాంతాల్లో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 3వ వంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కొనడం గమనార్హం. దేశంలో 1951లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు ఉండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినా ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరగకపోవడం శోచనీయం. 1957లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య 19.37కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచడానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది. 2014లో దేశంలో నమోదైన ఓటర్లసంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 ఉంది. 2019లో లోక్‌సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4 శాతం మించలేదు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. పట్టణ, నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్‌లో పాల్గొనకుండా ఉన్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది. స్వరాష్ట్రంలో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేర్వేరు చోట్లకు వలస వెళ్లిన క్రమంలో ఓటు హక్కు



వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూత్నమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది. రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశంలో ఉన్న జాతీయ, ప్రాంతీయ పార్టీలు, ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2009లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 15048250, స్త్రీలు 14924718, థర్డ్ జెండర్ 1951 ఎన్ఆర్ఐ 2740 రక్షణ రంగంలో పనిచేసేసే వారంగం 15282 మొత్తం2,99,92941 ఉన్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారీగా అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికిపైగా ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా. వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ ఓటింగ్ విధానం, రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ఆర్ఐ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్త ఓటర్ల చేరికలు డూప్లికేట్ ఓటర్లను దొంగ ఓటర్లను ఓటర్ల జాబితానుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఎలక్షన్ లిటరసీ క్లబ్‌లను నిర్వహించాలి. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన మహిళా స్వశక్తి సంఘాలు, పౌర సమాజం స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి. అందుకు అవసరమగు బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90 శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పుకావాలి. యువత ఓటువేయడం మీద ఆసక్తి చూపడం లేదు. ఓటువిలువ మీద విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలి. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం. గ్రామసభ, పురపాలక, నగరపాలక సంస్థలు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదు, దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. మీడియా, టీవీ సినిమా ప్రచార ప్రసార సాధనాలు, మాధ్యమాలు ఓటుహక్కు వినియోగం, ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చేయాలి. ఓటరుగా ఉన్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోక్‌సభ, శాసనసభ స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు, ప్రజలు ఏర్పర్చుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి, సంక్షేమం సిద్ధించి దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. ●

# గగన్‌యాన్ సాకారం దిశగా మరింత చేరువకు! టీవీ-డి1విజయవంతంపై ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,అక్టోబరు 21:** ఇస్రో టీవీ-డీ1 పరీక్ష విజయవంతంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు.‘ గగన్ యాన్ష్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు.



‘ గగన్‌యాన్ష్ ప్రయోగం దిశగా కీలకుటెస్ట్ వెహికల్ అబార్డ్ మిషన్(టీవీ-డీ1) పరీక్షను ఇస్రో శనివారం విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్ పారాచూట్ల సాయంతో బంగాళా ఖాతంలో సురక్షితంగా దిగింది. ఇదే విషయాన్ని వెల్లడిస్తూ భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఓ ట్వీట్ చేసింది. దీనిపై దీనిపై ప్రధాన మంత్రి నరేంనరద మోడీ స్పందించారు. ‘ గగన్‌యాన్ష్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు. ‘ భారత్ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్‌గగన్ యాన్ సాకారం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు.భారత్ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష మిషన్ గగన్‌యాన్ సాకారాం దిశగా ఈ ప్రయోగం మనల్ని మరింత చేరువ చేసింది. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షల్లు అంటూ టీవీ-డీ1 పరీక్ష విజయవంతపై ప్రధాని మోడీ స్పందించారు.తొలుత టీవీ-డీ1 ప్రయోగాన్ని ఉదయం 8గంటలకే చేపట్టేందుకు ఇస్రో యత్నించింది. అయితే, సాంకేతిక లోపం తలెత్తడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేసింది. అనంతరం శాస్త్రవేత్తలు ఆ లోపాన్ని గుర్తించి సరిచేశారు. ఉదయం 10 గంటలకు రెండోసారి యత్నించి.. ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రోవెల్లడించింది.



# హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలు

## ఎట్టకేలకు తెరచుకున్న సరిహద్దు.. గాజాకు మానవతా సాయం షురూ!

**జెరూసలెం, అక్టోబరు 21:** హమాస్ చెరలో ఇంకా 210 మంది బందీలుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇటీవల ఇద్దరు అమెరికా ఇజ్రాయెల్ మహిళలను హమాస్ విడుదల చేసింది. గాజీలోని హమాస్ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ఇతర దేశాల పౌరుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం మిలిటెంట్ల వద్ద 210 మంది బంధీలుగా ఉన్నట్లు(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సస్) అధికార ప్రతినిధి వెల్లడించారు. అయితే ఇది తుదిసంఖ్య కాదని అన్నారు. కన్పించకుండా పోయిన వారి కోసం మిలిటరీ దర్యాప్తు కొనసాగుతోందని, ఆ తర్వాత బందీల సంఖ్య మరింత పెరగొచ్చని పేర్కొన్నారు. హమాస్ నిన్న ఇద్దరు అమెరికన్-ఇజ్రాయెల్ మహిళలను విడుదల చేసింది.ఇంకా 210 మంది ఉన్నట్లు ఐడీఏ తెలిపింది. వీరిలో చిన్నారులు, వృద్ధులు కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఈయుద్ధంలో చేరాలని లెబనాన్‌లోని సాయుధ సంస్థ హెజ్‌బొల్లా నిరణయించుకున్నట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలెంట్ ఆరోపించారు. అదే నిజమైతే.. తమపై దాడులకు వారు భారీ మూలయం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గత కొద్ది రోజులుగాదక్షిణ లెబనాన్ నుంచి హెజ్‌బొల్లా ఇజ్రాయెల్ సైన్యంపై దాడులు చేస్తున్న విషం తెలిసిందే. వీటిని ఐడీఎఫ్ ఎదు ర్కొంటోంది. ప్రతిదాడుల్లో 13 మంది హెజ్‌బొల్లా సభ్యులు హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. గాజా స్ట్రిప్‌నుంచి హమాస్, పీఐజే మిలిటెంట్లు ప్రయోగించిన రాకెట్లలో 550కి పైగా విఫలమయ్యాయని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి వెల్లడించారు. అవి వారి భూభాగంలోనే పడిపోయాయని పేర్కొన్నారు. ‘ వారు తమ సొంత పౌరులనే చంపేస్తున్నారు అని ఆరోపించారు.



ఆహారం, ఔషధాలు ఇతరత్రా సామాగ్రితో కూడిన ట్రక్కులు ఎట్టకేలకు ఈజిప్టు నుంచి గాజాలోకి ప్రవేశించాయి. హమాస్ మిలిటెంట్లే లక్ష్యం గా ఇజ్రాయెల్ జరుపు తోన్న భీకర దాడులతో గాజా అతులాకుతులమైంది. యుద్ధ పరిస్థితులతో అక్కడి లక్షలాది మంది ప్రజల జీవన దుర్భరంగా మారింది. అన్నపానీయాలు, ఔషధాలు ఇతరత్రా మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఎట్టకేలకు శని వారం ఈజిప్టు-గాజా సరి హద్దులోని రఫా సరిహద్దు పాయింట్ తెరిచారు. దీంతో ఐరాస సంస్థలు సేకరించిన సామాగ్రితో కూడిన వాహా నాలు ఈజిప్టువైపు నుంచి గాజాలోకి ప్రవేశించాయి. ఆ సామాగ్రి చిన్నచిన్నవాహనాల్లోకి ఎక్కించి గాజాలోని ఆయా ప్రాంతాలకు చేరవేయనున్నట్లు సమాచారం.శుక్రవారమే 200 ట్రక్కుల్లో 3 వేల టన్నులకుపైగా సామాగ్రి సరిహద్దుకు చేరుకుంది. అయితే. ఇజ్రాయెల్ దాడులతో గాజాలోని రహదారులు దెబ్బతినడంతో మరమ్మతులు చేపట్టారు. ఈ ట్రక్కులు శనివారం లేదా ఆ తర్వాత గాజాలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐరాస తెలిపింది.

# జాతీయ రహదారులపై ఐదు రాష్ట్రాల గుత్తాధిపత్యం



**చెన్నై, అక్టోబరు 21:** జాతీయ రహదారులపై టోల్ ఛార్జీ వసూలు రూపంలో కేంద్రానికి భారీ ఆదాయం సమకూరుతోంది. 2022-23లో రూ.48,028 కోట్ల ఆదాయం కేంద్రానికి లభించింది. ఈ గణాంకాలను మరింత లోతుగా పరిశీలించి చూస్తే, దేశవ్యాప్తంగా ఈ టోల్ వసులు మధ్య సారూప్యత కనిపించడం లేదు. కేవలం ఐదు రాష్ట్రాల పరిధిలోని జాతీయ రహదారుల నుంచే భారీ ఆదాయం సమకూరినట్లు అర్థమవుతుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారుల నుంచి గడచిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,583 కోట్ల ఆదాయం సమకూరింది. రాజస్థాన్‌లోని రహదారుల నుంచి రూ.5,084 కోట్ల ఆదాయం వచ్చింది. మహారాష్ట్రలోని జాతీయ రహదారుల నుంచి టోల్ రూపంలో రూ.4,660 కోట్లు, గుజరాత్ నుంచి రూ.4,519 కోట్లు, తమిళనాడు నుంచి రూ.3,817 కోట్ల చొప్పున ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరం అనే కాదు, గడచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లోనూ జాతీయ రహదారుల టోల్ ఛార్జీల ఆదాయంలో ఈ ఐదు రాష్ట్రాల వాటానే గణనీయంగా ఉంటోంది. గుజరాత్‌లో 6,635 కిలోమీటర్లు, తమిళనాడులో 6,742 కిలోమీటర్ల పొడవునా జాతీయ రహదారులు ఉన్నాయి. జాతీయ రహదారిపై సగటున ఒక కిలోమీటర్ నుంచి వస్తున్న టోల్ ఛార్జీపరంగా చూస్తే హర్యానాలో అత్యధికంగా 79 రూపాయలు, పశ్చిమ బెంగాల్‌లో రూ.71.41, గుజరాత్‌లో రూ.68, తమిళనాడులో రూ.56.62, రాజస్థాన్‌లో రూ.49 చొప్పున ఉంది. తెలంగాణలో సగటున ఒక కిలోమీటర్ జాతీయ రహదారి నుంచి రూ.48.12 టోల్ ఛార్జీ వసూలు అవుతుంటే, ఏపిలో ఇది రూ.47.35గా ఉంది.

# నాలుగేళ్ల తర్వాత పాక్ గడ్డపై కాలుమోపిన నవాజ్ షరీఫ్


**ఇస్లామాబాద్,అక్టోబరు 21:** పాకిస్తాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నాలుగేళ్ల తర్వాత తొలిసారిగా స్వదేశీ గడ్డపై అడుగు పెట్టారు. వివిధ కేసుల్లో కోర్టు విచారణలు ఎదుర్కొంటున్న షరీఫ్ గత నాలుగేళ్లుగా లండన్‌లో



ఉంటున్నారు. తాజాగా కుటుంబ సభ్యులు, పార్టీ సీని యర్ నేతలతో లండన్ నుంచి సౌదీ అరేబియా మీదుగా చేరుకున్న షరీఫ్ అక్కడి నుంచి ప్రత్యేక చార్టెడ్ విమా నంలో పాకిస్తాన్‌కు బయల్దేరారు. ఇస్లామాబాద్ చేరు కున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యాకర్తలు స్వాగతం పలికారు. పాకిస్తాన్ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక,రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. షరీఫ్ ప్రధాన ప్రత్యర్థి, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైల్లో ఉన్నారు. మరోవైపు 2024 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నవాజ్ షరీఫ్ తిరిగి పాకిస్థాన్‌లో అడుగు పెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శిక్ష అనుభవిస్తూ మెరుగైన చికిత్స కోసం నవాజ్ షరీఫ్ లండన్‌లో ఉంట్నూ సంగతి తెలిసిందే. మరోవైపు పాక్ సైన్యంతో లోపాయికారీ రాజీ పడటం వల్లనే నవాజ్ స్వదేశానికి వచ్చినట్లు వినిపిస్తున్నాయి. కోర్టుకేసులు ఎదుర్కొంటున్న నవాజ్ కోసం న్యాయపరంగా, రాజకీయపరంగా పలు సవాళ్లు ఇక్కడ కాచుకు కూర్చున్నాయి. ఏవెన్‌ఫీల్డ్, అల్ అజీజియా అవినీతి కేసుల్లోఆయనకు ఈ నెల 24వరకు ఇస్లామాబాద్ హైకోర్టు ముందస్తు బెయిలు ఇచ్చింది. తోషాఖానీ, వాహనాల కేసులో ఆయనపై అరెస్టు వారెంటును అవినీతి నిరోధన కోర్టు అదే తేదీ వరకు రద్దుచేసింది. ఈ భరోసాలతోనే నవాజ్ అరెస్టు భయం లేకుండా పాక్‌లో తిరిగి కాలుమోపగలిగినట్లు సమాచారం.

# ఆ తల్లీకూతుళ్లు భయంకర పరిస్థితులు ఎదుర్కొన్నారు: బైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 21:** హమాస్ చెరలో బందీలుగా ఉన్న తల్లీకూతుళ్ల విడుదలపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. మానవతా కోణంలో భాగంగా తల్లీకూతుళ్లను విడుదల చేసినట్లు హమాస్ ప్రకటించిన విషయం విదితమే. తమ దేశంలో ఉన్న హమాస్ రాజకీయ కార్యాలయంలో అమెరికన్ల విడుదలపై సంప్రదింపులు జరిపిన కతార్‌కు బైడెన్ కృతజ్ఞలు తెలిపారు. ‘ ఇజ్రాయెల్‌లోని పలు



ప్రాంతాలపై హమాస్ గ్రూప్ మెరుపుదాడి చేసిన సమయంలో వారి చేతిలో బందీలుగా మారిన ఇద్దరు అమెరికన్లను రక్షించాం. వారిద్దరితో నేను మాట్లాడాను. ప్రస్తుతం వారు సురక్షితంగా ఉన్నారు. దాదాపు 14 రోజుల పాటు తల్లీకూతుళ్లు భయంకర పరిస్థితులను ఎదుర్కొన్నారు. వారి విడుదలపై నాకెంతో సంతోషంగా ఉంది. వారు మరింత కోలుకునేందుకు అమెరికా ప్రభుత్వం సహకారం అందిస్తుంది’ అని బైడెన్ ఓ ప్రకటనలో తెలియచేశారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న తన పౌరులతో సహా మిగిలిన బందీలను కూడా విడిపించేందుకు కతార్‌తో కలిసి పని చేస్తున్నట్లు బైడెన్ వెల్లడించారు. ప్రపంచంలో ఎక్కడైనా అమెరికన్లు బందీలుగా ఉంటే వారి భద్రత కంటే మరేది ముఖ్యం కాదన్నారు. అమెరికా పౌరులను వారి ఇంటికి చేర్చేంత వరకూ తమ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉంటుందని అన్నారు. షికాగోలోని ఇల్లినాయిస్‌కు చెందిన నటాలీ (17) తన అమ్మమ్మ బర్త్‌డే పార్టీని చేసుకునేందుకు గాజా సరిహద్దుకు సమీపంలోని కిబ్బుట్జ్‌కు తల్లి జుడిత్ తై రానన్ (59)తో కలిసి వెళ్లింది. అక్కడ హమాస్ జరిపిన మెరుపుదాడిలో వీరిద్దరు ఉగ్రవాదుల చేతికి చిక్కారు. 14 రోజుల పాటు బందీలుగా ఉన్న వీరిని అక్టోబరు 20న సరిహద్దు వద్ద ఇజ్రాయెల్ సైన్యానికి హమాస్ గ్రూప్ అప్పగించింది. తన భార్య, కూతురిని కలుసుకోవడంపై నటాలీ తండ్రి ఉరి రానన్ సంతోషం వ్యక్తం చేశారు.

# ‘ఆకలి సూచీ’పై ఇరానీ వ్యాఖ్యలు దురదృష్టకరం : కాంగ్రెస్ నిశిత విమర్శ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** 140 కోట్ల మంది దేశ ప్రజల్లో 3వేల మందిని పిలిచి, ఆకలేస్తుందా అని వారిని ప్రశ్నించి ఆకలి సూచీని లెక్కిస్తారంటూ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె మాటల్లో దయ లేదని, అజ్ఞా నం కనిపిస్తోందని కాంగ్రెస్ దుయ్యబట్టింది. ఈ యేడాది విడుదలైన హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం భారత్ 111వ స్థానంలో ఉందఇ. ఆకలి సూచీలో పాకిస్థాన్ కంటే వెనకబడి ఉండడాన్ని ప్రశ్నిస్తూ, స్మృతి స్పందించారు.



‘ భారతదేశ స్టోరీని ఇలాంటి సూచికలు అంచనావేయవు. ఉద్దేశపూర్వకంగా అలా జరగొచ్చు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కలను చాలామంది తోసిపుచ్చుతుంటారు. ఇండెక్స్ రూపకర్తలు, భారత్‌లోని 140 కోట్ల మంది ప్రజల్లో 3000 మందిని పిలిచి, ఆకలి వేస్తుందా? అని ప్రశ్నించి ఈ సూచీని రూపొందిస్తారు. ఆ ఇండెక్స్ ప్రకారం, భారత్ కంటే పాకిస్థాన్ మెరుగ్గా ఉంది. అని సాధ్యమా’? అని మంత్రి వ్యాఖ్యలు చేశారు.‘ ఇంతకంటే సిగ్గుచేటు ఏమీ ఉండదు. మీ మాటల్లో మీ అజ్ఞానం కనిపిస్తోంది. కొంతమందిని పిలిచి, ఆకలిగా ఉందా అని అడిగి, ఈ సూచీని సిద్ధం చేస్తారని మీరు నిజంగా భావిస్తున్నారా?’ అని కాంగ్రెస్ నేత సుప్రియా ష్రినేట్ ట్వీట్ చేశారు. ‘ మీరు భారత ప్రభుత్వంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. మీ నుంచి ఇలాంటి మాటలు వినడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల, పౌష్టికాహారలోపం వంటి నాలుగు సూచికల ఆధారంగా ఈ సూచీని రూపొందిస్తారు’ అని గట్టి కౌంటర్ ఇచ్చారు. ‘ ఆకలిని అపహాస్యం చేయొద్దు. మీరు ఎక్కడికి వెళ్లినా తగినంత ఆహారం అందుబాటులో ఉంటుంది’ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.‘ మంత్రిగారు, అహంకారానికి మరో రూపంగా ఉన్నారు’ అంటూ శివసేన నేత ప్రియాంకా చతుర్వేది మండిపడ్డారు.

# ఉప ఎన్నికల్లో సునాక్ పార్టీకి గట్టి దెబ్బ

**లండన్, అక్టోబరు 21:** ఇజ్రాయెల్-హమాస్ పోరు పురస్కరించుకొని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పశ్చిమాసియా పర్యటిస్తున్న వేళ స్వదేశంలో ఆయన పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.పాలక కన్జర్వేటివ్ పార్టీ శుక్రవారం రెండు ఉప ఉన్నికల్లో ప్రతిపక్ష లేబర్ పార్టీ చేతిలో చిత్తయింది. నిజనికి ఉపఎన్నిక జరిగిన రెండు స్థానాలూ పాలకపార్టీకి కంచుకోటలు, వాటిలో మిడ్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నియోజకవర్గం మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ విధేయురాలు, మాజీ మంత్రి నాడైన్ డోరిస్ 24,664 ఓట్ల మెజార్టీతో గెలిచిన సీటు. ఈ నియోజకవర్గంలో లేబర్ పార్టీ గెలవడం ఇదే మొదటిసారి. టామ్‌వర్త్ నియోజకవర్గంలో కన్జర్వేటివ్‌ల నుంచి 23.9 శాతం మంది ఓటరులను లేబర్ పార్టీ వైపు మొగ్గారు. 2024 పార్లమెంటు ఎన్నికలకు ముందు వెలువడిన ఉపఎన్నిల ఫలితాలు ఓటరు నాడిని ముందే పసిగడుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. పైగా వివిధ ప్రజాభిప్రాయ సేకరణలు ఇప్పటికే ప్రతిపక్షం లేబర్‌పార్టీ పై చేయిగా ఉన్నట్లు తెలుపుతున్నాయి.



# ఈజిప్టు, జోర్డాన్ దేశాల నుంచి తక్షణమే రండి తమ పౌరులకు ఇజ్రాయెల్ పిలుపు

**జెరూసలేం, అక్టోబరు 21:** ఇజ్రాయెల్ సేనలు, పాలస్తీనాలోని హమాస్ ఉగ్రవాదులకు మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ముస్లిం దేశాలైన ఈజిప్టు, జోర్డాన్‌లలోని ఇజ్రాయెల్‌లోని పౌరులపై దాడులు జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు నివేదికలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల్లోని తమ పౌరులు సాధ్యమైనంత త్వరగా ఆయా దేశాలను వదిలేసి స్వదేశానికి వచ్చేయాలని ఇజ్రాయెల్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి లెవల్-4 హెచ్చరికలను జారీ చేసింది.
అదేవిధంగా ఈజిప్టు, జోర్డాన్ దేశాలకు వెళ్లే యోచనలో ఉన్న పౌరులు కూడా తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని, ఆ రెండు దేశాలకు ప్రయాణాన్ని రద్దు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మండలి ఒక ప్రకటన విడుదల చేసింది



# కాశ్మీరీ యువతలో పెరిగిన పరిణతి

## గతేడాది 110 మంది ఉగ్రసంస్థల్లో చేరితే ఈసారి 10 మందే!

### జమ్మూ కాశ్మీర్ డిజిపి డిల్‌బాగ్‌సింగ్

**శ్రీనగర్, అక్టోబరు 21:** ఈ యేడాది కేవలం 10 మంది స్థానికులు ఉగ్రవాద సంస్థలో చేరారని జమ్మూ కాశ్మీర్ పోలీసులు శనివారం తెలిపారు. అయితే వారిలో ఆరుగురు ఇంతకుముందే పోలీసుల కాల్పుల్లో మృతి చెందారని, మరో నలుగురిని పోలీసులకు లొంగిపోవాలని లేదా చావుకు సిద్ధంగా ఉండాలని అవకాశం కల్పించామని వారు అన్నారు. జమ్ము కాశ్మీర్‌లో 1990 నుంచి పాకిస్థాన్ మద్దతుతో ఉగ్రవాద కార్యకలాపాలు చెలరేగుతున్నాయి. ఇన్ని దశాబ్దాల కాలంలో స్థానికులు ఉగ్రవాద సంస్థల్లో ఇంతతక్కువగా చేరడం ఈ యేడాదే జరిగిందని, అయితే గత యేడాడి ఉగ్రవాద గ్రూపుల్లో 110 మంది కాశ్మీరీ యువకులు చేరారని పోలీసులు తెలిపారు. వారిలో చాలా మంది భద్రతా దళాల ఎదురుకాల్పుల్లో మృతి చెందారని వారు తెలిపారు. పొరుగు దేశ జిమ్మిక్కులు, కుట్రలు కాశ్మీర్ యువత అర్థం చేసుకోవడం చాలా సంతోషకరమని, అందుకు నిదర్శనమే గతేడాది 100 మంది ఇక్కడి యువకులు ఉగ్రవాద గ్రూపుల్లో చేరితే ఈసారి కేవలం 10 మందికే పరిమితం కావడం, ఇక్కడి యువతకు పరిణతికి నిదర్శనమి జమ్మూ కాశ్మీర్ డిజిపి దిల్‌బాగ్ సింగ్ తెలిపారు. అయితే ఈ యేడాది 10 మంది యువకులు చేరినా వారిలో ఆరుగురు కాల్పుల్లో మృతి చెందారని ఆయన అన్నారు.

# రాజస్థాన్ బిజెపి రెండో జాబితా

## మళ్లీ ఝుల్రాపటన్ నుంచే వసుంధరాజే పోటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఈసారి రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా పాగా వేయాలని పట్టుదలతో ఉన్న భారతీయ జనతా పార్టీ తమ పార్టీ అభ్యర్థుల రెండో జాబితాను శనివారం విడుదల చేసింది. 83 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మాజీ ముఖ్యమంత్రి వసుం ధరారాజే మళ్లీ ఝుల్రా పటన్ నుంచి పోటీ చేయనున్నారు. అంబ ర్ నియోజకవర్గం నుంచి సతీష్‌పునియా, తారానగర్ నుంచి



రాజేంద్ర రాథోడ్, నాగపూర్ నుంచి జ్యోతి మీరాద బరిలో ఉన్నారు. అభ్యర్థుల పేర్లు ఖరారు చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి నేతలు బిఎల్ సంతోష్, వసుంధరారాజే, ప్రహ్లాద్‌జోషి, గజేంద్రసింగ్ షెకావత్, కైలాష్ చౌదరి, సతీష్ పునియా, సిపి జోషి, అరుమ్‌సింగ్, కల్దీప్ బిష్ణోయ్ రాజేంద్ర రాథోడ్, కో-ఎలక్షన్ ఇన్‌చార్జి నితిన్‌పటేల్, కో-ఇన్‌చార్జి విజయ్ రహత్కర్‌లు శుక్రవారం సమావేశమై జాబితా సిద్ధం చేశారు. కాగా, సింధియా రాజకుటుంబానికి చెందిన వసుంధరా రాజే రెండుసార్లు రాజస్థాన్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తొలిసారి 2003 నుం 2008 వరకూ, రెండోసారి 2013 నుంచి 2018 వరకూ పదవిలో ఉన్నారు. సంప్రదాయసిద్ధంగా ఝులార్‌పాటన్ నుంచి ఆమె పోటీ చేస్తున్నారు. బిజెపిలో చిరకాలంగా వసుంధరా రాజే ప్రభావం ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో ఆమె కొద్దిగా వెనుకబడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. మళ్లీ అధికారం కాంగ్రెస్‌దేనని ఆయన బలంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి సైతం ఈసారి తిరిగి అధికారంలోకి రావాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఇందుకు అను గుణంగానే 41 మందితో అభ్యర్థుల తొలి జాబి తాను ఈ నెలలోనే విడుదల చేసింది.

# దౌత్యవేత్తల తగ్గింపు వివాదంలో కెనడాకు అమెరికా, బ్రిటన్ వత్తాసు

**వాషింగ్టన్, అక్టోబరు 21:** దౌత్యవేత్త తగ్గింపుపై భారత్, కెనడా మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ.. ఈ పరిణాలపై అమెరికా, బ్రిటన్ స్పందించారు. భారత్ నిర్ణయం ఆమోద యోగ్యంగా లేదంటూ కెనడాకు మద్దతుగా ఈ దేశాలు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. భారత్ హెచ్చరికల వల్లే తమ దౌత్య సిబ్బందిని వెనక్కి తీసుకొచ్చినట్లు కెనడా చేసిన ప్రకటనతో ఇరు దేశాల మధ్య విభేదాలు మళ్లీ భగ్గుమన్నాయి. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. వియన్నా ఒప్పంద సూత్రాల ప్రకారం దౌత్య సంబంధాలపై న్యూఢిల్లీ తన బాధ్యతలను నిర్వర్తించాలని తాము ఆశిస్తున్నట్లు అగ్రరాజ్యం పేర్కొనడం గమనార్హం. అటు ఈ వ్యవహారంపై యుకె కూడా స్పందిస్తూ.. కెనడాకు మద్దతుగా వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరిం చుకుంది.‘ భారత్‌లో కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని ఢిల్లీ డిమాండ్ చేయడం.. దానికి ప్రతిస్పందనగా కెనడా తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. విభేదాల పరిష్కారానికి దౌత్యవేత్తలు విధుల్లో ఉండటం అవసరం. కెనడా తమ దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని భారత్ వారిపై ఒత్తిడి చేయొద్దని మే ఇప్పటికే ఢిల్లీని కోరాం. అంతేగాక, కెనడా దర్యాప్తునకు (నిజ్జర్ హత్య అంశంలో) భారత్ సహకరించాలని అభ్యర్థించాం. 1961 నాటి వియన్నా ఒప్పంద సూత్రాల కింద దౌత్యసంబంధాలపై తన బాధ్యతలను భారత్ సమర్థించాలి. కెనడా దౌత్య మిషన్‌లో గుర్తింపు పొందిన సభ్యులకు లభించే అధికారాలు, దౌత్యపరమైన రక్షణ వారికి కల్పించాలి’ అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. అటు బ్రిటన్ విదేశాంగ శాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. ‘ భారత్ నుంచి కెనడా తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించు కునేలా ఢిల్లీ తీసుకున్న నిర్ణయాన్ని మేం అంగీకరించలేం. దౌత్యవేత్తలకు భద్రత కల్పించే దౌత్య రక్షణను ఏకపక్షంగా ఎత్తివేయడం.. వియన్నా ఒప్పందం సూత్రాలకు అనుగుణంగా లేదు’ అని యుకె విదేశాంగ శాఖ కార్యాలయం అధికార ప్రతినిధి వెల్లడించారు. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై తొలుత అమెరికా తటస్థంగా వ్యవహరించగా..ఆ తర్వాత కెనడాకు మద్దతుగా పలుమార్లు వ్యాఖ్యలు చేసింది. కెనడా దర్యాప్తునకు భారత్ సహకరించాలని పేర్కొంది. తాజాగా దౌత్యవేత్తల తగ్గింపు వివాదంపైనా అమెరికా.. కెనడాకు మద్దతుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. భారత్‌లోని తమ



దౌత్య సిబ్బందిలో 41 మందిని, వారి కుటుంబ సభ్యుల (42)తో సహా వెనక్కి రప్పించుకున్నట్లు కెనడా శుక్రవారం ప్రకటించిన విషయం విదితమే. అయితే, దౌత్యవేత్తలకు దౌత్యపరమైన రక్షణను ఉపసంహరిస్తామంటూ భారత్ చేసిన హెచ్చరిక అంతర్జాతీయ చట్టాకు విరుద్ధమని కెనడా తమ అక్కసు వెళ్లగక్కింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. తాము నిబంధనలకు అను గుణంగానే దౌత్యసిబ్బంది సంఖ్యలో సమా నత్వా న్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నామని బారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# రోడ్డు ప్రమాదం..చిన్నారి సహా అయిదుగురు మృత్యువాత


**లక్నో, అక్టోబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో శనివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే వద్ద మారుతి వ్యాన్ అదుపు తప్పి గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి సహా అయిదుగురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు మైనర్లు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల



వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదం శనివారం తెల్లవారుజామున 1 గంటల సమయంలో జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం సమయంలో వ్యానులో 8 మంది ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో పోలీ సులు, మావోయిస్టులకు మధ్య శనివారం ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. కోయలిబెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోమ్ అటవీ ప్రాంతంలో ఉదయం 8 గంటలకు ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన డిస్ట్రిక్స్ రిజర్వ్ గార్డ్స్, నక్సల్ ఏరివేత ఆపరేషన్ చేపట్టినట్లు బస్తర్ రేంజ్ ఐజి సుంద్రరాజ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో పోలీసుల కదలికలను గుర్తించిన మావోయిస్టులు ఎదురు కాల్పులకు పాల్పడినట్లు తెలిపారు. పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు చెప్పారు.

# రాజస్థాన్‌లో ఎట్టకేలకు తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ సదర్‌పుర నుంచే సిఎం గెహ్లాట్ పోటీ

**జైపూర్, అక్టోబర్ 21:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలై రెండు వారాలు కావస్తున్నా ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేయని ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు ఇవాళ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించింది. తొలి జాబితాలో మొత్తం 33 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఈసారి కూడా సదర్‌పుర అసెంబ్లీ స్థానం నుంచే బరిలో దిగనున్నారు. అదేవిధంగా రాజస్థాన్ మాజీ ఉప



ముఖ్యమంత్రి సచిన్ పైలట్ టోంకు నియోజకవర్గం నుంచి, అసెంబ్లీ స్పీకర్ సిపి జోషి నత్ ద్వారా అసెంబ్లీ స్థానం నుంచి, యువ నాయకురాలు దివ్య మాడెర్నా ఒసియన్ స్థానం నుంచి పిసిసి అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతసారి లఛ్‌మన్‌గఢ్‌అసెంబ్లీ స్థానం నుంచి, డిస్కస్ త్రో క్రీడాకారిణి, అంతర్జాతీయ టోర్నీలో గోల్డ్ మెడలిస్ట్ కృష్ణ పూనియా సాదుల్‌పూర్ నుంచి బరిలో దిగబోతున్నారు.

# బ్యాగులో బాంబు ఉందంటూ ప్రయాణికుడి బెదిరింపు, అత్యవసరంగా దిగిన విమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** 185 మంది ప్రయాణికులతో వెళ్తోన్న ఆకాశ ఎయిర్ విమానం శనివారం అత్యవసరంగా ల్యాండ్ అయింది. బాంబు బెదిరింపు రావడంతో పుణె నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన విమానం ముంబై విమానాశ్రయంలో దిగాల్సి వచ్చింది.‘ నా బ్యాగులో బాంబు ఉంది’ అంటూ ఒక ప్రయాణికుడు బెదిరించడంతో ఢిల్లీకి బయల్దేరిన ఆకాశ ఎయిర్ విమానం ఉదయం ముంబైలో దిగింది. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పో జల్ స్క్వాడ్‌కు సిబ్బంది సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు దిగిన వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులో తీసుకొని, బ్యాగును తనిఖీ చేయగా, అనుమానాస్పదంగా ఏమీ లభ్యం కాలేదు.

# వేదపారాయణాలు, ప్రత్యేక పూజలు

## - చంద్రబాబుకు మద్దతుగా టిడిపి శ్రేణుల కార్యక్రమాలు

**అమరావతి, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి శ్రేణుల నిరసనలు 39వ రోజు కొనసాగాయి.. అద్దంకి నియోజకవర్గం సంతమాగలూరు మండలంలో ఎమ్మెల్యేగొట్టిపాటి రవికుమార్ 14వ రోజు సైకిల్ యాత్ర చేపట్టారు.



కొత్తపేటలో తెదేపా ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు కుమారుడు బండారు సంజీవ్, టిడిపి నేతలు, కార్యకర్తలు కొత్తూరు సెంటర్ హనుమాన్ ఆలయం నుంచి చింతలూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.. అనంతరం చింతలూరు వెంకటేశ్వరస్వామి ఆలయం సోపానాలను మోకాళ్లపై ఎక్కి శ్రీనివాసుడిని దర్శించుకునానరు.. అనంతపురం అర్బన్‌లోతెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. రామచంద్రపురంలో తెలుగు మహిళలు బాలా త్రిపురసుందరి సమేత అగస్త్యేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో పూజలుచేశారు.. కదిరిలో మరకత మహాలక్ష్మి అమ్మవారికి తెదేపా మహిళా నాయకుల ఆధ్వర్యంలోపూజలు చేశారు. కోనసీమ జిల్లా ఆలమూరు మండల కేంద్రంలో తెలుగు మహిళలు జనార్ధనస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు.. మహిళలు ఎక్కువ సంఖ్యలోపాల్గొని వేదపారాయణం చేసి చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని జనార్ధనస్వామిని వేడుకున్నారు.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్‌లో కనకదుర్గమ్మ వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు జరిపించటం జరిగింది.. చిలకలూరిపేట నియోజకవరనగం గణపవరంలోశ్రీపతి అనే తెలుగుదేశం కార్యకర్తల చంద్రబాబుపై ప్రత్యేక అభిమానం చాటుకుంటూ వినూత్న నిరసన చేపట్టారు.. నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి చంద్రబాబుకు మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని సంఘీభావం తెలిపారు.

# విద్య, వైద్యానికి వైఎస్సార్సీ ప్రభుత్వం పెద్ద పీట

## - ప్రైవేట్ ఆసుపత్రులకెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దు - చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అందుకే ఈ రెండు రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చినట్లు చెప్పారు. శనివారం నగరంలోని 1వ డివిజన్‌లో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. విద్య, వైద్యం అనేవి పేదలకు చేరువ అయినప్పుడే వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. విద్య, వైద్యం కోసం ఎంతో మంది ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అనంతపురం నియోజకవర్గంలో 9 అర్బన్ హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ప్రతి కేంద్రంలో ఎంబిబిఎస్ వైద్యులను, నిపుణులైన వైద్య సిబ్బందిని నియమించాలని చెప్పారు. కార్పొరేట్ స్థాయి సదుపాయాలను కల్పించామన్నారు. రోగుల కోసం వెయిటింగ్ రూం, ప్రసూతి గది, లేబొరేటరీ, ఇలా అన్ని వసతులు కల్పించి ఏకంగా 62 రకాల వైద్య పరీక్షలను



వైఎస్సార్సీ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అర్బన్ హెల్త్ సెంటర్లలోనే చేస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొస్తే చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 2014 నుంచి 2019 వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. వైఎస్.జగన్ సీఎం అయిన తర్వాత 3 లక్షలున్న వార్షిక ఆదాయ పరిమితిని రూ.5 లక్షలకు పెంచడమే కాకుండా ప్రస్తుతం 3256 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నామన్నారు. గడిచిన 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగుతోందని, ప్రతి సచివాలయం పరిధిలో వాలెంటీర్లు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే ఈ మార్పులన్నీ చేశామని తెలియజేశారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర ఉచ చేసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఉన్నారన్నారు. ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డీఎంహెచ్‌ఓ దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, నాగమోహన్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు లాలూ, ఇసాక్, శ్రీ నివాసులు, సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్పూర్తిదాయకం

## – రైల్వే పోలీసు సంస్మరణ దినం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 21 ప్రభాతవార్త** విధుల నిర్వహణలో రేయింబవళ్లు ప్రజారక్షణే పరమావధిగా, శాంతి భద్రతలను కాపాడటమే ధ్యేయంగా ప్రాణత్యాగంచేసి అసువులు బాసిన పోలీసు అమరవీరుల స్ఫూర్తితో విధులు నిర్వర్తిస్తామని దక్షిణ మధ్య రైల్వే రక్షక దళం గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ టి.మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్డు ఆర్‌పిఎఫ్ ఔట్‌పోస్టు వద్ద శనివారం పోలీసుల అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం విషాధ భరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భగా ఆర్‌పిఎఫ్ దళం సిబ్బంది స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి, రెండు నిమాషాలపాటు మౌనం పాటించి నివాలులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం 1959 అక్టోబర్ 21న, భారత్-టిబెట్ సరిహద్దుల్లోని ఆక్స్యాయ్ చిన్ ప్రాంతంలో చైనీయుల కాల్పులకు అసువులు బాసిన పది మంది భారత కేంద్ర పోలీసుల దళం సిఆర్‌పిఎఫ్ స్మృతి చిహ్నంగా ప్రతియేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పాటించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో డీజిల్ షెడ్డు సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, ఎస్ఎంఎం వెంకటేశ్వరరావు, ఏఎస్‌సి మిశ్రా, అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తిరుమలలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రగవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ రెండవసారి ఏడుకొండవాడి దర్శనార్థం శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు పద్మావతి అతిథి గృహం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. స్వాగతం పలికారు.



## భావోద్వేగానికి గురిచేసిన టిడిపి పాట


## -వీక్షించిన నాయకులు కన్నీటిపర్యంతం

**అమరావతి, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ విజయవాడ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కార్యాలయం పేరుతో కృష్ణా జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ రూపొందించిన పాట ఎంతోమందిని కన్నీరు పెట్టించింది.. ఈపాటను పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవిష్కరించారు.. సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరూ ఆ పాటను వీక్షించి ఒకింత భావోద్వేగానికి లోనై కన్నీటిం పర్యంతమయ్యారు.. పాటను రూపొందించిన గద్దె అనురాధను నారా లోకేష్ వేదికపై పిలిచి మాట్లాడగా అనురాధ ఒక్కసారిగా భావోద్వేగానికిలోనై కన్నీటి పర్యంతమయ్యారు.

# దుర్గమ్మకు శ్రీకాళహస్తి సారె

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి శనివారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామికి సారె అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కెవి సాగర్‌బాబు వారి సహచరులు ప్రత్యేక వాహనాల్లో వెళ్ళి సమర్పించారు.వారికి అక్కడి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కర్నాటి రాంబాబు,ఇఓ కెయస్ రామారావులు సాదరంగా ఆహ్వానించారు. అమ్మవారికి సారెను బహూకరించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె వి సాగర్‌బాబులకు ఆలయం తరఫున సత్కరించారు. వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున ధర్మకర్తల మండలి సభ్యులు పార్టీకి చెందిన నరసింహారాజు (నంద) వెంకటసుబ్బయ్య, ఎంపి సుబ్బరాయులు,ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, తదితరులు సారెను అందించారు. ఇక ఆలయాధికారులు ఇఓ వికె సాగర్‌బాబు, ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు. చేజర్ల హరికృష్ణ పాల్గొన్నారు.

# దుర్గమ్మకు శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక దేవస్థానం పట్టువస్త్ర సమర్పణ



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 21, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రోజురోజుకు భక్తుల సంఖ్య ఇనుమడిస్తుండడంతో అధికారులు భక్తులకు సులభరీతిలో దర్శనమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వారాంతపు శెలవులుతో పాటు దసరా శెలవువులు కూడా కలిసి రావడంతో శనివారం దుర్గమ్మ దర్శనానికి అశేష భక్తజనవాహిని తరలివచ్చింది. ఇదే రీతిలో ఆదివారం కూడా ఇంకా పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశమున్నట్లు వారికి తగిన రీతిలో దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బెజవాడ దుర్గమ్మకు చిత్తూరు జిల్లా శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి పట్టువస్త్రాలను శనివారం సమర్పించారు. దేవస్థానం ఇఓ ఎం వెంకటేష్, ఛైర్మన్ మోహన్‌రెడ్డిలు దుర్గమ్మకు సారె తీసుకుని శ్రీ దుర్గామల్లేశ ్వర స్వామివార్ల దేవస్థానానికి రాగా అక్కడ దేవస్థాన ఇఓ కెఎస్ రామారావు, ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పట్టువస్త్రాలకు వేదనాదాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి దుర్గమ్మ సన్నిధికి తోడ్కొని వెళ్ళారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దుర్గమ్మకుసారె సమర్పించారు.



# అష్టమి సందర్భంగా సందడిగా అమ్మవారి ఆలయాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త** దుర్గాష్టమి.శనివారం. సాధారణంగానే దుర్గాష్టమి రోజు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. శనివారం దుర్గాష్టమి రావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు అనుబంధ ఆలయాలు శక్తి ఆలయాలు కిట కిట లాడాయి. ముఖ్యంగా మహిళా భక్తులు విశేషంగా హాజరై అమ్మవార్లకు మొక్కులు తీర్చుకొనుటకు ఆలయాలు కిట కిట లాడాయి. అమ్మవారికి నిర్వహించే అభిషేకాల్లో మహిళ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా దేవస్థానం కనకాచలంపై వెలసిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కనకాచలంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ధర్మకర్తల మండలి ఉండటంతో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముందుగానే ఆలయాన్ని ముస్తాబు చేయించారు.ఈ ఏడాది భక్తుల సౌకర్యార్థం చక్కగా షెడ్డులను ఏర్పాటు చేసారు. అంతేకాక కొండపై వెలసిన దేవేరి దుర్గమ్మను దర్శించుకోలేని వారి కోసం కొండ దిగువ భాగాన కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మహిళా భక్తులకు మొక్కులు తీర్చుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్ల నిర్వహించారు. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటానికి సదుపాయాలు కల్పించారు. ఇక్కడ మహిళా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం దశలవారి అభివృద్ధిని చేపట్టారు. ఒక నాడు కేవలం చిన్న గుడికి పరిమితమైన కనకాచలం నేడుడు దర్శనీయ స్థానాల్లో ఒకటిగా విరాలజిల్లుతుంది. ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో దేవస్థానంతో పాటు అనుబంధ దేవాలయాలు చాలా ఉన్నాయి అన్ని చోట్ల దసరా పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థానంకు అనుబంధంగా ముత్యాలమ్మ, ఏడుగంగమ్మలు నిలుచస్థలం, కొత్తపేటలోని శీతలాంబఆలయం, జయరామారావు వీధిలోని శీతలాంబ ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఇక ఆలయంలో బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం,బొమ్మల కొలువులో ఏర్పాటు చేసిన అలంకారాలు భక్తుల్ని ఎంతో ఆకట్టుకుంటుంది.సోమవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు' దుర్గమ్మ మాల ధరించి' కనబడ్డారు. ఎర్రటి చీరల్లో వారు దర్శనమిచ్చారు.ఽభవాని మాలకు విశేష ఆదరణ వస్తుంది'.గతంలో కేవలం ఒక్క అయ్యప్ప మాలకేపరిమితమైన భక్తులు నేడు గోవిందమాల అంటూ పసుపు పచ్చ దుస్తులతో భవాని మాల అంటూ ఎర్రటి దుస్తుల్లో, సుబ్రమణ్యం స్వామి మాల అని ఆకుపచ్చ దుస్తుల్లో భక్తి భావం ఉట్టిపడేటట్లు కనబడుతున్నారు. ఆలయాలకు కొత్త కళ ఆపాదిస్తున్నారు.

**విశేష అలంకరణల్లో అమ్మవారు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో వెలసిన దేవేరి ఆలయాల్లో వెలసిన మూల విరాట్టులకు నిర్వాహకులు వివిధ రూపాల అలంకారాలు నిర్వహించారు.ఆలయంలోని బొమ్మల కొలువులో దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి మహాలక్ష్మీ దేవిగా ముత్యాలమ్మ గుడిలో లలితా దేవి,
కనక దుర్గమ్మను మహాలక్ష్మీదేవిగా తీర్చి దిద్దారు.కాగా మహాగౌరి దేవిగా ముస్తాబు చేసారు. ఆలయంలో కాళరాత్రి దేవి అలంకారం, ఆలయంలో రక్త బీక్షారిదేవి
ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయంలో వెలసిన అమ్మవారికి మహాగౌరి అలంకారం జరిపారు.వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

# శ్రీకాళహస్తిని క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతాం

## శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారులను ఆదరించటంలో ప్రోత్సహించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తి విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్‌బాషా సారథ్యంలో బిఎంఎస్ఆర్ సూపర్ 6 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసారు.ఈ టోర్నమెంట్‌ను శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రారంభించారు.ఫారూఖ్,బాలాజిల సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎంఎల్ఏ ఫ్రండ్లీ మ్యాచ్ ఆడారు.' క్రీడాకారులు, కళాకారుల, సంప్రదాయాలకు నిలయమైన పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిని క్రీడల హబ్‌గా తీర్చి దిద్దుతామని ఇక్కడ అద్భుతమైన స్టేడియంను నిర్మిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అతిధులను వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్‌బాషా స్వాగతం పలికారు. సభకు జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధి దేవనాధన్ యాదవ్ మాట్లాడుతూ తాను పలు క్రీడల పోటీలకు సంబంధించి అధ్యయనం చేసానరి అయితే తల్లిదండ్రులు, క్రీడాకారులు చదువులతో పాటు ఉద్యోగవకాశాల కోసం మాత్రమే కృషి చేస్తున్నారన్నారు.క్రీడాకారుల్లో రాష్ట్ర జాతీయ స్థాయి ఖ్యాతి కోసం పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగాల కోసం పోటీలకు స్వస్తి చెప్పాలని పిలుపు నిచ్చారు.అయితే ఇక్కడ పోటీలను తిలకించానని క్రీడాకారుల్లో గెలవాలనే కసి ఉందన్నారు.అయితే గెలుపు ఓటములు తాత్కాలికమన్నారు. నేడు ఓడిన వారు రెపు గెలవవచ్చునన్నారు. బాల్‌బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు సంబందించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ క్రీడలకు నిలయమైన శ్రీకాళహస్తి మంచి క్రీడా నిలయమని, దివ్యక్షేత్రమని, పుణ్యక్షేత్రమని ఇక్కడ అద్భుతమైన స్టేడియం నిర్మించుటకు ప్రభుత్వం నుంచి నిదులు సాధిస్తామన్నారు. ఇప్పటికే శాప్‌ను ఇక్కడస్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. టెన్నిస్ పోటీలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ నుంచి ప్రారంభమయ్యాయన్నారు.అలాంటి ఖ్యాతి గాంచిందన్నారు. ఇక్కడి పోటీల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొనటం విశేషం అన్నారు.శ్రీకాళహస్తికి ఇంటర్‌డిస్ట్రిక్ క్రికెట్ పోటీలు నిర్వహించటం క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని వివ రించారు. పోటీలు అన్నది ప్రతిభకు గీటు రాయి అన్నారు. నేడు గెలిచినంత మాత్రాన శాశ్వతం కాదని ఓడిన వారు వెనుక బడదరని గుర్తించు కోవా లన్నారు. గెలుపు ఓటములు దైవాదీనాలన్నారు. మనం ఇతర రాష్ట్రాల మీద గెలవాలనే దృక్ప ధం ఉండాలని ఎంఎల్ఏ సూచించారు.మన యువ క్రీడాకారులు మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల్లో కూడా మంచి పేరు సంపాదించారన్నారు. శ్రీకాళహస్తిలోని అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఇక్కడ స్టేడియంను ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. ఆయన సానుకూలంగా స్పందిం చారన్నారు. గతంలో కోట్లు కుమ్మరించి నిర్మించిన స్టేడియం, భవనాలు ఏ తీరులో ఉన్నాయో గమనిస్తున్నామన్నారు. శ్రీకాళ హస్తి క్రీడాకారులను ప్రోత్స హించుటకు వివిధ స్పోర్ట్స్ క్లబ్బులు ముందుకు వచ్చి వివిధ పోటీలు నిర్వహించటం అభినంద నీయం అన్నారు.



క్రికెట్ మ్యాచ్‌ను అడుతున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి


# పెనుశిల నరసింహాస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా

## రాష్ట్ర కమ్యూనిటీ బోర్డ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

**వెంకటగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన పెనుశిల లక్ష్మీనరసింహాస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ ఛైర్మన్ నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ సూచన మేరకు సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం, హిందూ ధర్మాన్ని భక్తులలో మరింతగా వ్యాపించడం కోసం, ఆలయ సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేయడం కోసం ధర్మ ప్రచారంలో భాగంగా మాసోత్సవములను వారోత్సవములను నిర్వహించాలని పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు తెలియజేయుటకు కరపత్రాలు రామ్ కుమార్ రెడ్డి, నాయకులు ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను వారి చేతి మీదుగా ఓపెన్ చేసి నాయకులకు, కార్యకర్తలకు కరపత్రాలను అందజేసారు. పెంచల కోన బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించి ఆలయ ఆదాయం కూడా పెంచినట్లు తెలిపారు. వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ జాతరను కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించి విఐపి దర్శనాలను రద్దు చేసి సామాన్య భక్తులకు సులువుగా దర్శనం కల్పించినట్లు చెప్పారు. వెంకటగిరి నియోజకవర్గంలో పెంచలకోన పోలేరమ్మ ఆలయాల ప్రసిద్ధిగాంచినట్లు తెలిపారు. ఈ ఆలయాలు రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా గుర్తింపు ఉన్నట్లు చెప్పారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకెళ్లి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాంకుమార్ రెడ్డి ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నాయకులు తెలిపారు. నాయకులు కార్యకర్తలు కూడా రాం కుమార్ రెడ్డి స్నేహపూర్వకంగా ఉంటున్నట్లు వారన్నారు. అందర్నీ కలుపుకుని పార్టీ పటిష్టతకు ఆయన ఎనలేని కృషి చేస్తున్నట్లు చెప్పారు. పెనుశిల నరసింహాస్వామి వారి దేవస్థానం వారు ధర్మ ప్రచార వారోత్సవాలను వెంకటగిరి నియోజకవర్గంలో ఎక్కడెక్కడ వారి దేవస్థానం గురించి, హింధూ ధర్మం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

# వంగ వీటి రాధాతో పరిటాల కుటుంబం భేటీ

## - వివాహ శుభాకాంక్షలు తెలిపిన పరిటాల సునీత, శ్రీరామ్



**అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** దివంగత నేత వంగవీటి మోహన్ రంగా కుమారుడు వివాహ కార్యక్రమం ఆదివారం జరగనుంది. వివాహ బంధంతో వైవాహిక జీవితంలోకి అడుగిడుతున్న వంగవీటి రాధాకృష్ణని శుక్రవారం తాడేపల్లిలోని వారి నివాసంలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పరిటాల మద్దతుదారులు, వంగవీటి రాధా మద్దతు దారులు పాల్గొన్నారు.

# టిటిడి నిర్ణయం సరైందే

## ఆర్జితసేవా టిక్కెట్ల భక్తుల ఫిర్యాదుపై హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశం

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ 19 సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆర్జితసేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు మళ్ళీ అవకాశం ఇవ్వాలని హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ శనివారం టిటిడి నిర్ణయానికి అనుకూలంగా ఆదేశాలిచ్చింది. ఆర్జితసేవ టిక్కెట్లు బుక్‌చేసుకున్న మిగిలిన భక్తులకు కల్పించిన సదుపాయాలనే ఉపయోగించుకోవాలని పిటిషనర్లను ఆదేశించింది.

కోవిడ్ 19 వ్యాప్తితతో అప్పట్లో స్వామివారి అన్ని దర్శనాలను రద్దుచేసిన విషయం తెలిసిందే. మేల్‌ఛాట్‌వస్త్రం, అభిషేకం సేవా టిక్కెట్లు కూడా ఇతర ఆర్జిత సేవలు రద్దుచేసింది. అడ్వాన్స్‌బుకింగ్ చేసుకున్న భక్తులు టిక్కెట్ సొమ్ము వెనక్కుతీసుకోవడమో, టిటిడి కల్పించే సదుపాయం వినియోగించుకునే వీలు కల్పించింది.

# 'గగన్‌యాన్' టెస్ట్ సక్సెస్

>> సౌకర్యాలు అమర్చారు. రాకెట్‌ను టెస్ట్ వెహికల్‌గాను, క్రూ మాడ్యూల్‌ను మోసుకెళ్లే విధానాన్ని క్రూ ఎస్కేప్ సిస్టంగాను, ఈ విధానం నుంచి బయటపడే క్రూమాడ్యూల్ రక్షణ పరికరంగాను పేర్కొనాల్సి ఉంది. ఉదయం 10 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి క్రూ మాడ్యూల్ పరికరంతో టెస్ట్ వెహికల్ రాకెట్ నింగికి ఎగిరింది. సుమారు 35 మీటర్ల పొడవు కలిగిన ఈ టెస్ట్ వెహికల్‌ను కొంత వినూత్నంగా రూపొందించారు. క్రూ ఎస్కేప్ సిస్టం అమర్చాల్సిన కారణంగా టెస్ట్ వెహికల్ మధ్య భాగంలో 4 మీటర్లకు పైగా వెడల్పుతో దీన్ని రూపొందించారు. 44 టన్నుల ద్రవ ఇంధనంతో కూడిన సింగిల్ మోటార్ ఇంజన్‌తో టెస్ట్ వెహికల్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే ఇందులో నుంచి క్రూ ఎస్కేప్ సిస్టం విడిపోయింది. అప్పటికి భూమి నుంచి 11.7 కిలోమీటర్ల దూరం వెళ్లింది. సెకనుకు 363 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోంది. ఇది జరిగిన 30 నిమిషాల వ్యవధిలో క్రూఎస్కేప్ సిస్టం నుంచి క్రూ మాడ్యూల్ పరికరం విడిపోయింది. ఇది 4520 కిలోల బరువు కలిగి ఉంది. ఈ క్రూ మాడ్యూల్ విడిపోయే సమయానికి భూమి నుంచి 16.7 కిలోమీటర్ల దూరం ఎగిరింది. అనంతరం కొన్ని సెకన్ల వ్యవధి లోనే అపెక్స్ కవర్ విడిపోయింది. ఇంతలోనే పారాచూట్లు విచ్చుకున్నాయి. తర్వాత ప్రయోగం జరిగిన 296 సెకన్లకు అతి ముఖ్యమైన డ్రోగ్ పారాచూట్ విచ్చుకుంది. ఆ సమయానికి భూమి నుంచి కేవలం 2.4 కిలోమీటర్ల దూరంలో క్రూ మాడ్యూల్ పరికరం ఉంది. వేగం కూడా సెకనుకు 62 మీటర్లు మాత్రమే కలిగి ఉండటం విశేషం. అదే సమయాన మెయిన్ పారాచూట్ కూడా విచ్చుకొని మరింత కిందికి దిగింది. మొత్తం సుమారు 10 నిమిషాలలోపే షార్‌కు 10 కిలోమీటర్ల దూరంలోని సముద్రంలో ఈ క్రూ మాడ్యూల్ పరికరం 10 పారాచూట్లతో సహా క్షేమంగా దిగింది. ఈ దృశ్యాలు తెరలపై కనిపించగానే శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సహా పలువురు శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందించుకొని చప్పట్లతో ఆ సెంటర్‌ను మార్మోగించారు. అనంతరం సముద్రంలో ఈ క్రూ మాడ్యూల్‌ను గుర్తించి తమిళనాడులోని పొన్నేరి ఓడరేవుకు తరలించారు.

**రెండు గంటలు ఆలస్యంగా...**

గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం శనివారం ఉదయం 8 గంటలుగా ఇస్రో నిర్ధారించింది. ఇందుకు సంబంధించి పన్నెండున్నర గంటలకు ముందే కౌంట్ డౌన్ ప్రారంభించి అన్ని కంప్యూటర్, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వంటి వ్యవస్థలను సరిచూసుకున్నారు. రాకెట్ ప్రయోగానికి ముందు వాతావరణం అనుకూలించక పోవడంతో కొంతసేపు వాయిదా వేశారు.అయితే 8.45 గంటలకు ప్రయోగం ఉంటుందని మళ్లీ ప్రకటించారు. ఆ సమయానికి కూడా రాకెట్ నింగికి ఎగరలేదు. ఉన్నట్టుండి పెద్ద శబ్దం. ఏమైందో కాసేపు అర్థం కాలేదు. అయితే కంప్యూటర్ తెరలపై మాత్రం మంట కనిపించిందని, రాకెట్‌కి ఏదో ప్రమాదం జరిగిందని భయపడ్డారు. అయితే కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మిషన్ కంట్రోల్ సెంటర్‌నుంచి నేరుగా వివరణ ఇచ్చారు. రాకెట్‌కి ఏమీ కాలేదని, భద్రంగా ఉందని, త్వరలోనే ప్రయోగిస్తా మని చెప్పారు. దీనితో మీడియా సెంటర్ ఖాళీ అయిపోయింది. తమ తమ వాహనాల్లో తిరిగి వెళ్లడానికి సిద్ధమైన సమయాన ఇస్రో ప్రతినిధులు వచ్చి మళ్లీ మీడియా సెంటర్‌కు ఆహ్వానించారు. అప్పుడు 10 గంటలకు ప్రయోగం ఉంటుందని ప్రకటించారు. మొదటి ప్రయోగ వేదిక వద్దకు వెళ్లి సాంకేతిక వ్యవస్థలను సరిచేసినట్లు కొందరి ద్వారా తెలిసింది. రెండోసారి ఈ ప్రయోగాన్ని చేపట్టినప్పుడు ఒక విభాగంలో ఇంధనం ప్రవహించలేదని సమాచారం. అయితే దీన్ని రాకెట్‌లోనే అమర్చిన ఆటోమేటిక్ లాంచ్ సిస్టం గమనించి ప్రయోగాన్ని నిలిపివేసింది. ఇంత జరిగిన తర్వాత మళ్లీ ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి అన్ని విభాగాలలోనూ శభాష్ అనిపించిన ఇస్రో టీమ్‌ను ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు పలువురు అభినందించారు.

# ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేధించాలి



శనివారం సచివాలయంలో 'ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి భూమిని కాపాడుకుందాం' అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ తదితరులు

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పర్యావరణానికి ప్రమాదంగా మారిన సింగిల్‌యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛదంగా నిషేధించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై సచివాలయంలో ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కాలుష్యనియంత్రణ మండలి బోర్డు చైర్మన్ రాజీవ్‌శర్మతో పాటు సచివాలయంలో వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం పై ఇప్పటివరకు ప్రభుత్వం పలు ఉత్తర్వులు జారీచేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్లాస్టిక్ నిషేధాన్ని సచివాలయ స్థాయిలో స్వచ్ఛందంగా పాటిం చడం ద్వారా ఆదర్శంగా నిలవాలని కార్యదర్శులకు సూచించారు.

ప్రస్తుతం వినియోగిస్తున్న ప్లాస్టిక్‌లో కేవలం తొమ్మిది శాతం మాత్రమే రీసైక్లింగ్ జరు గుతుందన్నారు. మిగిలిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాలు, చెరువులు, నదీ జలాల్లో కలుస్తూ పెనుముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లలో 17లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై పౌరులను చైతన్య పరస్తున్నా మన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో చెత్త నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేస్తున్నా మన్నారు.

సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని సచివాలయంలో స్వచ్ఛందంగా నిషే ధించి, ప్రత్యామ్యాయలను వాడడటం ద్వారా కార్యదర్శుల నుంచి, ప్రతి అధికారి, ఉదోయగులు, ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రధానంగా వాటర్ బాటిళ్లు, కవర్లు, ప్లేటు కప్పులు, గ్లాసులు, స్ట్రాలలో ప్లాస్టిక్‌వి ఎక్కువ వాడు తున్నారని, వీటి స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడాలన్నారు. కేవలం ప్రభుత్వం ఉత్తర్వుల ఇది సాధ్యం కాదని, స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతతో పాటించాలన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ రాజీవ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేం దుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యక్తిగతంగా కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఇప్పటికే జిల్లా స్థాయిలో కమిటీలు ఉన్నాయని, ప్రజా చైతన్య కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలన్నారు. ప్లాస్టిక్‌న వస్తువుల స్థానంలో వినియోగించే ప్రత్యామ్యాయ వస్తువులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సిఎస్ ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి భూమిని కాపాడుకుందాం అనే నినాదంతో రూపొం దించిన పోస్టర్‌ను సిఎస్, ప్రభుత్వ సలహాదారులు రాజీవ్‌శర్మ ఆవిష్కరించారు.

ప్రవళిక ఆత్మహత్య కేసులో సంబంధంలేని

## గిరిజన యువకుడిని ఇరికించారు

మాజీమంత్రి రవీంద్రనాయక్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని గిరిజనులకు మాజీ మంత్రి రవీంద్ర నాయక్ పిలుపునిచ్చారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసిపి తన ఉద్యోగం కోసం గిరిజన యువకుడిని అన్యాయంగా ఇరికించారన్నారు. ప్రభుత్వ అసమర్థ నిర్వాహకం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందన్నారు. ప్రవళిక తల్లిదండ్రులను ప్రగతిభవన్‌కు పిలిపించుకుని ప్రలోభపెట్టారన్నారు. లేని కట్టుకథలు అల్లి శివరాంను కేసులో అన్యాయంగా ఇరికించారు. ఆధారాలు లేవని కోర్టు చెప్పినా అరెస్టు చేయటం దుర్మార్గం. ప్రవళిక ఆత్మహత్యను ప్రేమ వ్యవహారంగా కెసిఆర్ ప్రభుత్వం చిత్రీకరించింది. ఎన్నికల్లో ఇబ్బంది అవుతోందని, తల్లిదండ్రులను ప్రగతిభవన్‌లో పిలిపించి మంత్రి కెటిఆర్ మాట్లాడారు. 12శాతం రిజర్వేషన్లు, పోడు పట్టాల పేరుతో కెసిఆర్ గిరిజనులను రెండు సార్లు మోసం చేశాడని అన్నారు. గిరిజనులపై అత్యాచారాలు నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు.

## నవంబర్ 10న జరగాల్సిన ఎంపిహెచ్‌ఎ (మహిళ) పరీక్ష వాయిదా

మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మరో పరీక్షను వాయిదా వేశారు. నవంబర్ 10న జరగాల్సి న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(ఫిమేల్) పరీక్షను వాయిదా వేశారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లోని ఎంపీహెచ్‌ఏ(ఫిమేల్) పోస్టుల కోసం నోటిఫికేషన్ నంబర్ 01-2023ను జారీ చేశారు. ఈ పరీక్షను నవంబర్ 10న నిర్వహించాలని నిర్ణయించారు. అయితే రాష్ట్రంలో నవంబర్ 3 నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటం.. నవంబర్ 30న పోలింగ్ ఉన్న నేపథ్యంలో నవంబర్ 10న నిర్వహించాలని ముందుగా నిర్ణయించిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ స్టేట్ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను తిరిగి ఎప్పుడు నిర్వహించేది తరువాత ప్రకటిస్తామని వెల్లడించారు.

## సమస్యల పరిష్కారానికి ఫార్మసీ యాక్ట్ తేవాలి

తెలంగాణ ఫార్మాసిస్ట్ అసోసియేషన్స్ జెఎసి

**హైదరాబాద్,అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఫార్మాసిస్టుల సమస్యల పరిస్కారానికి ఫార్మసీయాక్ట్ తీసుకురావాలని తెలంగాణ ఫార్మాసిస్ట్ అసోసియేషన్స్ జేఏసీ చైర్మన్ బి.సత్యనారాయణగౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు వ్యాపారస్తులు ఫార్మాసిస్టుల సర్టిఫికెట్‌లను అఫిడవిట్లు తీసుకుని మందుల దుకాణాలు పెట్టుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిఫార్మాసీ చదివిన వాళ్లను కాకుండా పదోతరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులను ఫార్మాసిస్టులుగా చేర్చుకుని వారికి సరైన వేతనాలు, ఈఎస్ఐ, ఈపిఎఫ్ సౌకర్యం కూడా చెల్లించకుండా మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫార్మాసిస్టులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు జేఏసీ ఏర్పాటైందని ఈసారి జరిగే ఫార్మాకౌన్సిల్ ఎన్నికల్లో తమ ప్యానెల్ పోటీ చేస్తుందన్నారు. తమ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి మెడికల్ షాపుల్లో పనిచేసే ఫార్మాసిస్టులకు 30వేల వేతనం, పదిలక్షల ఇన్సూరెన్స్, ఐదులక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఇచ్చేవిధంగా పోరాడుతామన్నారు. మందుల వ్యాపారంలో ఫార్మాసిస్టులు పదిశాతమైన వాటా పొందాలనేది తమ శయమన్నారు. ఈసమావేశంలో జేఏసీ ప్రతినిధులు కె.బాలరాజు, శివకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్వెస్ట్‌నెట్ గోల్డ్ కాయిన్ స్కాంలో సిఐడికి చిక్కిన నిందితుడు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పరారీలో వున్న నిందితుల అరెస్టు పర్వాన్ని సిఐడి కొనసాగిస్తూనే వుంది. ఇప్పటివరకు అనేక మంది వాంటెడ్ నేరగాళ్లకు జైళ్లకు పంపిన సిఐడి తాజాగా 2008లో వరంగల్‌లోని డోర్నకల్‌లో వెలుగుచూసిన క్వెస్ట్‌నెట్ గోల్డ్‌కాయిన్ మోసం కేసులో పరారీలో వున్న సంగిశెట్టి నాగరవికుమార్ (45) అనే నిందితుడిని శుక్రవారం నాడు సిఐడి ప్రత్యేక బృందం అధికారులు విజయవాడలోని సత్యనారాయణ పురంలో అరెస్టు చేశారు.

ఈ కేసులో ఇతను 17వ నింది తుడుగా వున్నాడు. ఈ కేసులో ఒకసారి అరెస్టయి బెయిలుపై వున్న రవికుమార్ కొన్నేళ్లుగా కోర్టుకు హాజరు కావడం లేదు. ఇదే సమయంలో ఇతనికి బదులు న్యాయవాది కూడా హాజరవడం లేదు. దీంతో ఆగ్రహించిన కోర్టు రవికుమార్‌ను అరెస్టు చేయాలని వారంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో వరంగల్ సిఐడి బృందం విజయవా డకు వెళ్లి రవికుమార్‌ను అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి నేరుగా చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించింది. కోట్ల రూపాయల గోల్‌మాల్‌కు దారితీసిన ఈ స్కాంలో అమాయకులను గోల్డ్ కాయిన్ పేరిట క్వెస్ట్‌నెట్ ఎంటర్‌ప్రైజెస్ అనే కంపెనీ నిండా ముంచింది.

## తెలంగాణలో తగ్గుతున్న క్రైం రేటు

● డిజిపి అంజనీకుమార్ వెల్లడి

● ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



గోషామహల్‌లోని పోలీసు అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సిటీకొత్వాల్ సందీప్ శాండిల్యా తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో క్రైంరేట్ క్రమంగా తగ్గుతూ వస్తోందని డిజిపి అంజనీ కు మార్ అన్నారు. ఇందుకు పోలీసుల పనితీరే కారణమని ఆయన తెలిపారు. గోషామహల్‌లోని పోలీసు అమరవీరుల స్తూపం వద్ద శనివారం డిజిపి పుష్పగుచ్ఛం వుంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వానికి ఒక చరిత్ర వుందని, ఎందరో పోలీసుల త్యాగానికి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. 1959 అక్టోబర్ 21వ తేదీన చైనా సరిహద్దులో పది మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు దేశ రక్షణ కోసం ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారని డిజిపి తెలిపారు. గడచిన ఏడాది కాలంలో దేశ వ్యాప్తంగా 189 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేశారని, వారందరికి సగర్వంగా వందనం చేస్తున్నామని ఆయన అన్నారు. పోలీ సుల విధి నిర్వహణ సవాళ్లతో కూడుకున్నదని, అనునిత్యం కష్టాలకోర్చి పనిచేయాల్సి వుంటుందని డిజిపి తెలిపారు. త్యాగధనుల నుంచే గొప్ప విజయాలు లభిస్తాయని డిజిపి వెల్లడించారు. రాష్ట్రంలో పోలీసులను గ్రే హౌండ్స్ విభాగంలో సుశిక్షతులను చేసిన దివంగత భాటియా సేవలను డిజిపి ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దా దాపు 30 ఐపిఎస్ బ్యాచ్‌లకు, అనేక మంది ఎస్ఐ బ్యాచ్‌లకు బాటియా శిక్షణ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే నేడు దేశంలోనే అత్యుత్తమ పోలీసు విభాగ ఒగా తెలంగాణ నిలిచిందని ఆయన అన్నారు. లాక్ డౌన్ సమయంలో పోలీసులు ప్రాణాలను ఫణంగా పెట్టి మరీ ఎంతో మందిని కాపాడారని డిజిపి తెలిపారు. తెలం గాణ వరకు వస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నా యని, విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో నేరాల శాతం చాలా వరకు తగ్గిందని ఆయన అన్నారు. పోలీసు సేవల విషయానికి వస్తే తెలంగాణ అనేక విషయాల్లో దేశంలోనే మొదటి స్థానంలో వుందని అంజనీ కుమార్ తెలిపారు. షీ బృందాలతో పాటు భరోసా కేంద్రాలు దేశా నికే రోల్ మాడల్‌గా నిలిచాయని ఆయన అన్నారు. చిన్నారుల భద్రతకు కూడా పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తోందని డిజిపి తెలిపారు.

నేరాల నివారణలో సిసి కెమెరాలు కీలక భూమిక వహిస్తున్నాయని, దేశంలో అత్యధిక సంఖ్యలో సిసి కెమెరాలు వున్న రాష్ట్రం తెలంగాణయేనని ఆయన వెల్లడించారు. అంతకు ముందు పోలీసు అమరవీరుల స్తూపం వద్ద పోలీసులు తుపాకులు కిందకు ఎక్కుపెట్టిన దిశలో వుంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీసుల పరేడ్ ఆకట్టుకుంది. వాస్తవానికి ఈ కార్యక్రమానికి హోం మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా రావాల్సి వున్నా ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆయన రాలేదు. డిజిపి అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యాతో పాటు హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, నిఘా విభాగం అధిపతి అ నిల్ కుమార్, అదనపు డిజిలు శివధర్ రెడ్డి, సౌమ్యా మిశ్రా, కె. శ్రీనివాస్ రెడ్డి, శాంతి భద్రతల చీఫ్ సంజయ్ జైన్, సిఐడి అదనపు డిజి మహేష్ భగవత్, నగర పోలీసు విభాగం నుంచి శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ విభాగం అదనపు పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, స్పెషల్ బ్రాంచి అద నపు పోలీసు కమిషన ర్ విశ్వప్రసాద్, జాయింట్ సిపిలు గజారావు భూపాల్, శ్రీనివాసులుతో పాటు విశ్రాంత డిజిపిలు పలువురు పాల్గొన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో పోలీసు అమరవీరులకు సంబంధించి అమరులు వారు అనే పుస్తకాన్ని డిజిపి అంజనీకుమార్ ఆవిష్కరించారు.

## అభ్యర్థుల ఎంపికలో బిజెపి సామాజిక న్యాయం పాటిస్తుంది!

పార్టీ ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో బిజెపి సామాజిక న్యాయం పాటిస్తుందని ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల అభ్యర్థులపై బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ చర్చించిందన్నారు. తెలంగాణ నుంచి 50కిపైగ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తిచేసినట్లు వివరించారు. 'సీట్ల కేటాయింపులో మహిళలు, బిసిలకు పెద్ద పీట వేశామన్నారు. మొదటి విడతలతో 20కిపైగా బిసిలకు కేటాయించామన్నారు. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి ఢిల్లీలో ఎమ్మెల్సీ కవిత ధర్నాలు చేశారని, కానీ మహిళలకు బిఆర్ఎస్ సీట్లు కేటాయించలేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ బిసిలను పట్టించుకోవడం లేదన్నారు.

## డ్రామారావు ఫేక్ ప్రచారంలో రాటుదేలిండు

తోడుదొంగల దుమ్ము దులపడం ఖాయం

ఎక్స్ వేదికపై టిపిసిసి రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్ అక్టోబరు 21,ప్రభాతవార్త :** 'బిజెపి దగ్గర శిష్యరికంతో ఈ డ్రామారావు ఫేక్ ప్రచారాల్లో రాటుదేలిండు, తెలంగాణలో కాంగ్రెస్ సునామి చూసి ఈ సన్నాసికి ఏం చేయాలో అర్థకాక ఇప్పుడు కోట్ల రూపాయలు పెట్టి ఫేక్ ప్రచారాలకు దిగిండు' అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా విమర్శలు చేశారు. నిన్న మొన్నటి దాక కర్ణాటకలో అధికారంలో ఉన్న వీళ్ళ మిత్రపార్టీ బిజెపి 40శాతం కమీషన్లతో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిండు. అలాంటి పరిస్థితుల్లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి రాష్ట్రాన్ని మళ్ళీ అభివృద్ధి వైపకు నడిపిస్తున్నది. ఇప్పుడు తెలంగాణలోనూ కాంగ్రెస్ దూసుకెళ్తుంటే ఇన్ని రోజులు నింపుకున్న జేబులను ఇప్పుడు దులుపుతున్నారు. మీరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, కోట్లు కుమ్మరించినా తెలంగాణ ప్రజలు మీ తోడు దొంగల దుమ్ము దులపడం ఖాయం ... కాంగ్రెస్ వస్తుంది... తెలంగాణ గెలుస్తుంది.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతన్న గద్దర్ కూతురు వెన్నెల, భార్య విమల తదితరులు

## కాంగ్రెస్ నుంచి కంటోన్మెంట్ టికెట్ ఆశిస్తున్నా

ఇచ్చినా.. ఇవ్వకపోయినా ఆ పార్టీ వెంటే ఉంటాం : గద్దర్ కూతురు వెన్నెల

**హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నుంచి కంటోన్మెంట్ టికెట్ అశిస్తున్నట్లు గద్దర్ కుమార్తె వెన్నెల తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తన తల్లితో కలిసి వెన్నెల మీడియాతో మాట్లాడారు. "అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ నుంచి టికెట్ అశిస్తున్నాను. కానీ టికెట్ ఇవ్వకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేస్తా. ఎన్నికల్లో పోటీ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కొన్నిరోజులుగా నాపేరు మీడియాలో వస్తుంది. రాజకీయాల్లోకి రమ్మని చాలామంది నాపై ఒత్తిడి తెస్తున్నారు. నాకు కాంగ్రెస్ అవకాశం ఇస్తే పోటీ చేస్తాను. మాలో ప్రజలకోసం కొట్లాడాలనే ఫైటింగ్ స్పిరిట్ ఉంది. కంటోన్మెంట్ సీటు ఇస్తే అక్కడి కాంగ్రెస్ నాయకులను కలుపుకుని పనిచేస్తా. మానాన్న చివరి రోజుల్లో కాంగ్రెస్‌కి సపోర్టు చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ఓడిపోయినా సరే ఎన్నికల్లో పోటీ చేస్తానని గద్దర్ ప్రకటించారు. నాన్న ఆశయాన్ని నెరవేర్చడానికే రాజకీయాల్లో రావాలని అనుకుంటున్నా..గద్దర్ జీవితాంతం సమసమాజం కోసం తపన పడ్డారు. భారత రాజ్యాంగాన్ని అమలు పరచాలని గద్దర్ కోరుకుకునేవారు. రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తామని కాంగ్రెస్ అంటుంది కాబట్టే కాంగ్రెస్‌కి మద్దతు "అని వెన్నెల ప్రకటించారు. గద్దర భార్య విమలు మాట్లాడుతూ "నా బిడ్డకి టికెట్ ఇస్తామని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు మీడియాలో వస్తుంది. నా బిడ్డకి టికెట్ ఇస్తే ఆమె తరపున ప్రచారం చేస్తా.. నా బిడ్డకి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరుతున్నా" అని గద్దర్ భార్య విమల పేర్కొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారాలకు రచనల ఆహ్వానం

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 21, ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ రచనల్ని ప్రోత్సహించడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీసంవత్సరం సాహితీ పురస్కారాలను ప్రదా నం చేస్తున్నది. 2022 సంవత్సరానికి ప్రదానంచేసే పురస్కారాల ఎంపికకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠకులు, రచయితల నుండి విశ్వ విద్యాలయం సూచనలు ఆహ్వానిస్తోంది. వివిధ ప్రక్రియల్లో 2019 జనవరి నుండి 2021 డిసెంబరు మధ్యకాలంలో తొలిసారిగా ప్రచురణ పొందిన గ్రంథాల్లో పాఠకులు ఉత్తమంగా భావించిన గ్రంథాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. రచయిత మరణించినప్పటికీ వారి రచనలు 2019 జనవరి నుండి 2021 డిసెంబరు మధ్యకాలంలో ప్రచురణ పొంది ఉంటే వాటినీ సూచించవచ్చు. వచన కవిత, పద్య కవిత, బాలసాహిత్యం, నవల, కథానికల సంపుటి, నాటకం/నాటికల సంపుటి, సాహిత్య విమర్శ, అను వాద సాహిత్యం, వచన రచన, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 10 ప్రక్రి యల్లో అన్ని ప్రక్రియలకు గానీ, కొన్నింటికి గానీ, తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చు. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణకర్త పేరు పేర్కొనాలి. రచయితలు కూడా తమ గ్రంథాలను స్వయంగా సూచించవచ్చు. అనువాదసాహిత్య విభాగానికి తప్ప మిగతా విభాగాలకు అవార్డుల కోసం అనువాదాలు, అనుసరణలు ఆమోదింపబడవు. వచన రచన అనే ప్రక్రియలో సామాజిక, ఆర్థిక, తాత్త్విక, వైజ్ఞానిక, స్వీయచరిత్ర, దేశచరిత్ర, సంస్కృతి, కళలకు సంబంధించిన గ్రంథాలూ సూచించవచ్చు. అన్ని ప్రక్రియల్లోనూ ప్రామాణికమైన మౌళిక గ్రంథాలనే సూచించాలి. కవితా సంపుటాలయితే కనీసం 60 పేజీలు, మిగతా ప్రక్రి యల్లో గ్రంథాలు 96 పేజీలకు తగ్గరాదు. బాలసాహిత్యం, నాటకం ప్రక్రియల్లో పుట పరిమితి లేదు. పాఠకులు/ రచయితలు తమ దరఖాస్తులను రిజిస్ట్రార్, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ పక్కన, హైదరాబాద్- 500004 చిరునామాకు 15-11-2023 తేదీలోగా పంపవలసి ఉంటుందని రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు.

పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేతకు

## 28లోపు విద్యార్థుల వివరాలను పంపాలి

డిఇఒలను ఆదేశించిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలోలన చదివే విద్యార్థులను వివరాలను ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను ఆదేశించారు. ఈ నెల 28లోపు విద్యార్థుల వివరాలను యూడైస్‌లో అప్‌డేట్ చేయాలని పాఠశాల విద్య డైరెక్టర్ డీఈవోలను ఆదేశించారు. 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందజేయాల్సి న ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు రెండు జతల యూనిఫామ్స్‌ను అందజేయడం కోసం యూడైస్‌లో ఈ ఏడాది 2023-24లో పాఠశాలల్లో ఎన్‌రోల్ అయిన విద్యార్థుల వివరాలను అందజేయాలని డీఈవోలను ఆదేశించారు. ఈ నెల 28 లోపుగా ఇస్తే వచ్చే ఏడాదికి సంబంధించి ఉచిత పాఠ్యపుస్తకాలు ఎన్ని ప్రింటిగ్ చేయించాలి.. అలాగే యూనిఫామ్స్‌ను ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి వాటికి సంబంధించిన ఇన్‌డెంట్‌ను ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సంబంధించిన ఇన్‌డెంట్‌ను ఇవ్వాలి కాబట్టి త్వరగా ఇవ్వాలని డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## పోలీసు శాఖలో మహిళల శకం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో మహిళా అధికారుల శకం మొదలయ్యింది. పోలీసు ఉద్యోగాల్లో ఇప్పటికే 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మ హిళలకు పెద్ద పీట వేసిన సర్కారు తాజాగా టాస్క్‌ఫోర్స్ వంటి కీలక విభాగంలో డిసిపి స్థాయి పోస్టును మహిళాధికారికి కేటాయించింది. దశాబ్దాల చరిత్ర కలిగిన సిటీ టాస్క్‌ఫోర్స్ విభాగంలో పూర్తిస్థాయిలో డిసిపిగా ఒక మహిళ బాధ్యతలు చేబట్టడం ఇదే తొలిసారి. ఇదే సమయంలో ఒక జోన్‌కు మహిళా ఇన్‌స్పెక్టర్‌ను బాస్‌గా నియ మించారు. రాష్ట్ర పోలీసు శాఖలో మహిళలు దూసుకుపోతున్నారు. ఒకప్పుడు కేవలం శాంతి భద్రతల విభాగానికే పరిమితంగా వున్న మహిళా పోలీసులు నేడు సాయుధ బలగం లో కూడా తమ హవా చాటసాగారు. సాయుధ బలగంలో పురుషులతో సమానంగా శిక్షణ పొందిన మహిళా కానిస్టేబుళ్లు ఏకంగా సిటీ పోలీసు కమిషనరేట్‌తో పాటు మరికొన్నిచోట్ల తుపాకులు ధరించి 24 గంటల పాటు గార్డ్ డ్యూటీలు చేయడం గమనార్హం. దీంతో పాటు పలు పోలీసు స్టేషన్లలో మహిళా ఇన్‌స్పెక్టర్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా పనిచేయసాగారు. ఇదే సమయంలో మహిళా భద్రత విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు), షీ బృందాలు, భరోసా కేంద్రాలలో మహిళా అధికారులే ప్రధాన భూమిక వుంటోంది. కేసుల నమోదు మొదలుకుని, విచారణ వరకు అంతా మహిళా అధికారులే అజమాయిషీ చేస్తుండం విశేషం. మహిళా పోలీసు స్టేషన్ల సంఖ్య కూడా పెరగడంతో మహిళా అధికారులు, సిబ్బందిని సర్కారు పెద్ద సంఖ్యలో కేటాయిస్తోంది. ఇక ఇదంతా ఒక ఎత్తయితే సిటీ పోలీసు విభాగంలో కీలకమైన టాస్క్‌ఫోర్స్‌కు తొలిసా రిగా మహిళా ఐపిఎస్ అధికారి నికితా పంత్‌ను డిసిపిగా నియమించారు.

### కీలక విభాగాల్లో వారికి పెరిగిన ప్రాధాన్యత

నికితా పంత్ ఇంతకు ముందు సైబరాబాద్ కమిషనరేట్‌లో మహిళా భద్రతా విభాగంలో డిసి పిగా వుండగా ఆమె శుక్రవారం రాత్రి కొత్త బాధ్యతలు చేబట్టారు. నికితా పంత్‌తో పాటు కొత్తగా ఏర్పాటైన దక్షిణ, తూర్పు మండల జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా చిట్టి బుర్రా అనే మహిళా అధికారి ఇప్పటికే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సిటీ టాస్క్‌ఫోర్స్ విభాగంలో ఒక జోన్‌కు మహిళా ఇన్‌స్పెక్టర్‌ను నియమించడం ఇదే తొలిసారిగా చెప్పాలి. 2004 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన చిట్టి బుర్రా ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ లో నిందితుల పట్టుకోవడంలో తనదైన ముద్రవేశారు. కాగా టాస్క్‌ఫోర్స్ విభాగం దక్షిణ, తూ ర్పు మండలాలకు ఇంఛార్జి డిసిపిగా గ్రూప్ వన్ అధికారిగా నియమితులై ఎస్పి స్థాయికి ఎదిగిన సునితా రెడ్డి గత ఏడాది కొన్ని నెలల పాటు పనిచేశారు. అప్పట్లో ఇ క్కడ వున్న గుమ్మి చక్రవర్తి అనే మరో అధికారిని తూర్పు మండలానికి ఇంఛార్జి డిసిపిగా నియమించ డంతో ఆయన స్థానంలో అప్పట్లో సునితా రెడ్డిని నియమించారు. ఆ తరువాత ఆమెను అక్కడి నుంచి బదిలీ చేసి బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం సునితా రెడ్డి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో లో ఒక విభాగానికి డిసిపిగా వున్నారు. అయితే సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే టాస్క్‌ఫోర్స్ విభాగానికి పూర్తిస్థాయిలో ఒక మహిళా ఐపిఎస్‌ను నియమించడం ఇదే తొలిసారిగా చెప్పాలి. సిటీ టాస్క్‌ఫోర్స్‌కు డిసిపిగా ఒక మహిళా అధికారి, కీలక జోన్ ఇన్‌స్పెక్టర్‌గా మరో మహిళా ఇన్‌స్పెక్టర్ నియమితులవడం పోలీసు శాఖలో మహిళల ప్రాధాన్యతను పెంచిందని చెప్పాలి. ఇప్పటికే నగర పోలీసు విభాగంలో ఉత్తర మండలానికి చందనా దీప్తి అనే అధికారిణి, సిసిఎస్ డిసిపిగా శిల్పవల్లి అనే అధికారి ణి వుండడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు కమి షనరేట్లకు కమిషనర్లుగా, జోన్లకు డిసిపిలుగా మహిళా అధికారులు పనిచేస్తుండడం విశేషం. ఇదే సమయ ంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు ఎస్‌హెచ్‌ఒలుగా మహిళా అధికారులే వున్నారు. భవిష్య త్తులో శాంతి భద్రతలకు సంబంధించిన మరిన్ని పోలీసు స్టేషన్ల లో మహిళా అధికారులను నియమించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

ఇద్దరి మావోయిస్టులు మృతి

ధృవీకరించిన కాంకేర్ ఎస్పీ దివ్యాంగ్ పటేల్

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. కాంకేర్ జిల్లాలోని కొయలి బెరా అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో డీఆర్‌జీ పోలీసులు పోలీసులు కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులకు పూనుకున్నారు.



మావోయిస్టులు వదిలి వెళ్లిన సామాగ్రి

మావోయిస్టుల దాడిని ప్రతిఘడించిన పోలీసులు విధిగా ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎదురుకాల్పులు కొద్దిసేపు జరిగాయి. దీంతో మావోయిస్టులు ఘటనా ప్రాంతం నుండి అటవీ ప్రాంతంలోకి జారుకున్నారు. కాల్పుల అనంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించగా ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.

మావోయిస్టులు వదిలి వెళ్ళిన సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు వదిలిన దాంట్లో ఇన్సాఫ్ రైఫిల్ లోడెడ్ గన్, ఇతర కిట్ బ్యాగులు లభ్యం అయ్యాయి. పారిపోయిన మావోయిస్టుల కోసం పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరంగా చేశారు.

# అద్భుతమైన లుక్స్‌తో మెస్మరైజ్



నేటితరం కుర్రకారు హృదయాలను గిలిగింతలు పెట్టే హీరోయిన్లలో అద్భుతమైన అందం, అభినయం కత్రినా కైఫ్ సొంతం... బాలీవుడ్ భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్ టైగర్ 3 తో ఆమె జోయా అనే పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఓవైపు అదరి పోయే యాక్షన్ సన్నివేశాల్లో నటిం చిన మెప్పించటమే కాదు. కనురెప్ప వేయకుండా వావ్ అన్పించేంత అందంతో ఆకుట్టుకునేంత ఆకర్షణీ యంగా ఆమె కన్పించనుంది.. దీనికి అక్టబర్23న ఈచిత్రం విడుదల కానున్న లేకే ప్రభు కా నామ్.. పాట ఉదాహరణగా నిలవనుంది.. ఈ పాట రిలీజ్ తర్వాత ఇంటర్నెట్ నెక్ట్స్ రేంజ్‌లో వైరల్ అవుతుందని అంటున్నారు. టైగర్3 చిత్రంలో లేకే ప్రభు కా నామ్. పాటలోకత్రినా కైఫ్ ఏకంగా ఒకట్రెండు కాదు. 7 అద్భుతమైన లుక్స్‌తో అలరించబో తున్నారు. అమె ఎంటైర్‌కెరీర్‌లో ఈ సాంగ్ వన్ ఆఫ్ ది మోస్ట్ ఫేవరేట్ సాంగ్ కానుందని అంటున్నారు. ఈసం దర్భంగా కత్రినా మాట్లాడుతూ, ఈ పాట విజువల్‌గా ప్రేక్షకులను అలా కట్టిపడేస్తుందని అన్నారు. అందుకే నా ఫేవరేట్ సాంగ్స్‌లో ఇదొకటి అన్నారు. టర్కీలోని కాప్స డోసియా ప్రాంతంలో ఈ పాటను చిత్రీక రించారని తెలిపారు. టైగర్ ఫ్రాంచైజీ నుంచి వచ్చే పాట ఎపుడూ చార్ట్‌బస్టర్‌గా నిలుస్తుందని,, అదే కోవలో లేకే ప్రభు కా నామ్ పాటను కూడ ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నానని ఆమెపేర్కొన్నారు. తాజాగా ఈపాటకు సంబంధించి టీజర్‌ను విడుదల చేశారు.. క్షణాల్లోనే అది నెట్టింట వైరల్ అయ్యింది.. సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు అలా కళ్లు అప్పగించి చూసేలా చేయనుంది. యువరాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన టైగర్3 చిత్రాన్ని మనీష్ శర్మ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా నిర్మించారు. హిందీ, తెలుగు, తమిళ, భాషల్లో నవంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'మంగళవారం'..డార్క్ రస్టిక్ థ్రిల్లర్

అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న సినిమా మంగళవారం.. పాయల్‌రాజ్‌పుత్, అజ్మల్ అమిర్ జంటగా నటించారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 17న విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ.ఎం నిర్మిస్తునాననరు. మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ ద్వారా ట్రైలర్‌నువిడుదల చేశారు. ఆన్‌లైన్‌లో ఆయన విడుదలచేయగా, ఆఫ్‌లైన్‌లో హీరో కార్తికేయ విడుదల చేశారు.. చిరంజీవి ట్వీటర్‌ద్వారా మాట్లాడుతూ, ఈసినిమా నిర్మాతలు స్వాతిరెడ్డి, సురేష్ వర్మనాకు సన్నిహితులు అన్నారు.. విలేజ్ నేపథ్యంలో రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రంట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.



కార్తికేయ మాట్లాడుతూ, ఈసినిమాను 100 శాతం అందరి కంటే ఎక్కువగా ఎంజాయ్ చేస్తున్నానని అన్నారు. అజయ్ భూపతి మాట్లాడుతూ, ఆర్‌ఎక్స్100తోపరిచయం అయ్యానని, ఆ సినిమాకు కార్తికేయ హీరో, ఆయనే ప్రొడ్యూసర్ అన్నారు. ఆసినిమాను ఆదరించినట్టే ఇపుడు ఈసినిమాను ప్రేక్షకులకు ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. టీం అందరికీ థాంక్స్ అన్నారు. స్వాతిరెడ్డి మాట్లాడుతూ, ప్రొడ్యూస్ చేయాలనేది నా డ్రీమ్ అన్నారు. ఇపుడు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆర్టిస్టులు అందరూ బాగా నటించారన్నారు. కార్యక్రమంలో నిర్మాత సురేష్ వర్మ, పాయల్ రాజ్‌పుత్, అజ్మల్ అమీర్, రవీందర్ విజయ్, నందిత శ్వేతా, చైతన్య ప్రసాదన, గేయరచయిత గణేష్, కొరియోగ్రాఫర్ భాను, నటులు గిరిధర్, ప్రభు, రామరాజు, దయ, శ్రీతేజన,లక్ష్మణ్ శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'అశోక్ గల్లా 2'లో కంసరాజు వైలెంట్ ఫస్ట్‌లుక్

'హీరో' చిత్రంతో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండోసినిమా 'గుణ 369' ఫేమ్ అర్జున్‌జంధ్యాల దర్శకత్వంలోచేస్తున్నారు. అశోక్ గల్లా 2 చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందిం చారు.. లలితాంబిక ప్రొడక్షన్ నెంబర్ 1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తునాననరు.



కె.సాగర్ సహనిర్మాత.. నల్లపనేని యామిని సమర్పిస్తునాననరు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పంద న వచ్చింది.. శనివారం మేకర్స్ ఈచిత్రంలోవిలన్‌గా నటిస్తున్న ఆదిపురుష్ ఫేమ్ దేవదత్త నాగే ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు.. ఈచిత్రంలో కంసరాజు అనే పవర్‌ఫుల్ పాత్రలో ఆయన కన్పించ బోతున్నారు.. ఫస్ట్‌లుక్‌లో కత్తిపట్టుకుని చాలా వైలెంట్‌గా కన్పిం చారు. ఈ చిత్రంలో అశోక్ గల్లాకు జోడీగా మిస్ ఇండియా 2020 మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాకు టాప్ టెక్నీషియన్లు పనిచే స్తున్నారు.. బీమ్స్ సిసి రోలియో సంగీతం అందిస్తు న్నారు. బుర్రా సాయి మాధవ్ డైలాగులు అందిస్తున్నారు.. త్వరలో నే టీజర్, టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా.. జోరుగా హుషారుగా,,

బేబి చిత్రంతోహీరోగా ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు విరాజ్ అశ్విన్... ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా,.. పూజిత పొన్నాడ హీరోయిన్. అను ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తోంది.. ఈచిత్రం టీజర్‌నుశనివారం సాయంత్రం విడుదల చేశారు. ప్రముఖ నిర్మాతలు కెఎల్



దామోదరప్రసాద్, బెక్కం వేణుగోపాల్, దర్శకుడు కృష్ణచైతన్య, సీనియర్‌పాత్రికేయుడు మూర్తి, వినాయకరావు, సురేష్ కొండేటి టీజర్‌ను విడుదల చేశారు.. దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, చిత్రం జోడీ చాలా ముచ్చటగా ఉందన్నారు.. టీజర్ ఇంప్రెసివ్‌గా ఉందన్నారు. తప్పకుండా ఈచిత్రం విజయం సాధిస్తుందని ఆశిస్తున్నానని అనాననరు. దర్శకుడు అనుప్రసాద్ మాట్లాడుతూ, నేటియువతరం నచ్చే అంశాలతోపాటు అన్ని ఎమోషన్స్ ఉంటాయన్నారు. కొత్తదనం ఆశించే ప్రతిఒక్కరికీ నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో మహిరెడ్డి పందుగుల, చైతన్యరావ్, మధునందన్,సోనూ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.




# గాయపడిన పులిని వేటాడకండి:

ఉరుములతో కూడిన గర్జనతో అధికారం, ఆగ్రహాన్ని పాలించే రాణి తిరిగి రావటంతో వేట ప్రారంభమవుతుంది.. ఎమ్మీకి నామినేట్ చేయబడిన, అభిమానుల అభిమాన వెబ్‌సిరీస్ మూడవ సీజన్ ట్రైలర్‌ను డిస్నీప్లస్‌హాట్‌స్టార్ విడుద లచేసింది. ఇది ఆర్య సరీన్ భయంకరమైన ప్రపంచాన్ని హై ఆక్టేన్ యాక్షన్ డ్రామాతోఒక మెట్టు పైకి తీసుకెళ్లింది.. కుటుంబ ధోరణులు, ప్రమాదకరమైన వ్యాపారం ,గతం నుంచి ప్రతీకారం , కొత్తశత్రువుల ప్రపంచంలో కూరుకూపోయిన ఆర్య బతుకుతుందా? ప్రముఖ చిత్ర నిర్మాత రామ్ మాద్వాని రూపొందించారు. సహదర్శకత్వం



వహించారు. అమితా మధ్వాని, రామ్ మాధ్వని, రామ్ మాధ్వాని ఫిల్మ్స్ మరియు ఎండెమోల్ షైన్ ఇండియా సహనిర్మాతలుగా వస్తున్న ఆర్య సీజన్3 నవంబర్ 3నుంచి డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా ప్రసారం కానుంది.. ఆర్య సదీన్‌గా సుస్మితాసేన్ నటించిన ఈ వెబ్‌సిరీస్‌లో ఇళా అరుణ్, సికిందర్ ఖేర్, ఇంద్రనీల్ సేన్‌గుప్తా, వికాస్ కుమార్, మాయా సరావ్, గీతాంజలి కులకర్ణి, శ్వేతా షప్రిచా, వీరేన్ వజిరానీ, తదితరులు ఉన్నారు. ఆడపులి తన పంజాలకు పదునుపెట్టింది దాడికి సిద్ధంగా ఉందని మేకర్స్ పేర్కొన్నారు. ఆర్యగా తిరిగివచ్చిన సుస్మితాసేన్ మాట్లాడుతూ,ఆర్య నా కిరీటంలో ప్రకాశవంతమైన ఆభరణం అన్నారు.. ఆమె చిత్రీకరించటం సాధికారత కల్గించే ప్రయాణం ..ఆర్య సీజన్ 3కి సంబంధించి నా ఉత్సాహాన్ని పెంచేది ఏంటంటే.. ఆమెపూర్తిగా నిస్సంకోచంగా, ఒకపుడు తనతోఆడుకున్న జీవితాన్ని శాసించటం ఆమె కొత్త శత్రువులను , కొత్త మిత్రులను ఏర్పరచుకుందన్నారు..

**వైనాట్ స్టూడియోస్, రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సగర్వంగా సమర్పిస్తున్న చిత్రం మార్టిన్ లూథర్ కింగ్, మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు. ఈసినిమాలో సంపూర్ణేష్‌బాబు , వికె నరేష్, శరణ్య ప్రదీప్ నటించారు.. వెంకటేష్ మహా స్క్రీన్‌ప్లే, డైలాగులు అందించటంతోపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాలో ఆయన ముఖ్యపాత్రలో నటించారు.. వినోద ప్రధానంత రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం అక్టోబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. శనివారం దర్శకురాలు పూజ కొల్లూరు మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**

నేను విజయవాడలో సత్యనారాయణపురంలో పెరిగిన ఒక మధ్యతరగతి జర్నలిస్టు కూతురుని,.. పదో తరగతివరకు కేంద్రీయ విద్యాలయంలో చదివాను.. ఇంటర్‌లో అందరిలా ఎంపిసి, బైపిసి తీసుకోవాలని లేదు. సైన్స్ అంటే చాలా ఇష్టం.. అలాగే ఐఎఎస్ ఇవ్వాలనే కల కూడ ఉండేది.. ఏం చేయాలని ఆలోచిస్తున్న సమయంలో యునైటెడ్ వరల్డ్ కాలేజ్ ఆఫ్ మహేంద్ర గురించి తెలిసింది.. అక్కడ సీటు వచ్చింది.. అక్కడ స్కాలర్‌షిప్ కూడ ఇచ్చారు.. నేను ఫిజిక్స్ చేశాను. ఆర్ట్స్‌లోకూడ ఒకటి ఎంపిక చేసుకోవాలి చిన్న ప్పటి నుంచి సినిమాలపై ఆసకినత ఉండేది.. ఫిల్మ్‌స్టడీస్ తీసుకున్నాను.. అక్కడ మాకు ఒకస్పానిష్ ఫిల్మ్ చూపిం చారు.. ఒక సినిమాతో ఎంతలా ప్రభావితం చేయొచ్చు అనేది ఆ సినిమా ద్వారా తెలిసింది.. అప్పటి నుంచి ఇక పూర్తిగా సినిమానే అని నిర్ణయించు కున్నాను. ఆమెరికాలో మంచి కాలేజ్‌లో స్కాలర్‌షిప్ వచినచంది. అలా అమెరికా వెళ్లి నాలుగేళ్ల ఫిల్మ్‌మేకింగ్ చదివాను.. ఇది కచ్చితంగా చెప్పాల్సిన కథ,. ఇలాం టివి వంద రీమేక్‌లైనా చేయొచ్చు... ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తుం టాయి.. అలాగే నేను కూడ ఎన్నో కథలు



## మన పట్టుదలే మనల్నిముందుకు నడిపిస్తుంది.

రాసుకున్నాను.. కానీ ఎవరికైనా కథ చెప్తే.,. ఇది ఐదేళ్ల తర్వాత చేయాల్సినసినిమా అనేవాళ్లు.. అలా నేను ఎదురుచూస్తూ కూర్చొవటం కరెక్ట్ కాదని అన్పించింది.. ఈ కథ నాకు బాగా నచ్చింది.. నేను ఎలాంటి కథచెప్పాలి అనుకున్నానోఅలాంటికథ ఇది. వెంకటేష్ మహా గారి ప్రాజెక్టులోకివెళ్లాను.. మిత్రుల ద్వారా నా గురించి తెలుసుకుని ఆసినిమా కసం నన్ను పిలిచారు.. ఆ కథ విని ఎంతగానో ప్రభావితం అయ్యాను.. ఆయన ఎంతో కష్టపడ్డారు. ఇదిలా ఉండగా, మహాగారి వద్ద పనిచేస్తున్న సమయంలోవైనాట్ వారు ఈసినిమా కోసం ఆయన్ని సంప్రదించారు..ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఆయన డైరెక్టు చేయలేనని, భాగస్వామిగా ఉంటానన్నాను. నా అంతట నేను ఆ సినిమా చేస్తానని అడిగా.. ఈ కథలో ఎంతోలోతైన భావం ఉంది.. అందుకే చేయాలని అన్పించింది..సంపూర్ణేష్‌బాబుగారి ఎంపిక మహాగారిదే.. ఈ పాత్రకు ఆయన వెయ్యిశాతం సరిపోతారు.. ఏ పరిశ్రమలోనైనా సమ్యలుం టాయి.. మన పట్టుదలే మనల్నిముందుకు నడిపిస్తుంది.. మహిళలకు అవకాశాలు కొంచెం తక్కువగానే ఉంటాయి.. సినిమాలోఎన్నోమార్పులు చేశాం.. తెలుగుకి తగ్గట్టుగా చాలా మార్పులు జరిగాయి.. ప్రజలు ఎలా బతుకుతున్నారో చూపించే ప్రయత్నంచేశాం.. ప్రజలకోసం, వారిప్రాముఖ్యతను తెలపటం కోసం తీసిన సినిమా ఇది. అన్నివర్గాల ప్రేక్షకులుమనస్ఫూర్తిగా చూసి నవ్వుకునే చిత్రమిది. ఇందులోవినోదంతోపాటు బలమైన సందేశం ఉంటుంది.. ఓటు విలువని తెలియజేసేలా ఉంటుంది.. ఓటరే కింగ్ అనేది ఈసినిమా ద్వారా చూపించబోతున్నాం. నా ప్రతిభనుచూసి మేకర్స్ అవకాశం ఇచ్చారు.. కాలేజ్ సమయంలోనేనుతీసిన చిత్రం అంతర్జాతీయ స్థాయిలోఅవార్డులు పొందాయి..

# సిఎం పెళ్లాం.. (కామన్ మ్యాన్ పెళ్లాం) షూటింగ్‌లో జాయిన్

వాకాడ అప్పారావు సమర్పణలోఆర్కే సినిమాస్ బ్యానర్‌పై బొల్లా రామకృష్ణ నిర్మాతగా రమణా రెడ్డి కథ,స్క్రీన్‌ప్లే డైలాగులు అందిస్తూ డైరెక్షన్ చేస్తున్న సినిమా సిఎం పెళ్లాం (కామన్ మ్యాన్ పెళ్లాం).. ఈ సినిమా ఈ మధ్యనే లాంఛనంగా ప్రారంభమైం ది..రెగ్యులర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈసినిమాలో సిఎంగా అజయ్, సెఐం పెళ్లాంగా ఇంద్ర జ, హోమ్‌మినిస్టర్‌గా సురేష్ కొండేటి నటిస్తున్నారు.. తాజాగా ఈసినిమా షూటింగ్‌లోసురేష్ కొండేటి జాయిన్ అయ్యారు.. హోంమంత్రి పాత్రలో నటిస్తున్న ఆయన సెట్స్‌లోకి వెళ్తున్న వీడియోలు,ఫొటోలు తాజాగా మీడియాకు విడుదల చేశారు. సీనియర్ నటుడు సుమన్, ఘర్షణ శ్రీనివాస్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. నగేష్, కోటేశ్వరరావు, భరత్, ప్రీతినిగమ్,రూపాలక్ష్మి, ప్రజ్ఞ, స్వాతి, దాసరి చలపతిరావు, బేబి హర్షిత,. సత్యనారాయణమూర్తి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.



**బతుకమ్మ** అంటేనే ఆడబిడ్డలను గౌరవించుకునేటటువంటి తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేది. ఆచార వ్యవహారాలను కనుమరుగుకాకుండాచేసేంది. ఐక్యతను పెంచేటటువంటి జీవన విధానాన్ని అలవాటుచేసేది. కుటుంబ సంబంధాలను తెలిపే జీవన విధానం నుండి వచ్చిన అచ్చ తెలుగువారి పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతి పర్యావరణానికి సంబంధించిన పండుగ. సహజసౌందర్యానికి ప్రతిక బతుకమ్మ అలంకరణ ఎంత కళాత్మకంగా ఉంటుందో అంత శ్రమతో కూడుకుని ఉన్నదే. బతుకమ్మను పేర్చడానికి పిల్లలు, పెద్దలు, ఆడమ, మగ అందరూ కష్టపడాల్సిందే పూలమీదపూలు పెట్టి వరుస మీద వరుస పెట్టి ఎత్తుయిన బతుకమ్మను తయారుచేస్తారు. ప్రతియేటా బతుకమ్మ పండుగ వస్తోందంటే చాలు ఇప్పుడు బతుకమ్మ చరిత్రను సంబంధించి ఏటేటా పదుసంఖ్యల్లో పాటలు విడుదలవుతున్నాయి. అక్కాచెల్లెలను

## సద్దుల బతుకమ్మకు నివేదించే నైవేద్యాలు

సద్దుల బతుకమ్మరోజు ఐదు రకాల సద్దులను నైవేద్యంగా పెడతారు. అందుకే ఇది 'సద్దుల బతుకమ్మ'. దద్దోజనం, చింతపండుపులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరన్నం నువ్వులన్నం, పల్లీలు, నువ్వులు, కొబ్బరి పుట్నాలు పొడిచేసి అన్నంతో కలుపుతారు. బియ్యప్పిండితోగాని సజ్జపిడితోగాని రొట్టెలుకాలుస్తారు.

వేడివేడి రొట్టెలకు పంచదార లేదా బెల్లంకలిపి దంచుతారు. ఈ పొడిని ముద్దలు చేస్తారు. వీటిని 'మలిజముద్దలు' అంటారు. మలిజముద్దలు, పొడుల సద్ది, పెరుగుసద్ది పులిహోరతో కలిపి మొత్తం ఐదు నుంచి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా ఇస్తారు.



# సంప్రదాయాల పండుగ సద్దుల బతుకమ్మ



హుషారెత్తిస్తున్నాయి. బతుకమ్మను తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలు నివేదించి సత్తుపిండి, సలివిడి, మలిద ముద్దలను ప్రసాదంగా పెట్టి ఊరి చెరువుల్లోకి సాగనంపుతారు. ఆడుతూ పాడుతూ సాగే బతుకమ్మను నీళ్లలోకి సాగనంపేముందు గౌరమ్మగా భావిస్తూ పూజచేస్తారు. గంగమ్మ చెంతకు గౌరమ్మను సాగనంపుతారు. ఈ సద్దుల బతుకమ్మ ఆటతో అలిసినవారికి శక్తి, ఆనందం ఇచ్చేందుకు రుచికే కాకుండా బలానికి కూడా ప్రాధాన్యతనిస్తారు. సద్దుల బతుకమ్మను సాగనంపడమంటే ఆడబిడ్డను అత్తారింటికి సాగనంపడమే ఉన్నంతకాలం ప్రేమతో చూసు కొన్న అమ్మాయిని/కూతురిని అత్తగారింటికి పంపించే క్రమంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, బుద్ధిమాటలు చెప్పి పంపిస్తారో 9 రోజులు బతుకమ్మ ఆడి సద్దుల బతుకమ్మనాడు అంత ప్రేమతో గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడమే సద్దుల బతుకమ్మ ఉత్సవం. సద్దుల బతుకమ్మ తెలంగాణకు ఒక 'ఐకాన్' తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ బతుకమ్మ సంబురాలు వేడుకను నిర్వహించే బాధ్యతను తీసుకుంటుంది. ఎల్.బి.స్టేడియం మహిళలతో నిండిపోతుంది. టాంక్‌బండ్ పట్టచాల నంతగా మారుతుంది. వాగులు, చెరువులు నిండిపోతాయి. గడిచినపోయిన ఎనిమిది రోజుల మాదిరిగా కాకుండా చివరి రోజయిన సద్దుల బతుకమ్మనాడు ప్రతి ఒక్కరూ పోటీపడి పూలను సేకరించి పెద్ద పెద్ద బతుకమ్మలను పేరుస్తారు. నగరాల్లో ఎంతయినా తక్కువేకానీ గ్రామాల్లోఅయితే తంగేడు. గునుగు, అల్లి, తామరలు ఎన్నో రకాల పూలు లభిస్తాయి. ఇవేకాకుండా ఈ మధ్య కాలంలో టేకుపూలతో బతుకమ్మలను పేరుస్తున్నారు. వీటితో పేర్చడంవల్ల బతుకమ్మలు బరువు తక్కువగా ఉంటాయి. చాలా పెద్దగా/ఎత్తుగా కనిపిస్తాయి. నగరాల్లోనయితే సద్దుల బతుకమ్మను పేర్చడంకోసమని వందల రూపాయలు ఖర్చుచేసి పూలుకొంటారు. సదుల బతుకమ్మను తెలుగురాష్ట్రంల్లో (ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం)నే కాకుండా విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విదేశాల్లో ఉండేవారంతా దగ్గర దగ్గరగా ఉన్నవారు ఒక్కచోటకుచేరుకుని సద్దుల బతుకమ్మను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తెలుగువారి గొప్పతనాన్ని, భారదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్నారు. ప్రభుత్వం కూడా రాష్ట్ర పండుగలుగా గుర్తించి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నాయి. ఇలాంటి ఆచార వ్యహారాలను మరిచిపోకుండా ఉండాలంటే మనముందు తరాలవారికి సంస్కృతి, సంప్రదాయాల గురించి చక్కగా అర్థమయ్యే విధంగా చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యతగానే భావించాలి. లేకుంటే చరిత్రలో కొంతకాలానికి కనుమరుగైపోతాయి. బతుకమ్మను తొమ్మిది రోజులు కూడా కలిసి ఆడతారు. కానీ చివరి రోజయినటువంటి సద్దుల బతుకమ్మ రోజు మాత్రం అందరూ కలిసి ఒకే దగ్గరకు చేరి ఊరంతా చెర్వు గట్లుకు చేరుకుని బతుకమ్మను ఆటాపాటలతో ఆడుతుంటే అక్కడ ఒక ఉత్సవ వాతావరణం కన్పిస్తుంది. ఎవరికున్నంతలోవారు ఖరీదయిన చీరలు, నగలు వేసుకొని ఆడుతుంటే చూడటానికి కళ్లుచాలవు. స్త్రీలందరూ మైమరచి పోయి ఎంతో ఉత్సాహంతో, కోలాలు వేస్తూ పాటలను పాడుతారు. ఇప్పుడు డీజేలు పెట్టి బతుకమ్మలు ఆడుతున్నారు. సద్దుల బతుకమ్మకు సంబంధించి



పాటలే ప్రాణం. సద్దులరోజు అందరి బతుకమ్మలు ఒకదగ్గరపెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. బతుకమ్మ పాటలన్నీ కూడా ప్రజల జీవనాన్ని గురించి చెప్పేవే. తరువాత నీటిలో బతుకమ్మను వేస్తూ వెళ్లిరా అమ్మా మళ్లి సంవత్సరం రా అంటూ వేస్తారు. తరువాత మహిళాలందరు ఒక్కరికి ఒక్కరు తాము బతుకమ్మతో తెచ్చిన ప్రసాదాలు పంచుకుంటారు. అవి తింటూ వారి వారి ఇంట్లోకి చేరుకుంటారు.

**- సుమశ్రీ**

నేటి దుర్గమ్మ

## శ్రీ దుర్గాదేవి అలంకారం



" విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలసద్దస్తా భిరాసేవితాం!
హస్తైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చాపం గుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే "

దసరా నవరాత్రులలో అష్టమి తిథిన దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపంగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. ఈ అవతారంలో అమ్మ దుర్గముడనే రాక్షసుడ్ని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచప్రకృతి మహాస్వరూపాల్లో దుర్గా రూపం మొదటిది. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదిస్తుంది. కోటి సూర్యప్రభలతో వెలిగొందే అమ్మను అర్చిస్తే అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. దుర్గతుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మను వేదవిధులు కీర్తిస్తారు. సకల గ్రహ బాధలు దుర్గమ్మ నామాన్ని జపిస్తే తొలగిపోతాయి. ఆరాధకులకు దుర్గదేవి అమ్మవారు శీఘ్ర అనుగ్రహకారిణి.

**అలంకారం :** అమ్మవారిని ఎరుపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం :** "ఓం దుం దుర్గాయై నమః" అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. దుర్గా, లలిత అష్టోత్తరాలు పఠించాలి.

**నివేదన :** అమ్మవారికి పులగాన్నం నివేదన చేయాలి. ఎర్రనిబట్టలు పెట్టి, ఎర్రని అక్షతలు, ఎర్రని పుష్పాలతో దుర్గాసూక్తం పారాయణం చేస్తూ అమ్మవారిని పూజించాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

## తంగేడు పూల శిఖరం

తెలంగాణ పువ్వై పూసినావమ్మ
తంగేడు పూలై తారాడవమ్మ
ముద్దబంతులై మురిసిపోవమ్మ
గునుగు పూలై గుబాళించవమ్మ
సీతజడ పూలై సిద్ధించ్చవమ్మ
కట్ల పూలై తళుకించవమ్మ!
రుద్రాక్ష పూలై రంజిల్లవ్వమ్మ
గుమ్మడి పూలతో గౌరమ్మవమ్మ !
బొడ్డెమ్మ ప్రాణమై బతుకునివ్వమ్మ
వర్ణాల పూలతో శిఖరమైనావమ్మ
పడతులు పేర్చే పసిడి బతుకమ్మ
భక్తితో స్తుతించి కొలిచెదమమ్మ !
డప్పు చప్పుళ్ళతో కదలిరావమ్మ
ఊరు వాడల్లో ఉప్పొంగిపోవమ్మ
ఆడబిడ్డలు నీతో ఆడిపాడేరమ్మ
సద్దుల బతుకమ్మవై సాగి సుఖ
సంతోషాలను చేకూర్చవమ్మ !!!

**- బోనగిరి పాండురంగ**



**ఒడిశాలో అమ్మవారిని శక్తికీ,** పోరాటతత్వానికీ చిహ్నంగా కొలుస్తారు. సాధారణంగా నవరాత్రులు, విజయదశమి కలిపి పదిరోజుల వేడుకలుంటాయి. కానీ కొన్ని చోట్ల మూలాష్టమి పేరుతో నవరాత్రులకు ఏడు రోజుల ముందే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పదిచేతులున్న అమ్మవారితోపాటు వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడి విగ్రహాలను కొలువుదీరుస్తారు. షష్టి అంటే ఆ రోజు అమ్మాయిలు చేతులకు గోరింటాకు పెడతారు. ఎవరి చేతులకు ఏ డిజైన్ పెట్టుకున్నారు. ఎంత బాగా పండింది అని చూసుకుంటారట. నూరిన గోరింటాకుకే ప్రాధాన్యమిస్తారు. దేవుడి గదిని శుభ్రం చేసి, తలుపులు, ఇల్లంతా సిందూరపు బొట్లు పెడతారు. ఏడు, ఎనిమిది, తొమ్మిది రోజులను మహాసప్తమి, దుర్గాష్టమి, మహానవమి పేరుతో నిర్వహించుకుంటారు. అష్టమినాడు అమ్మవారి ఆయుధాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. నవమినాడు అమ్మవారి విజయానికి గుర్తుగా సంబరాలు జరుపుకొంటారు. దశమినాడు ఇళ్లను

## నారీ శక్తికి చిహ్నం !

రంగుల కాగితాలు, తోరణాలతో అలంకరించి, వాహనాలు, పుస్తకాలు, సంగీత వాద్యాలకు పూజలు నిర్వహిస్తారు. తీయని పెరుగుని అమ్మవారికి సమర్పిస్తారు. పెళ్లైన ఆడవారు ఠాకూర్ బోరోన్, దేవీ భరణ్ పేరుతో కుంకుమ పూజలు చేసి, అమ్మవారిని సాగనంపుతారు. తర్వాత సిందూర్ కేళా, సిందూర్ దాన్ పేరుతో ముత్తయిదువులకు నుదుటిన, చెంపలకు కుంకుమ పూస్తారు. గాజులు స్వీట్లు పంచిపెడతారు. ఇలా చేస్తే ఇంటిల్లిపాదికీ శుభం కలగడంతోపాటు కలకాలం సౌభాగ్యం నిలుస్తుందని వారి నమ్మకమట. అంతేకాదు చుట్టుపక్కల వాళ్లతో సత్సంబంధాలు పెరపడమూ ఈ ఆటలో భాగంగా చెబుతారు. ❑

గోధుమ సంబంధిత వస్తువుల ద్వారా ఐరన్ తగినంత స్థాయిలో మనం పొందవచ్చును. తాజా ఆకుకూరలయిన తోటకూర, బచ్చలికూర, గోంగూర మొదలైన వాటిలో కూడా ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. రక్తం వృద్ధి కావడానికి ఐరన్ ఉపకరిస్తుంది. కాయగూరల్లో అంటే క్యాబేజీ, కేరట్, బీట్‌రూట్, టమాటాలలో ఐరన్ సమృద్ధిగా ఉంది. ఫలాల విషయానికి వస్తే ద్రాక్ష, యాపిల్‌లలో ఐరన్ బాగా లభిస్తుంది. తరుచూ ద్రాక్ష, యాపిల్ తీసుకుంటే రక్తహీనతతో బాధపడేవారు దాని నుండి ఉపశమనం పొందవచ్చును. రోజువారీ తీసుకునే ఆహారాలైన పాలు, గ్రుడ్లు, వెన్నల ద్వారా ప్రొటీనులను పుష్కలంగా

## రక్తం వృద్ధి కావాలంటే..



పొందవచ్చును. ఐరన్‌తో పాటు, కాపర్ కూడ హిమోగ్లోబిన్ నిర్మాణంలో పాలు పంచుకుంటుంది. కాబట్టి మన బాడీకి కావలసిన రాగిని కూడా సహజమైన ఆహారాల ద్వారా సమకూర్చు కోవాలి. మంచినీరు త్రాగేందుకు రాగిపాత్రలను వాడటం మంచిది. విటమిన్ బి అనీమియాను తగ్గించేందుకు దోహదపడు తుంది. జంతువుల నుంచి లభించే ప్రొటీన్ యుక్తమైన కిడ్నీలు, లివర్ ద్వారా బి12ను అధికంగా పొందే అవకాశముంది. బీట్‌రూట్‌ను ప్రతిరోజు క్రమం తప్పకుండా తినగలిగితే రక్తం వృద్ధి అవుతుంది. బీట్‌రూట్ తరుచూ తీసుకునే వారిలో ఐరన్‌లోపం ఉండదు. ఎర్ర రక్తకణాలు లెక్కకు మించి ఎక్కువ గా ఉత్పత్తి అవడానికి తద్వారా బాడీలోని అన్ని టిష్యూ లకు

### చెలి చిట్కా

**పాలతొరక దళసరిగా కట్టాలనుకుంటే.. చిల్లుల పళ్లెం పాల గిన్నెపై వేస్తే.. సరిపోతుంది. తోడు పెట్టడానికీ బాగుంటుంది.**



## ఉయ్యాలో, ఉయ్యాలో ..



.కోసలాధీశుడు ఉయ్యాలో - దశరథ నాముండు ఉయ్యాలో
కొండ కోనలు దాటి ఉయ్యాలో - వేటకే బోయెను ఉయ్యాలో
అడవిలో దిరిగెను ఉయ్యాలో-అటు ఇటు జూచెను ఉయ్యాలో
చెట్టు గుబురుల చాటు ఉయ్యాలో-చెరువొకటి కనిపించె ఉయ్యాలో
శబ్దమేదో వినెను ఉయ్యాలో-వరమును సంధించె ఉయ్యాలో
చెంతకు చేరగా ఉయ్యాలో - చిత్తమే కుంగెను ఉయ్యాలో
కుండలో నీళ్లను ఉయ్యాలో-కొనిపో వచ్చిన ఉయ్యాలో
బాలుని గుండెలో ఉయ్యాలో-బాణమే గుచ్చెను ఉయ్యాలో
ఎవ్వరు నువ్వనె ఉయ్యాలో-ఏడ్పుతో దశరథడు ఉయ్యాలో
శ్రవణుడు నేననె ఉయ్యాలో-చచ్చేటి బాలుడు ఉయ్యాలో
తప్పుజరిగెనంచు ఉయ్యాలో-తపియించెను రాజు ఉయ్యాలో
నా తల్లిదండ్రులు ఉయ్యాలో-దాహంతో ఉండిరి ఉయ్యాలో
ఈ నీళ్ళు గొంపోయి ఉయ్యాలో-ఇచ్చి రమ్మనెను ఉయ్యాలో
ఒకచోట జూచెను ఉయ్యాలో-ఒణికేటి దంపతుల ఉయ్యాలో
కళ్ళెన లేవాయె ఉయ్యాలో - కాళ్ళెన కదలవు ఉయ్యాలో

### చిత్తు చిత్తుల బొమ్మ

చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన..
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన
రాగిబిందె దీస్క, రమణి నీళ్లకు బోతే..
రాములోరు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
ముత్యాల బిందె దీస్క, ముదితా నీళ్లకు బోతే..
ముద్దు కృష్ణుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
వెండి బిందె దీస్క, వెలది నీళ్లకు బోతే..
వేంకటేశుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన..
పగిడి బిందె దీస్క, పడతీ నీళ్లకు బోతే..
పరమేశుడు ఎదురాయనమో , వీ వాడలోన..
బంగారు బిందె దీస్క, బామా నీళ్లకు బోతే..
బగవంతుడు ఎదురాయనమ్మో, ఈ వాడలోన
బగవంతుడు ఎదురాయనమో, ఈ వాడలోన
చిత్తు చిత్తుల బొమ్మ, శివుడి ముద్దుల గుమ్మ
బంగారు బొమ్మ దొరికెనమ్మ, ఈ వాడలోన

**- కె. లక్ష్మీ**



బహుమతులు కూడా అందిస్తున్నారు. దాండియా లేదా గర్బా అనగానే అందరి మదిలోన ముందుగా గుర్తుకొచ్చేది గుజరాత్. నవరాత్రి ఉత్సవాల్లో గుజరాతీ సంస్కృతిని ఎలా మర్చిపోగలరు. దాండియా పునాదిగా భావించే గుజరాత్‌లోని సూరత్‌లో నవరాత్రులు విభిన్నంగా జరుపుకుంటారు. సూరత్‌ను దాండి లేదా తర్బా నగరం అని కూడా అంటారు. దేశ రాజధాని ఢిల్లీలో నివసించేవారు కూడా దాండియా నైట్స్‌ని ఆస్వాదిస్తారు. అనేక ప్రదేశాల్లో నవరాత్రి వేడుకలను నిర్వహిస్తారు. ఇక్కడ గర్బా లేదా దాండియకా నైట్స్‌ను ఏర్పాటు చేస్తారు. ఢిల్లీలో నవరాత్రి ఉత్సవాలు డిపరెంట్ ఉంటాయి. దేశ ఆర్థిక రాజధాని

# సంప్రదాయ నృత్యం దాండియా

దేశవ్యాప్తంగా ఘనంగా దసరా సంబరాలు దాండియా నృత్యాలు కనువిందు చేస్తున్నాయి. నవరాత్రి సందర్భంగా భారతదేశంలోని అనేక ప్రదేశాలలో దాండియా నైట్స్ నిర్వహిస్తారు. సాంప్రదాయ నృత్యం వివిధరకాల పాటలతో డ్యాన్స్ చేస్తూ పండుగ సంబరాలను అంబరం తాకేలా చేస్తారు. మీరు కూడా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చాలా చోట్ల దాండియా నైట్స్ నిర్వహిస్తారు. ఈ నగరంలోని ఇతర ప్రదేశాల మాదిరిగానే, గర్బా, దాండియా నైట్స్‌ని నిర్వహించడానికి చాలా రోజుల ముందుగానే సన్నాహాలు చేస్తారు. లేదా దాండియా నైట్‌ని ఆస్వాదించే వారికి వేడుక తర్వాత



దాండియా రాత్రులు కూడా నిర్వహిస్తారు. ఈ నగరంలో దాండియా నైట్స్ నిర్వహించబడుతున్నాయి. డోమ్ రాన్ గర్బా కూడా ఇక్కడే జరుగుతుంది. ❑

ముంబై నగరంలో దాండియా సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. నగరంలో నవరాత్రి వేడుకల కోసం



# పిల్లలకు బాధ్యత తెలిసేలా..

**కొంతమంది అబ్బాయిలు** స్కూల్‌లో ప్రతిరోజు పుస్తకం లేదా పెన్సిల్ వంటివి ఏదో ఒకటి పోగొట్టుకొని ఇంటికొస్తాడు. కొంత మంది అమ్మయిలు తమ పని కూడా తాము చేసుకోలేరు. ఇలా పిల్లలు వారి పనులపై వారికే ఆసక్తి లేకుండా ఉంటే భవిష్యత్తులో బాధ్యత తెలియని వ్యక్తులుగా ఎదిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. బాల్యం నుంచే బాధ్యత తెలిసేలా పెంచాలంటున్నారు. పిల్లలు ఏదైనా వస్తువు కనిపించడం లేదనుకున్నారనుకోండి. వాటిని తిరిగి కొనిస్తే, వాటి విలువ, వస్తువును జాగ్రత్తగా ఉంచుకోవాలన్న బాధ్యత వారికి ఎప్పటికీ తెలీదు. పోగొట్టినా అమ్మానాన్న కొనిస్తారనే భరోసాతో ఉంటారు. కాబట్టి, ఇంట్లో హోంవర్క్ చేసిన తర్వాత తమ పుస్తకాలు, రబ్బరు, పెన్సిల్ వంటివి సర్దుకునేలా చూడండి. అవసరమైతే హెచ్చరించాలి. పోగొట్టుకుంటే పదే పదే కొనివ్వనని చెప్పాలి. అప్పుడే వారికి బాధ్యత అలవడుతుంది. స్కూల్ నుంచి వచ్చేటప్పుడూ బ్యాగులో అన్నీ ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవడం అలవాటు చేసుకుంటారు.

**భాగస్వామ్యం..** పచారీ సామాన్లు కొనడానికి వెళ్లినప్పుడు పిల్లలనూ తీసుకెళ్లాలి. కావాల్సిన సామాన్ల వివరాలను కాగితంపై రాసే పని వారికప్పజెప్పాలి. దుకాణానికి వెళ్లాక పట్టికలో ఉన్న సామాన్లన్నీ కొంటున్నామో లేదో చెక్ చేసే పని వారికే ఇవ్వాలి. బిల్ కట్టిన తర్వాత బ్యాగులో అవన్నీ ఉన్నాయా లేదా చూడమనాలి. ఇవన్నీ వారికి బాధ్యత నేర్పుతాయి. మన సామాన్లు అనే భావన వారిలో మరింత బాధ్యతగా చూసుకోవాలనే ఆలోచనను కలిగి స్తుంది. ఈ అలవాట్లు వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగేలా చేస్తుంది.

**చదువు సహా..** కందిపోతారనో, అలసిపోతారనో ఆలోచించక ఇంట్లోనూ కొన్ని పనులను అప్పగించాలి. మంచినీటి సీసాలు నింపడం, మొక్కలకు నీళ్లు పోయడం, అందరూ భోజనానికి కూర్చున్నప్పుడు ప్లేట్లు, మంచినీళ్ల గ్లాసులు సర్ధమనడం వంటి చిన్నచిన్న పనులు అలవాటు చేయాలి. వారి దుస్తులను వాళ్లనే అలమరల్లో సర్దుకోమనడం, బొమ్మలను దాయడం, వారానికొకసారి వారి గదిని వారే శుభ్రపరచాలని చెప్పడం వంటివీ బాధ్యతలను నేర్పిస్తాయి. క్రమేపీ వారి పనులను వారే చేసుకోవడం మొదలుపెడ తారు. మొదట బద్ధకించినప్పుడు మనమై వారికి సాయం చేస్తే చాలు. నెమ్మదిగా నేర్చుకుంటారు. ❑







# ప్రపంచకప్‌లో శ్రీలంక బోణీ

## నెదర్లాండ్స్‌పై 5వికెట్ల తేడాతో విజయం

**లక్నో:** వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక బోణీకొట్టింది. లక్నోవేదికగా శనివారం నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. 263 పరుగుల లక్ష్యాన్ని కేవలం 5వికెట్లు కోల్పోయి 48.2 ఓవర్లలో ఛేదించింది. సమర విక్రమ ( 107 బంతుల్లో 91) పరుగులతో కీలక ఇన్నింగ్ ఆడాడు. ఓపెనర్ నిశాంక (54) ఆఫ్‌సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఆసలంక (44), డిసిల్వా (30) పరుగులు చేశారు. నెదర్లాండ్ బౌలర్లలో అర్యన్‌దత్ 3వికెట్లు పడగొట్టగా ..పాల్, అకెరన్ తలోవవికెట్ తీశారు. లక్ష్య ఛేధనలో దిగిన శ్రీలంక ప్రారంభ దశలో సతమతమైంది. పదిఓవర్లలోనే రెండువికెట్ల సమర్పించుకుంది. ఓపెనర్ పెరీరా (5), తొలిడౌన్‌లో వచ్చిన కుశాల్ మెండిస్ (11) స్వల్ప స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. దీంతో ఒక్కసారిగా లంకేయుల్లో ఆందోళణ మొదలైంది. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సమరవిక్రమ వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాది ఆసలంకతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. చివర్లో డిసిల్వా కూడా బాధ్యతాయుతంగా ఆడటంతో శ్రీలంక సులువుగానే విజయం సాధించింది.

అంతకుముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 49.4ఓవర్లలో 262 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో నెదర్లాండ్స్‌ను 91/6కు కట్టడి చేసిన శ్రీలంక బౌలర్లు తర్వాత పట్టువిడిచి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఆరువికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన నెదర్లాండ్స్ జట్టును ..సిబ్రాండ్ ఎంగెల్‌బ్రేచ్ట్ (70) వాన్‌బీక్ (59) అద్భుత పోరాటంతో మంచి స్కోర్ సాధించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో వీరిద్దరు తప్పా మిగతా ఆటగాళ్లు పెద్దస్కోర్ చేయలేకపోయారు. కాగా శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక 4, కాసున్ రజిత్ 4, మహీశ్ తీక్షణ ఒక వికెట్ పడగొట్టారు.

# దక్షిణాఫ్రికా చేతిలో ఇంగ్లాండ్ చిత్తు

## లక్ష్య ఛేదనలో 170 పరుగులకే ఆలౌట్




**ముంబై:** వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ముంబయి వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టును 170పరుగులకే ఆలౌట్ చేసి 229 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ముచ్చటగా మూడోసారి విజయాన్ని తనఖాతాలో వేసుకుంది. 400పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. సఫారీలకు ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. 22ఓవర్లు ఆడిన ఇంగ్లాండ్ జట్టు 170 పరుగులకే ఆలౌటైంది. టాప్ అర్డర్, మిడిలార్డర్ పూర్తిగా విఫలమైనా టెయిలెండర్లు అట్కిన్సన్ (35), మార్క్ వుడ్ (43) మెరుపులు మెరిపించడంతో ఆమాత్రం స్కోరైనా చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ 3వికెట్లు పడగొట్టగా ..నింగిడి, జాన్సేన్ తలో రెండు వికెట్లు, రబాడా ,కేశవ్ మహారాజ్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన సఫారీ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 7వవికెట్ల నష్టానికి 399 పరుగులు చేసింది. క్లాసేన్ (109) శతకంతో చెలరేగాడు. హెన్రిక్స్ (85) హాఫ్‌సెంచరీ సాధించారు. జాన్సేన్ (42 బంతుల్లో 75పరుగులు )మెరుపు ఇన్నింగ్ ఆడాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో టాప్లే 3వికెట్లు పడగొట్టగా ..అదిల్ రషీద్ ..అట్కిన్‌సన్ చెరో రెండువికెట్లు పడగొట్టారు.




# కివీస్‌తో మ్యాచ్‌కు హార్దిక్ పాండ్య దూరం





**ఢిల్లీ:** భారత ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. గురువారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్తిక్‌కు గాయమైంది. పునేలో స్కానింగ్ తీయించుకున్న హర్థిక్ గాయం నుంచి కోలుకోవడానికి బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ)కు వెళ్లారు.

ఆదివారం ధర్మశాలలో కివీస్‌తో భారత జట్టు తపడనున్న నేపథ్యంలో ధర్మశాలకు వచ్చిన భారతటీంలో పాండ్యా రాలేదు. ఈనెల 29న ఇంగ్లాడ్‌తో జరిగే మ్యాచ్‌కు హార్థిక్ నేరుగా లఖ్‌నౌ చేరుకుంటాడు. కాగా కివీస్ మ్యాచ్‌కు కేఎల్‌రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.


# వాణిజ్యం

## కోటాక్ మహీంద్రా లాభం రూ.13,507.40 కోట్లు




**ముంబై, అక్టోబరు 21:** ప్రస్తుతం దేశంలోని కార్పొరేట్ కంపెనీలు తమ సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో అనేక బ్యాంకింగ్ సంస్థలు మెరుగైన పని తీరును కనబరుస్తున్నాయి. తాజాగా రెండవ త్రైమాసికంలో కోటాక్ మహీంద్రా బ్యాంకు రూ.13,507.40 కోట్ల వ్యాపార ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.12,868.93 కోట్ల కంటే 36 శాతం అధికం. అలాగే పన్నుల తర్వాత నికర లాభం కూడా 24 శాతం పెరిగి రూ.3,191 కోట్లకు చేరుకుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ మార్జిన్ 5.22 శాతంగా ఉంది. అలాగే నికర వడ్డీ ఆదాయం యేడాదికి 23.5 శాతం పెరిగి రూ.6,297 కోట్లకు చేరుకుంది. ఇక స్థూల నిరర్ధక ఆస్తుల నిష్పత్తి సెప్టెంబర్ చివరి నాటికి 1.72 శాతంగా నమోదైంది. త్రైమాసికంలో వార్షిక ఆస్తులపై రాబడి 2.68 శాతంగా ఉంది. ఇది యేడాది క్రితం 2.61 శాతంగా ఉంది. ఈ త్రైమాసికంలో ఈక్విటీపై రాబడి 14.99శాతంగా నమోదైంది. అలాగే సెప్టెంబర్ చివరి నాటికి గ్రూప్ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.4.98 లక్షల కోట్లుగా ఉంది. అలాగే సెప్టెంబర్ చివరి నాటికి కరెంట్ ఖాతా పొదుపు ఖాతా నిష్పత్తి 48.3శాతంగా ఉంది. త్రైమాసికంలో సగటు కరెంట్ డిపాజిట్లు రూ.58,351 కోట్లకు పెరిగాయి. సెప్టెంబరు 30 నాటికి కోటాక్ మహీంద్రా బ్యాంకు సగటు పొదుపు డిపాజిట్లు రూ.1.22 లక్షల కోట్లుగా ఉన్నాయి. సగటు టర్మ్‌డిపాజిట్ యేడాదికి 47శాతం పెరిగి రూ.1.39లక్షల కోట్లకు చేరుకుంది. ఫలితాలు అంచనాలకు అనుగుణంగా ఉన్నాయి. స్టాక్‌బాక్స్ బ్రోకరేజ్‌లోని విశ్లేషకులు కోటాక్ మహీంద్రా బ్యాంకు లాభం 24.2 శాతం పెరిగి రూ.3,205 కోట్లకు చేరుకుంటుందని, ఎన్‌ఐఐలో 24.7శాతంపెరిగి రూ.6,358 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

## రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని అతిక్రమిస్తే కఠిన చర్యలు!




**ముంబై, అక్టోబరు 21:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేసింది. రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని అతిక్రమించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. సమస్య తీవ్రతను బట్టి లేఆఫ్స్ ప్రకటిస్తామని చెప్పినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. అమెజాన్ ఇటీవల సంస్థలో రిటర్న్ టూ ఆఫీస్ పాలసీని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగులు వారానికి మూడు సార్లు ఆఫీస్ రావాల్సిందేనని పట్టుబట్టింది. అయితే సుదీర్ఘ కాలంలో ఇంటి వద్ద నుంచే పనిచేసిన సిబ్బంది ఆఫీస్‌కు వచ్చేందుకు ఒప్పుకోవడం లేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన యాజమాన్యం, వారానికి మూడు రోజులు కూడా ఆఫీస్‌కి రాకపోతే ఎలా అని ప్రశ్నించింది. పైగా ఆఫీస్‌కి వచ్చేందుకు ఇష్టపడని ఉద్యోగుల్ని తొలగించే వెసులుబాటును మేనేజర్లకు కల్పించింది. తొలగింపులపై ఇంటర్నల్‌గా వర్క్ ఫోర్స్‌కి సమాచారం అందించే పోర్టల్ నోటీసుల్లో పేర్కొన్నట్లు పలు నివేదికలు హైలెట్ చేశాయి. ఆ నోటీసుల్లో రిటర్న్ టూ ఆఫీస్, ఆఫీస్ అవసరాలకు అనుగుణంగా లేని ఉద్యోగులతో మూడు దశల్లో వ్యవహరించాల్సిన తీరును పొందుపరిచింది. మొదటి దశలో మేనేజర్లు వారానికి మూడు సార్లు ఆఫీస్‌కు వచ్చే అవసరాన్ని పాటించని ఉద్యోగులతో వ్యక్తిగతంగా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలి. మొదటి దశలో సిబ్బంది ఎదుర్కొంటున్న పరిస్థితుల్ని బట్టి ఒకటి నుంచి 2 వారాల పాటు ఆఫీస్‌కి వచ్చేలా చూడాలి. అప్పటికి నిరాకరిస్తే, మేనేజర్ మరో సమావేశాన్ని నిర్వహించాలి. ఆపై సదరు వాళ్లనే వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ రోజులు తిరిగి ఆఫీస్‌కి వచ్చేలా ప్లాన్ చేయడంతప్పనిసరి. రెండోదశలో సరైన కారణంగా లేకుండా వర్క్ ఫ్రం హోమ్ నుంచి విధులు నిర్వహిస్తూ వర్క్ కొనసాగడం క్రమశిక్షణా చర్యలకు దారి తీస్తుందని వార్నింగ్ ఇవ్వాలి. చివరిగా కొత్త మార్గదర్శకాల ప్రకారంఉద్యోగికి రాతపూర్వక హెచ్చరిక లేదా ఫైర్ చేస్తూ హెచ్‌ఆర్ విభాగానికి తోడ్పాటునందించేలా చూడాలని మేనేజర్లకు సూచించింది.

## 47% పెరిగిన ఎస్ బ్యాంకు లాభం




**ముంబై, అక్టోబరు 21:** ఎస్ బ్యాంకు లిమిటెడ్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం యేడాది ప్రాతిపదికన 47.4శాతం పెరిగి రూ.225 కోట్లకు చేరుకుందని శనివారం పేర్కొంది. కేటాయింపులు తగ్గడం, ఇతర ఆదాయాలు పెరగడం ద్వారా రెండో త్రైమాసికంలో లాభం పెరిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం యేడాదికి 25 శాతం పెరిగి రూ.7,921 కోట్లకు చేరుకుంది. సమీక్షకాలంలో కేటాయింపులు రూ.500 కోట్లు కాగా, యేడాది క్రితం ఇది రూ.583 కోట్లుగా ఉందఇ. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 3శాతం తగ్గి రూ.1,925 కోట్లకు చేరుకుంది. అలాగే వడ్డీయేతర ఆదాయం 38శాతం పెరిగి రూ.1,209 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో నిర్వహణ ఖర్చులు రూ.2,334 కోట్లకు పెరిగాయి. ఆస్తి నాణ్యత మెరుగుపడింది. సెప్టెంబర్ 30నాటికి బ్యాంకు స్థూల నిరర్ధకఆస్తుల నిష్పత్తి 2.0శాతంగా ఉంది.

## 'బిఒబి' 60 మంది ఉద్యోగుల సస్పెన్షన్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశీయ ప్రభుత్వ యాజమాన్యంలో అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటిగా బ్యాంకు ఆఫ్ బరోడా కొనసాగుతోంది. తాజాగా ఈ సంస్థలో డబ్బుల గోల్ మాల్ వ్యవహారం బయటకు రావడంతో రిజర్వ్ బ్యాంకు రంగంలోకి దిగిన విషయం విదితమే. తాజాగా బిఒబి వర్ల్డ్ యాప్ అక్రమాల వ్యవహారంలో బ్యాంకు ఆఫ్ బరోడా 60 మందికిపైగా ఉద్యోగులను సస్పెండ్ చేసింది. సెస్పెండ్ అయిన వారిలో 11 మంది అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ఉన్నారు. బిఒబి వరల్డ్ యాప్ కేసు సంచలనంగా మారిన వేళ షేర్లు బుధవారం దాదాపు ఒక శాతం క్షీణతతో రూ.205.35 వద్ద ట్రేడవుతున్నాయి. దీనికి ముందు రిజర్వ్ బ్యాంకు ఇండియా బ్యాంకు ఆఫ్ బరోడాను బిఒబి వరల్డ్ యాప్ ద్వారా కొత్త కస్టమర్‌లను ఆన్‌బోర్డ్ చేయడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై బ్యాంకు ఆఫ్ బరోడా ఉద్యోగి మాట్లాడుతూ, ఎజిఎం స్థాయి అధికారులు సాధారణంగా ఏరియా మేనే జర్లు, జోనల్ హెడ్‌ల పదవులను కలిగి ఉన్న స్కేల్ 5 అధికారులని తెలిపారు. 25కిపైగా శాఖల అధిపతుల పనిపై ఆయన నిఘా ఉంచినట్లు వెల్లడించారు. అంతర్గత ఆడిట్ ఆధారంగా తాజా చర్యలు వచ్చాయని ఆయన అన్నారు. కస్టమర్ల సమ్మతి లేకుండా వారి అకౌంట్ వివరాలు ఫీడ్ చేసి కొందరు ఉద్యోగులు బిఒబి వరల్డ్ అప్లికేషన్‌ను రిజిస్టర్ చేసి డీరిజిస్టర్ చేశారు. దీంతో కొందరు ఖాతా దారులకు ఆర్థిక నష్టం వాటి ల్లిందని తేలింది. సస్పెండ్ అయిన వారిలో ఎక్కువ మంది గుజరాత్ వడోదల ప్రాంతానికి చెందిన వారేనని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి త్వరలోనే లక్నో, భోపాల్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో చర్యలు ఉండే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో తప్పుచేసినట్లు గుర్తించిన ఉద్యోగులను పూర్తిగా తొలగించడం లేదా ఇతర శిక్షలు వేయొచ్చని తెలుస్తోంది. అలాగే నిర్దోషి అని తేలితే సస్పెన్షన్ కాలంలో నిలిపివేసిన జీతం తిరిగి చెల్లిస్తారని ఒక ఉద్యోగి వెల్లడించారు.




## అధిక ఉత్పత్తి దిశగా సిమెంట్ సంస్థల ప్రణాళికలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశవ్యాప్తంగా సిమెంట్ తయారీ కంపెనీలు రాబోయే సంవత్సరాల్లో 200 మిలియన్ టన్నులకుపైగా సామర్థ్యాన్ని పెంచుకోవాలని భావిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తిని అందించడానికి ఖర్చు తగ్గింపు చర్యలను కూడా ముమ్మరం చేశాయి. దేశీయ దిగ్గజసిమెంట్ తయారీ కంపెనీలు శ్రీసిమెంట్, అదానీ, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ వంటి కంపెనీలు ముడిసరుకును ఎక్కువగా సమకూర్చుకుని తక్కువ ఇంధన వినియోగంతో సరఫరా గొలుసులను మెరుగుపరుచుకుంటున్నాయి. దాదాపు అన్ని కంపెనీలు కూడా రాబోయే సంవత్సరాలకు సంబంధించి నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించాయి. దాల్మియా సిమెంట్ సంవత్సరానికి 43.7 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని 2031 నాటికి 110-130 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లాలని చూస్తోంది. అదానీ సిమెంట్ కూడా తన సామర్థ్యాన్ని 140 మిలియన్ టన్నులకు రెట్టింపు చేయాలని చూస్తున్నట్లు గతంలో కంపెనీ అధికారి తెలిపారు. అంబుజా సిమెంట్, ఎసిసిలు తమ గిడ్డంగుల స్థలాన్ని తగ్గించాయి. 20శాతం గిడ్డంగులను ఆప్టిమైజ్ చేయడంతో ఖర్చులు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంధన ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల వేస్ట్ హీట్ రికవరీ సిస్టమ్ ద్వారా ప్రత్యామ్నాయ ఇంధనాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం వంటివి కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఖర్చులను కూడా చాలా వరకు తగ్గిస్తాయి.

## ఇపిఎఫ్‌ఒ కొత్త సభ్యులు 16.99 లక్షల మంది

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్‌ఒ) నిర్వహించే సామాజిక భద్రత పథకం కిందకు ఆగస్టు నెలలో 16.99 లక్షల మంది కొత్త సభ్యులు నికరంగా వచ్చి చేరారు. కేంద్ర కార్మిక శాఖ ఆగస్టు నెల ఇపిఎఫ్‌ఒ పేరోల్ గణాంకాలను విడుదల చేసింది. ఆగస్టులో 3,210 సంస్థలు మొదటి సారి ఇపిఎఫ్‌ఒలో రిజిస్టర్ చేసుకున్నాయి. సుమారు 11.88 లక్షల మంది సభ్యులు ఒక సంస్థలో మానేసి, మరో సంస్థలో చేరడం ద్వారా ఇపిఎఫ్‌ఒ కిందకు మళ్లీ వచ్చి చేరారు. కొత్త సభ్యుల్లో 18-25 యేళ్ల వయసు వారు 58.36 శాతంగా ఉన్నారు. మొదటి సారి ఉద్యోగంలో చేరిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి సారి చేరిన మహిళలు 2.44 లక్షల మంది ఉన్నారు. నికరంగా చేరిన మహిళా సభ్యుల సంఖ్య 3.43 లక్షలుగా ఉంది. ఈ రాష్ట్రాల నుంచి 9.96 లక్షల మంది ఆగస్టులో ఇపిఎఫ్‌ఒ కిందకు వచ్చారు. వ్యాపార దుకాణాలు, భవన నిర్మాణం, ఇంజినీరింగ్ కాంట్రాక్టు సేవలు, టెక్స్‌టైల్స్‌లో ఎక్కువ మందికి ఉపాధి లభించింది. 39.87 మంది సభ్యులు నైపుణ్య సేవలకు సంబంధించి ఉన్నారు.

## ఐపిఒకు బ్లూజెట్ హెల్త్‌కేర్

**ముంబై, అక్టోబరు 21:** ఫార్మా రంగానికి అనుబంధంగా ఉన్న బ్లూజెట్ హెల్త్‌కేర్ తన ఐపిఒను ప్రారంభించేందుకు సిద్ధమైంది. అక్టోబరు 25న తన ఐపిఒను పారంభిస్తోంది. మెయిన్ బోర్డు విభాగంలో ఈ నెలలో వస్తున్న రెండవ ఐపిఒగా ఇది నిలుస్తోంది. బ్లూజెట్ హెల్త్‌కేర్ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబరు 25న ప్రారంభమై 27వరకు తెరచి ఉంటుంది. కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.329 నుంచి రూ.346గా నిర్ణయించింది. అలాగే బ్లూ జెట్ హెల్త్‌కేర్ అక్టోబరు 23, 2023న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు 2.4 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. అయితే ఎలాంటి ఫ్రెష్ ఇషూనయ ఉండబోదని కంపెనీ ప్రకటించింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరిస్తున్న మొత్తాన్ని తన వ్యాపార అవసరాలకు వినియోగించుకోవడం లేదు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరిస్తున్న మొత్తాన్ని తన వ్యాపారఅవసరాలకు వినియోగించుకోవడం లేదు. ఈ డబ్బు మొత్తంగా ప్రమోటర్లు పొందనున్నారు. ఎందుకంటే బ్లూజెట్ హెల్త్‌కేర్‌లో అరోరో కుటుంబం తన వాటాను తగ్గించుకుంటోంది. ఈ క్రమంలో లాట్ పరిమాణం 43 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు కనీసం రూ.14,878 వెచ్చించాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా బ్లూ జెట్ హెల్త్‌కేర్ మార్కెట్ల నుంచి మొత్తం రూ.840.27 కోట్లను సమీకరిస్తోంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2023ఆర్థిక సంవత్సరంలో రూ.721కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఈకాలంలో పన్నులతర్వాతలాభం రూ.160 కోట్లుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్లూ జెట్ హెల్త్‌కేర్ లాభం రూ.44.10 కోట్లుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.